సూర్య 18వ వసంతంలోకి ...
visit us @ http://epaper.suryaa.com
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సంపుటి 18 | సంచిక 275
శనివారం | 26 జూలై 2025 | హైదరాబాద్
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...


APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయనం - వర్ష ఋతువు, శుక్ల పక్షం శ్రావణ మాసం శుద్ధ విదియ రా.11.29 వరకు, ఆశ్లేష సా.5.30 వరకు వర్జ్యం ఉ.6.16 నుంచి 7.53 వరకు
రాహు కాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు దుర్ముహూర్తం ఉ.5.32 నుంచి 7.17 వరకు

## నష్టాల్లో స్టాక్ మార్కెట్‌లు



5లో

- 2 రోజుల్లో 1264 పాయింట్లు.. 9 లక్షల కోట్లు
- భారత్ - అమెరికా మధ్య ట్రేడ్ డీల్‌పై అనిశ్చితి
- అంతర్జాతీయ మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలు

## దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్

- ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ చేపడతాం
- ఎన్నికల సంఘం సంచలన నిర్ణయం

కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించడానికి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) నిర్వహించడం చాలా ముఖ్యమని పేర్కొంది.

వివరాలు-6లో

## నేడు మాల్దీవుల 60వ
# జాతీయ దినోత్సవం

### ముఖ్య అతిథిగా పాల్గొననున్న ప్రధాని మోడీ



6లో

- మాల్దీవులలో ప్రధాని రెండు రోజుల పర్యటన
- అధికారికంగా స్వాగతం దేశ సైనికుల గౌరవ వందనం
- స్వయంగా మోడీని ఆహ్వానించిన అధ్యక్షుడు మహ్మద్ ముయిజ్జు

బ్రిటన్ పర్యటనలో భాగంగా ఆ దేశంతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదుర్చుకున్న తర్వాత, ప్రధాని మోడీ, లండన్ నుంచి మాల్దీవులకు చేరుకున్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా శుక్రవారం ఆ దేశంలో ల్యాండ్ అయిన ప్రధాని మోడీకి ఆ దేశ అధ్యక్షుడు మహ్మద్ ముయిజ్జు, విదేశాంగ, రక్షణ, ఆర్థిక, హోంశాఖ మంత్రులు ఎయిర్‌పోర్టులో ఘన స్వాగతం పలికారు. పర్యటనలో భాగంగా మాల్దీవుల 60వ స్వాతంత్ర్యవేడుకలకు ప్రధాని మోడీ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు. ఈ టూర్‌లో ప్రధాని మోడీ రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక అంశాలపై చర్చలు జరపనున్నారు.

## తెలంగాణ కేబినెట్ భేటీ వాయిదా

**ఈనెల 28న జరుగనున్న మంత్రివర్గ సమావేశం**

తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం వాయిదా పడింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈ నెల 25వ తేదీన జరగాల్సిన కేబినెట్ భేటీ ఐదుగురు మంత్రులు ఢిల్లీలో ఉండటంతో తాత్కాలికంగా నిలిపివేశారు. తాజా నిర్ణయం ప్రకారం, మంత్రివర్గ సమావేశాన్ని ఈ నెల 28వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.



2లో

## హెల్త్ రికార్డుల డిజిటలైజేషన్

- ఎస్తోనియా సహకారం తీసుకుంటాం
- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

డ్రోన్ టెక్నాలజీలో తెలంగాణ గణనీయ అభివృద్ధి సాధించిందని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. హైదరాబాద్‌లో తయారైన డ్రోన్లు ఆపరేషన్ సిందూర్‌లో పాకిస్థాన్‌కు భారీ నష్టం కలిగించాయని చెప్పారు.



3లో

## ఇందిరా గాంధీ జయంతికి
# వెయ్యి నూతన అంగన్వాడీలు

- నూతన సీడీపీఓలకు నియామక పత్రాలు అందజేసిన మంత్రి సీతక్క
- తల్లిదండ్రుల సమక్షంలో నియామక పత్రాలు అందుకున్న అభ్యర్థులు
- నూతన సీడీపీఓల్లో ఉత్సాహం... తల్లిదండ్రుల్లో ఆనందం
- అప్పటిలోపు వాటి నిర్మాణాలు పూర్తి చేయాలని ఆదేశాలు
- సమీక్ష సమావేశంలో మంత్రి సీతక్క

తెలంగాణ మహిళా శిశు సంక్షేమ శాఖలో నూతనంగా ఎంపికైన 23 మంది సీడీపీవోలకు ( చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్స్) నియామక పత్రాలను మంత్రి సీతక్క అందచేశారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిజిపిఎస్సీ) ద్వారా ఎంపికైన సీడీపీవోలు సచివాలయంలో మంత్రి చేతుల మీదుగా శుక్రవారం నాడు నియామక పత్రాలు అందుకున్నారు.



2లో

## లోక్‌సభలో నిరసనలకు బ్రేక్

- అఖిలపక్ష భేటీలో విపక్షాల అంగీకారం
- ఆపరేషన్ సిందూర్‌పై చర్చ జరిపేందుకు కేంద్రం ఓకే



6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## రాబోయే కాలం
# బీసీలదే

### బీజేపీ పక్కా బీసీ వ్యతిరేకి

- తెలంగాణాను ఆదర్శంగా తీసుకున్న కేంద్రం
- రాహుల్ సూచన మేరకు రాష్ట్రంలో కులగణన విజయవంతం
- కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం సాధ్యం
- ఢిల్లీలో మంత్రి పొన్నం ప్రభాకర్



2లో

బీజేపీ పార్టీ బీసీల వ్యతిరేకి అని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సూచన మేరకు తెలంగాణలో నిర్వహించిన జనగణనలో కులగణన విజయవంతమయ్యిందని పేర్కొన్నారు. ఢిల్లీ తల్కోటోర స్టేడియంలో భాగేదరి న్యాయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రం నుంచి భారీగా తరలివచ్చిన బీసీ నేతలు, కార్యకర్తలు.

## జర్నలిస్టులకు ఎయిమ్స్‌లో చికిత్సకు
# అవకాశం కల్పించాలి

- కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డిని కలిసిన టియుడబ్ల్యూజే (143) నేతలు
- కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి జర్నలిస్ట్‌లకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చిన కేంద్రమంత్రి



3లో

తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఎయిమ్స్‌లో ప్రత్యేక సదుపాయాలతో కూడిన ఉచిత వైద్యాన్ని అందుబాటులోకి తెచ్చి ఆరోగ్య భద్రత కల్పించాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం నాయకులు కేంద్ర బొగ్గు, గనుల శాఖా మంత్రి జి.కిషన్ రెడ్డిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.

## కొత్తగా టెక్స్ టైల్ రంగంలో
# పెట్టుబడులు

- గేమ్ చేంజర్‌గా 'కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్'
- ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో అపార అవకాశాలు
- తైవాన్ పారిశ్రామికవేత్తలకు మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానం

ఇతర రాష్ట్రాలతో పోలిస్తే రాష్ట్రంలో టెక్స్ టైల్ రంగం అభివృద్ధికి అపార అవకాశాలున్నాయని, ఇక్కడ పెట్టుబడులు పెట్టి రైజింగ్ తెలంగాణలో భాగస్వామ్యం కావాలని తైవాన్ పారిశ్రామికవేత్తలను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు.



## అంతా ఇంతే!




మన సమగ్ర సర్వే వివరాలు పంపిద్దాం సార్

## సత్తా చాటిన భారత్



- డ్రోన్ నుంచి క్షిపణి ప్రయోగం
- కర్నూలులో ప్రిసెషన్-గైడెడ్ మిస్సైల్ విజయవంతం

భారత్ సరికొత్త ఆయుధాలతో సత్తా చాటుతోంది. తాజాగా డ్రోన్ ద్వారా మిస్సైల్ ప్రయోగించే పరీక్షను విజయవంతంగా నిర్వహించింది. ఆంధ్రప్రదేశ్‌లోని ఒక టెస్ట్ సెంటర్‌లో డ్రోన్ నుంచి ప్రిసెషన్-గైడెడ్ క్షిపణిని విజయవంతంగా ప్రయోగించింది.

## బీసీ బిల్లుకు
# సహకరించండి

- ఉద్యోగ రంగంలో 9 శాతం పారిశ్రామిక రంగంలో 3శాతం
- రాజకీయ రంగంలో 14 శాతం దాటని బీసీల ప్రాతినిధ్యం
- న్యాయ వ్యవస్థలోనూ తీవ్ర అన్యాయం
- అన్ని రంగాల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి
- కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషితో ఎంపీలు ఆర్.కృష్ణయ్య, బీద మస్తాన్ రావుతో పాటు బీసీ నేతల వినతి

దేశ జనాభాలో 50 శాతానికిపైగా ఉన్న బీసీలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు దక్కడం లేదని, అందుకోసం పార్లమెంటులో బీసీ బిల్లును ప్రవేశపెట్టాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు.



3లో

## వర్షాకాలంలో అప్రమత్తంగా
# ఉండాలి

- ఎవరూ హెడ్ క్వార్టర్‌ను విడిచి వెల్లకూడదు
- ఆగస్టు మొదటి వారంలో స్పెషల్ డ్రైవ్
- పీఆర్ఆర్డీ సమీక్ష సమావేశంలో మంత్రి సీతక్క

గ్రామాల్లో పచ్చదనం-స్వచ్ఛదనం పెంచేలా ఆగస్టు మొదటి వారంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా.దనసరి అనసూయ సీతక్క ఆదేశాలు జారీ చేశారు. భారీవర్షాలతో గ్రామీణ రహదారులు దెబ్బతినే ప్రమాదం ఉన్నందున..సత్వరమే పునురుద్ధరణపనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు.



3లో

## బీసీలను మోసం చేస్తే
# ఊరుకోం



2లో

- బీసీ రిజర్వేషన్లపై బీఆర్ఎస్, బీజేపీలది ద్వంద నీతి సరికాదు
- ఢిల్లీ తెలంగాణ భవన్‌లో మీడియాతో మంత్రి కొండా సురేఖ

తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల విషయంలో కేంద్ర ప్రభుత్వం, బీజేపీ మోసం చేస్తే తాము ఊరుకునేది లేదని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. ఒక బీసీ మంత్రిగా... బీసీ బిడ్డగా... ఈ విషయంలో కపట వైఖరిని బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు అవలంభిస్తే... తాము ప్రజల్లో ఎండగడతామని మంత్రి సురేఖ హెచ్చరించారు.



## పంటల వివరాల నమోదులో డేటా వినియోగానికి యూనివర్సిటీ ప్రతిపాదనలు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్రంలో సాగవుతున్న పంటల వివరాలు అంచనా వేసేందుకు ప్రొ. జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు ప్రతిపాదించిన ప్రాజెక్టుపై రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో సాగవుతున్న పంటల విస్తీర్ణం అంచనా వేయటం ద్వారా రానున్న కాలంలో ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడానికి వీలుంటుందని, కావున వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు బృందం ముందస్తు అంచనా వేయటానికి అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం ఇతర వసతులను ఉపయోగించి ఆగస్టు, సెప్టెంబర్ మాసాల వరకు రాష్ట్రంలో పంటల వారిగా సాగవుతున్న విస్తీర్ణాన్ని అంచనా వేయడానికి తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని, వాటి అమలుకు అవసరమైన నిధులు ప్రభుత్వం అందించడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. అదేవిధంగా రానున్న కాలంలో ప్రభుత్వం అమలు చేయనున్న పంటల భీమా పథకానికి సమగ్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని వ్యవసాయ విశ్వవిద్యాలయం అందించాలని విశ్వవిద్యాలయ అధికారులను ఆదేశించారు. ఇంతకుముందు వివిధ సాంకేతిక సంస్థలతో జరిపిన సంప్రదింపులకు కొనసాగింపుగా జరిగిన ఈ సమావేశంలో యూనివర్సిటీ శాస్త్రవేత్తలు తాము ఇంతకుముందు ఆధారంగా స్విట్జర్లాండ్ సంస్థ భాగస్వామ్యంతో కలిసి చేసిన ప్రయోగాలను ఆ సాంకేతికత ఆధారంగా వానాకాలంలో పంటల నమోదులో వివిధ రాష్ట్రలలో సాధించిన ఖచ్చితత్వాన్ని మంత్రివర్యులకు తెలియజేశారు.
అంతేకాకుండా వివిధ పంటలను ఆశించు చీడపీడల వివరాలను కూడా సెన్సార్ అమర్చడం ద్వారా ముందుగానే తెలుసుకునే వీలుందని, ఈ దిశగా యూనివర్సిటీ శాస్త్రవేత్తలు వివిధ పంటలలో ఈ పంటకాలం నుంచే ప్రయోగాలు చేపట్టాలని ఉపకులపతికి మంత్రి సూచించారు.
ప్రపంచవ్యాప్తంగా మనకు అందుతున్న వివరాలను బట్టి శాటిలైట్ టెక్నాలజీ ద్వారా లభించే సమాచారం కంటే కూడా సెన్సార్ల ద్వారా అందే సమాచారం ద్వారా చీడపీడల నివారణ సమర్థవంతంగా నిర్వహించవచ్చని యూనివర్సిటీ శాస్త్రవేత్తలు గౌరవ మంత్రివర్యులకు తెలియజేశారు. ఈ సమావేశంలో ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్ డా. సమీరేందు మోహంతి మరియు శాస్త్రవేత్త డా. టి.ఎల్ నీలిమ, పరిశోధన సంచాలకులు డా. యం బలరాం, డిజిటల్ అగ్రికల్చర్ సెంటర్ డైరెక్టర్ డా. బి. బాలాజీ నాయక్ పాల్గొన్నారు.

# రాబోయే కాలం బీసీలదే

● బీజేపీ పక్కా బీసీ వ్యతిరేకి ● తెలంగాణాను ఆదర్శంగా తీసుకున్న కేంద్రం ● రాహుల్ సూచన మేరకు రాష్ట్రంలో కులగణన విజయవంతం ● కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం సాధ్యం ● ఢిల్లీలో మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః బీజేపీ పార్టీ బీసీల వ్యతిరేకి అని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సూచన మేరకు తెలంగాణలో నిర్వహించిన జనగణనలో కులగణన విజయవంతమయ్యిందని పేర్కొన్నారు. ఢిల్లీ తల్కోటోర స్టేడియంలో భాగేదరి న్యాయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రం నుంచి భారీగా తరలివచ్చిన బీసీ నేతలు, కార్యకర్తలు. సమ్మేళనం లో పాల్గొన్న టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి, ఎంపీ.అనిల్ యాదవ్, షెట్కార్, మాజీ ఎంపీ వి. హనుమంతరావు, బిసి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నాయకులు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ న్యాయ సమ్మేళనంలో దేశ వ్యాప్తంగా విచ్చేసిన వెనుకబడిన తరగతుల ముఖ్య నేతల సోదర సోదరీమణులకు తెలంగాణ రాష్ట్రం తరువున స్వాగతం తెలిపారు. 2022 లో బీసీ కుల గణన కీ వ్యతిరేకంగా బీజేపీ ప్రభుత్వం సుప్రీంకోర్టు లో అఫిడవిట్ దాఖలు చేశారు. భారత్ జోడోయాత్ర లో రాహుల్ గాంధీ జిత్నే అబాధి ఉత్నే ఇసేదారీ ఎవరెంతో వారికంతా సామాజిక న్యాయం జరగాలని చెప్పారు. తెలంగాణ లో మన ప్రభుత్వం ఏర్పడగానే కుల గణన సర్వే చేశాం. కేంద్ర ప్రభుత్వం దానిని దేశ వ్యాప్తంగా అమలు చేయాలని నిర్ణయం తీసుకుంది. నేను చాలా అదృష్టవంతుండిని ఎన్ఎస్యూఐ సైనికుడిగా ఎన్నో పోరాటాలు చేశాను 2009–14 వరకు ఎంపీ గా ఉన్నప్పుడు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నాను. తెలంగాణ రాష్ట్రంలో ఓబీసీ మంత్రిగా బీసీ కుల గణన బిల్లు శాసన సభ లో పెట్టే అవకాశం దక్కింది. రాహుల్ గాంధీ అభిప్రాయం ప్రకారం భవిష్యత్ లో ఓబీసీ లో బాగు కొరకు పోరాడతాను. మనమంతా బీసీ లమంతా ఏకం కావాలి .. బీజేపీ నీ సూటిగా అడుగుతున్న. రాహుల్ గాంధీ అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పండి. మీరు దేశ వ్యాప్తంగా కుల గణన చేయాలి...ఇప్పుడు మీరు చేయకపోతే రాహుల్ గాంధీ నాయకత్వంలో మేము దేశ వ్యాప్తంగా కుల గణన చేస్తాం. బీసీ ల రిజర్వేషన్ల విషయంలో మండల కమిషన్ తెస్తే కమండల్ అన్నారు.రాహుల్ గాంధీ న్యాయం గురించి మాట్లాడుతున్నారు..కాంగ్రెస్ పార్టీలోని వెనుకబడిన తరగతులకు న్యాయం జరుగుతుంది. మనమంతా ఐక్యంగా ఉండాలి..మోడీ ప్రభుత్వం దేశ వ్యాప్తంగా కుల గణన చేసి తీరాల్సిందే..ఏ ప్రభుత్వమైనా బీసీ లకు తలవంచాల్సిందే. ఓబీసీ ల ఐక్యతకు అభివృద్ధికి రాహుల్ గాంధీ కి మద్దతు నిల్వండి. సభ కు వచ్చిన మాజీ ముఖ్యమంత్రులు , పీసీసీ అధ్యక్షులు ముఖ్య నేతలు నాయకత్వం వహించండి. వచ్చే రోజులు వెనుకబడిన తరగతుల వే..అందరం ఐక్యంగా ఉందాం. మనకి వచ్చే రోజుల్లో న్యాయం జరుగుతుంది. బీసీ కుల గణన విషయంలో మా ప్రభుత్వం ఇతర రాష్ట్రాలకు మార్గదర్శకత్వం గా ఉంటుంది. మీకు ఏ అనుమానాలు ఉన్నా మా ప్రభుత్వం మేము సహకరిస్తాం అని మంత్రి పొన్నం స్పష్టం చేశారు.

## తెలంగాణ కేబినెట్ భేటీ వాయిదా

### ఈనెల 28న జరుగనున్న మంత్రివర్గ సమావేశం



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం వాయిదా పడింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈ నెల 25వ తేదీన జరగాల్సిన కేబినెట్ భేటీ ఐదుగురు మంత్రులు ఢిల్లీలో ఉండటంతో తాత్కాలికంగా నిలిపివేశారు. తాజా నిర్ణయం ప్రకారం, మంత్రివర్గ సమావేశాన్ని ఈ నెల 28వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ ఐదుగురిలో ముగ్గురు మంత్రులు.. పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి.. ఢిల్లీలో జరుగుతున్న ఏఐసీసీ ఓబిసి సమావేశంలో పాల్గొనేందుకు వెళ్లినట్లు సమాచారం.
ఈ సమావేశానికి సంబంధించి వారు కాంగ్రెస్ హైకమాండ్ సూచన మేరకు ఢిల్లీకి వెళ్లారు. ఇతర ఇద్దరు కీలక మంత్రులు.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా ప్రస్తుతం ఢిల్లీలోనే ఉన్నారు. పార్టీలో కీలక చర్చలు, సమావేశాల నిమిత్తం వారు అక్కడే మకాం వేసినట్లు తెలుస్తోంది. కాబట్టి, మంత్రివర్గ సమావేశం పూర్తిస్థాయి హాజరుతో నిర్వహించాలనే ఉద్దేశంతో, సీఎం రేవంత్ రెడ్డి 28వ తేదీకి మళ్లీ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చ జరిగే అవకాశముంది. ముఖ్యంగా రైతుల సమస్యలు, వానాకాలం సాగు, విద్యుత్ సరఫరా, కొత్త పాలసీలు, భూ సర్వేలు, ఋణమాఫీ తదితర అంశాలపై నిర్ణయాలు తీసుకోనున్నారు.

# నియామక కార్యక్రమంలో పండుగ వాతావరణం



● నూతన సీడీపీఓలకు నియామక పత్రాలు అందజేసిన మంత్రి సీతక్క ● తల్లిదండ్రుల సమక్షంలో నియామక పత్రాలు అందుకున్న అభ్యర్థులు ● నూతన సీడీపీఓల్లో ఉత్సాహం... తల్లిదండ్రుల్లో ఆనందం ● ఇందిరా గాంధీ జయంతి రోజున వేయి నూతన అంగన్వాడీ భవనాలను ప్రారంభిస్తాం ● అప్పటి లోపు వాటి నిర్మాణాలు పూర్తి చేయాలని ఆదేశాలు ● సమీక్ష సమావేశంలో మంత్రి సీతక్క

తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ మహిళా శిశు సంక్షేమ శాఖలో నూతనంగా ఎంపికైన 23 మంది సీడీపీవోలకు ( చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్స్) నియామక పత్రాలను మంత్రి సీతక్క అందచేశారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిజిపిఎస్సీ) ద్వారా ఎంపికైన సీడీపీవోలు సచివాలయంలో మంత్రి చేతుల మీదుగా శుక్రవారం నాడు నియామక పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పండుగ వాతావరణం నెలకొంది. నూతన సీడీపీఓలతో పాటు వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉద్యోగ నియామక ప్రక్రియ చేపట్టినందుకు మంత్రికి, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మహిళా శిశు సంక్షేమ శాఖకు సీడీపీఓలు వెన్నెముకలుగా పని చేస్తారని పేర్కొన్నారు.మీరు పొందిన ఈ ఉద్యోగం ఒక సామాజిక బాధ్యత. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి మద్దతుగా నిలిచే సేవా విభాగంలోకి అడుగుపెడుతున్నారన్న విషయాన్ని మీరెప్పటికీ మరిచిపోవద్దు అని మంత్రి తెలిపారు. వేల మంది పోటీ పడిన ఈ పరీక్షలో మీరు మాత్రమే ఉద్యోగాలు పొందరు. ఈ విజయానికి మీరు చూపిన అంకితభావం ప్రధాన కారణం. మీరు నిర్వర్తించే విధుల్లో ఇదే అంకిత భావాన్ని కొనసాగించాలి అని సూచించారు. గర్భిణీలు, బాలింతలు, ఆరు సంవత్సరాల లోపు చిన్నారులకు సేవలందించే అదృష్టం మీకు దక్కిందన్నారు. అంగన్వాడీల్లో పోషకాహార లోపం తగ్గించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. వారానికి రెండు సార్లు ఎగ్ బిర్యానీ తో పాటు పాలు, గుడ్లను నిరంతరం సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలను ఆహ్లాద, ఆనంద కేంద్రాలుగా తీర్చిదిద్దుతున్నట్లు వెల్లడించారు. చిన్నారుల కోసం యూనిఫామ్స్ ను ఇవ్వడంతో పాటు 57 రకాల ఆటవస్తువులను అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేశామన్నారు. అంగన్వాడీ సేవలను మరింత సమర్థవంతంగా ప్రజలకు చేరవేయడం, లబ్ధిదారులకు అన్ని హక్కులు కల్పించడమే ప్రధాన బాధ్యతగా సీడీపీఓలు పనిచేయాలన్నారు. కొత్తగా నియమితులైన అధికారులందరూ ఫీల్డ్ వర్కు ప్రాధాన్యంగా తీసుకుని, సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు. కార్యాలయాలకు పరిమితం కాకుండా ప్రజల మధ్యకు వెళ్లాలని, ఏ విధమైన రాజకీయ ఒత్తిళ్లకు లోనవకుండా స్వేచ్ఛగా పనిచేయాలని సూచించారు మంత్రి సీతక్క.

**సీడీపీఓల్లో ఉత్సాహం... తల్లిదండ్రుల్లో ఆనందం**

మంత్రి సీతక్క చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకున్న సీడీపీఓలు ఆనందాన్ని వ్యక్తం చేశారు.ప్రజా ప్రభుత్వంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న ఉద్యోగ నియామక చర్యల వల్లే ఈ అవకాశాన్ని పొందగలిగాం అంటూ ప్రభుత్వానికి, మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. తమ పిల్లలు ప్రభుత్వ ఉద్యోగిగా బాధ్యతలు చేపడుతున్న దృష్ట్యా పలువురు తల్లిదండ్రులు భావోద్వేగానికి గురయ్యారు. కూతుళ్లను ప్రభుత్వ ఉన్నతోద్యోగులుగా చూడాలన్న తమ కల నెరవేరిందని, ఇటువంటి ప్రజా ప్రభుత్వం పదికాలాల పాటు కొనసాగాలి అంటు ప్రభుత్వాన్ని ఆశీర్వదించారు. అంతకు ముందు మహిళా శిశు సంక్షేమ శాఖపై మంత్రి సీతక్క సమీక్ష నిర్వహించారు. శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, డైరెక్టర్ జీ సృజన తో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్న ఈ సమావేశంలో అంగన్వాడీ సేవల పని తీరు మెరుగుదల, పోషకాహార లోప నివారణ కోసం వంద రోజుల యాక్షన్ ప్లాన్ పై చర్చించారు. శిధిలావస్థలో ఉన్న అంగన్వాడీ భవనాల స్థానంలో ఈ ఏడాది వేయి నూతన అంగన్వాడీ భవనాలను నిర్మిస్తున్నామన్నారు. దేశంలో అంగన్వాడి సేవలను ప్రవేశపెట్టిన ఇందిరా గాంధీ జయంతి రోజైన నవంబర్ 19న నూతన అంగన్వాడి భవనాలను ప్రారంభిస్తామన్నారు. అప్పటి లోపు ఈ ఏడాది నిర్దేశించుకున్న వేయి అంగన్వాడీ భవనాల నిర్మాణాలను పూర్తి చేయాలన్నారు. సీఎం ఆలోచనలకు అనుగుణంగా అంగన్వాడి కేంద్రాలను దేశానికి రోల్ మోడల్ గా తీర్చిదిద్దే విధంగా పనిచేయాలని సూచించారు. వర్షాకాలం తో వచ్చే సీజనల్ సమస్యల పట్ల అంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షంలో నానడం వల్ల అంగన్వాడి భవనాలలో పెచ్చులు ఊడే ప్రమాదం ఉందని, అటువంటి భవనాలను గుర్తించి తక్షణం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రభుత్వ భవనాలు అందుబాటులో లేని చోట ప్రైవేట్ భవనాల్లోకి అంగన్వాడీ కేంద్రాలను మార్చాలని సూచించారు. రాత్రి వేళల్లో తేళ్ళు, జెర్రీలు వంటి విష పురుగులు అంగన్వాడి కేంద్రాల్లోకి వచ్చే ప్రమాదముందని, ఉదయం సిబ్బంది రాగానే పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. కొంతమంది సిబ్బంది నిర్లక్షం వల్ల కొన్నిచోట్ల చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారని...విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని, కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అంగన్వాడి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా అధికారులు అంగన్వాడి కేంద్రాలను విధిగా సందర్శించాలని, అంగన్వాడీల్లో హాజరు శాతాన్ని పెంచే చర్యలు చేపట్టాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఫీడింగ్, టీచింగ్, అటెండెన్స్ మీద యంత్రాంగమంతా దృష్టి సారించాలని కోరుకున్నారు.

### బీసీ బిల్ తీసుకువచ్చిన

# ఘనత సీఎం రేవంత్‌దే

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



తెలంగాణ బ్యూరోప్రతినిధి: బీసీ రిజర్వేషన్ల బిల్లుపై తెలంగాణ రాజకీయాల్లో నువ్వా..నేనా.. అన్నట్లుగా మాటల యుద్ధం కొనసాగుతోంది. తాజాగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ బీజేపీ నేత రఘునందన్ రావుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బీసీ బిల్లును వ్యతిరేకిస్తూ బీజేపీ నాయకులు మాట్లాడుతున్న తీరు దారుణమని ఆరోపించారు. బీసీలకు న్యాయం చేయాలన్న విషయంలో బీజేపీకి స్పష్టతే లేదు. బీసీ బిల్లుపై కేంద్రాన్ని ఒత్తిడి చేయాల్సిందని రఘునందన్ రావుపై విమర్శలు గుప్పించారు. కానీ, ఆయన అది చేయకుండా కాంగ్రెస్పై విమర్శలు చేయడం దారుణమని.. బీసీ బిల్లు అమలవకూడదని ఆయన కోరుకుంటున్నాడని ఆది శ్రీనివాస్ అన్నారు. అలాగే.. బీజేపీ అగ్రకుల పార్టీ. బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా చూస్తుంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది. భవిష్యత్తులో అన్ని రంగాల్లో బీసీలకు సమాన అవకాశాలు కల్పిస్తాం అని ఆయన స్పష్టం చేశారు. మా పీసీసీ అధ్యక్షుడు బీసీ బిడ్డ.. మీ బీజేపీ అధ్యక్షుడు ఎవరు..? బీసీలకు అధ్యక్ష పదవి ఇవ్వమని అధిష్ఠానాన్ని ఎందుకు అడగరు..? అని రఘునందన్ రావును ప్రశ్నించారు. అంతేకాకుండా.. కాంగ్రెస్ పార్టీకి సామాజిక న్యాయం మాటలకే పరిమితం కాదని. మన్మోహన్ సింగ్ లాంటి నేతను రెండుసార్లు ప్రధానిగా చేసిన ఘనత మాదే అని అన్నారు. ఇలాంటివి బీజేపీకి సాధ్యం కాదని, బీసీ బిడ్డ కాకపోయినా మా సీఎం రేవంత్ రెడ్డి బీసీ బిల్లు తెచ్చారని అన్నారు. ఇది సామాజిక న్యాయం పట్ల ఆయనకు ఉన్న నిబద్ధతకు నిదర్శనంఅంటూ కొనియాడారు.

# బీసీలను మోసం చేస్తే ఊరుకునేది లేదు

● బీసీ రిజర్వేషన్లపై బీఆర్ఎస్, బీజేపీలది ద్వంద నీతి సరికాదు ● ఢిల్లీ తెలంగాణ భవన్లో మీడియాతో మంత్రి కొండా సురేఖ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల విషయంలో కేంద్ర ప్రభుత్వం, బీజేపీ మోసం చేస్తే తాము ఊరుకునేది లేదని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. ఒక బీసీ మంత్రిగా... బీసీ బిడ్డగా... ఈ విషయంలో కపట వైఖరిని బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు అవలంభిస్తే... తాము ప్రజల్లో ఎండగడతామని మంత్రి సురేఖ హెచ్చరించారు. శుక్రవారం ఢిల్లీలోని తెలంగాణ భవన్ లో మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, ఆది శ్రీనివాస్లతో కలిసి ఆమె మీడియాతో మాట్లాడారు. బీసీ బిల్లును తాము అసెంబ్లీలో ప్రవేశపెట్టి... కేంద్రానికి పంపిస్తే... బీజేపీ దాన్ని ఆపిందని... ఇది సహేతుకం కాదన్నారు. ప్రస్తుతం బీసీ రిజర్వేషన్ బిల్లు రాష్ట్రపతి దగ్గర ఉందని చెప్పారు. అయితే, దాన్ని ఒప్పుకుంటారా? లేదో రాష్ట్ర ప్రజలకు బీజేపీ, కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేయాలని సురేఖ డిమాండ్ చేశారు. బీసీలను మోసం చేసే కార్యక్రమాలు చేయొద్దని బీజేపీని ఆమె హెచ్చరించారు. కాగా, తమ సీఎం రేవంత్ రెడ్డి ఉన్నతవర్గానికి చెందిన నాయకుడైనా... ఆయా వర్గాలను ఒప్పించి బీసీ హక్కులను కాపాడేందుకు చర్యలు తీసుకున్నట్టు వివరించారు. ఈ దేశంలో దళితులు, గిరిజనులకు రిజర్వేషన్లు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలోని కూడా తాము ముస్లింలకు రిజర్వేషన్ ఇచ్చామని గుర్తు చేశారు. ఇప్పుడు బీసీలకు రిజర్వేషన్లు ఇస్తున్నది కూడా మేమే అని మంత్రి సురేఖ వివరించారు. సమాజంలో వెనకబడిన వర్గాలు, నిమ్నవర్గాలకు రిజర్వేషన్లు ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ ముందు ఉంటుందని చెప్పారు. నిన్న(గురువారం) దేశ రాజధాని ఢిల్లీకి ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు, బీసీ మంత్రులతో పాటు నిపుణుల కమిటీ... ఖర్గే ,రాహుల్ గాంధీలతో భేటీ జరిగిందని గుర్తు చేశారు. ఈ భేటీలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కులగణనపై కాంగ్రెస్ అగ్రనాయకత్వం పూర్తి సంతృప్తిని వ్యక్తం చేసినట్టు వివరించారు. ఇక, బీఆర్ఎస్ బీసీ కులగణనలో అసలే పాల్గొనలేదని... వారికి బీసీలపై ప్రేమ ఉండే అవకాశం లేదని మంత్రి విమర్శించారు. ఇప్పటికైనా బీసీలపై బీజేపీ, బీఆర్ఎస్ ద్వంద వైఖరి వీడాలని... సామాజిక న్యాయం కోసం కృషి చేయాలని ఆ రెండు పార్టీల నేతలకు సూచించారు.

### తెలంగాణలో ఉమ్మడి జిల్లాలకు

## ప్రత్యేక అధికారుల నియామకం

తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి జిల్లాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్ జిల్లాకు ఇలంబర్తి, రంగారెడ్డి – డి. దివ్య, ఆదిలాబాద్ సి. హరికిరణ్, నల్గొండ – అనితా రామచంద్రన్, నిజామాబాద్ – ఆర్. హనుమంతు, మహబూబ్నగర్ – రవి, కరీంనగర్ – సర్ఫరాజ్ అహ్మద్, వరంగల్ – కె. శశాంక్, మెదక్ – ఎ శరత్, ఖమ్మం – కె. సురేంద్ర మోహన్లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. భారీ వర్షాల నేపథ్యంలో ప్రత్యేక అధికారులు తమకు కేటాయించిన జిల్లాలను సందర్శించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పరిస్థితిని ఎదుర్కోవడానికి సంసిద్ధతపై అన్ని విభాగాలకు అవగాహన కల్పించాలని సూచించారు.

# టెక్స్ టైల్ రంగంలో పెట్టుబడులు పెట్టండి



● గేమ్ ఛేంజర్‌గా కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్
● ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో అపార అవకాశాలు ● తైవాన్ పారిశ్రామికవేత్తలకు మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానం

తెలంగాణ బ్యూరోప్రతినిధి: ఇతర రాష్ట్రాలతో పోలిస్తే రాష్ట్రంలో టెక్స్ టైల్ రంగం అభివృద్ధికి అపార అవకాశాలున్నాయని, ఇక్కడ పెట్టుబడులు పెట్టి రైజింగ్ తెలంగాణలో భాగస్వామ్యం కావాలని తైవాన్ పారిశ్రామికవేత్తలను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. శుక్రవారం డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో తైవాన్ టెక్స్ టైల్ ఫెడరేషన్(టీటీఎఫ్) అధ్యక్షుడు జస్టిన్ వాంగ్ నేతృత్వంలో 11 మంది ప్రతినిధుల బృందం మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసింది. స్వల్ప కాలంలోనే టెక్స్ టైల్ రంగంలో తెలంగాణ ఇతర రాష్ట్రాలకు ధీటుగా ఎదిగింది. రాష్ట్ర పారిశ్రామిక జీఎస్ వీఏ 2024–25లో రూ. 2.77 లక్షల కోట్లుగా ఉంది. ఇందులో టెక్స్ టైల్ రంగం కీలక పాత్ర పోషించింది. దేశంలోనే అత్యంత నాణ్యమైన పత్తి ఇక్కడే పండుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవతో అభివృద్ధి చేసిన కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్(కేఎంటీపీ) గేమ్ ఛేంజర్ గా మారింది. ప్రపంచ పటంలో తెలంగాణ బ్రాండ్ ను విశ్వవ్యాప్తం చేస్తోంది అని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. కేఎంటీపీలో జిన్నింగ్, స్పిన్నింగ్, వీవింగ్, ప్రాసెసింగ్, గార్మెంటింగ్ అన్నీ ఒకే చోట పూర్తి చేసేలా అంతర్జాతీయ స్థాయి మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేశాం. టెక్స్ టైల్ దిగ్గజ కంపెనీలు యంగాన్, కైటెక్స్, గణేషా ఎకోస్పియర్ ఇప్పటికే పెట్టుబడులు పెట్టాయి. రవాణా సౌకర్యాలపరంగా కూడా ఈ ప్రాంతం అనుకూలంగా ఉంటుంది. హైదరాబాద్ నాగ్ పూర్ విజయవాడ ఇండస్ట్రియల్ కారిడార్ కు అనుసంధానంగా ఉంటుంది. ఫంక్షనల్ టెక్స్ టైల్స్, ఎకో డైయింగ్, టెక్స్ టైల్ రీసైక్లింగ్ తదితర అంశాల్లో పెట్టుబడులకు మంచి అవకాశాలున్నాయి అని చెప్పారు. అంతర్జాతీయ భాగస్వామ్యాల ద్వారా తెలంగాణ పారిశ్రామికాభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు మా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుంది. కస్టమైజ్డ్ ల్యాండ్ పార్సిల్స్, ప్లగ్ అండ్ ప్లే యూనిట్స్, నైపుణ్య మానవ వనరులు, సమర్థవంతమైన నాయకత్వం, స్థిరమైన ప్రభుత్వం, భౌగోళిక పరిస్థితులు పారిశ్రామికాభివృద్ధికి ఊతమిస్తున్నాయి. టెక్స్ టైల్స్, టెక్నికల్ టెక్స్ టైల్స్, ఎలక్ట్రానిక్స్ సిస్టం డిజైన్ అండ్ మానుఫ్యాక్చరింగ్(ఈఎస్ డీఎం), సస్టైనబుల్ మానుఫ్యాక్చరింగ్, ఇన్నోవేషన్ అండ్ ఆర్ అండ్ డీ తదితర రంగాల్లో తైవాన్ కంపెనీలకు తెలంగాణ అనుకూలంగా ఉంటుంది అని పేర్కొన్నారు. తైవాన్ పారిశ్రామికవేత్తలు ముందుకొస్తే తెలంగాణ తైవాన్ మాన్యుఫ్యాక్చరింగ్ జోన్, ప్రత్యేక టెక్స్ టైల్ క్లస్టర్ లను అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. టెక్స్ టైల్ రంగం అభివృద్ధికి టీటీఎఫ్ తో కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. సమావేశంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి, రాష్ట్ర టెక్స్ టైల్స్ డైరెక్టర్ ధరణి, టీటీఎఫ్ సెక్షన్ చీఫ్ ఆర్థర్ చియాంగ్, తైవాన్ కు చెందిన టైనాన్ ఎంటర్ ప్రైజ్ కంపెనీ లిమిటెడ్, లీలీ గ్రూప్, ఆల్కెమీ తైవాన్ లిమిటెట్, సింగ్ యోంగ్ హో ఎంటర్ ప్రైజ్ కంపెనీ లిమిటెడ్, ఫార్ ఈస్టర్న్ న్యూ సెంచరీ కార్పోరేషన్, లిటిల్ కింగ్ గ్లోబల్ కంపెనీ లిమిటెడ్, యూ బంగ్ ఎంటర్ ప్రైజ్ కంపెనీ లిమిటెడ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలు.. జనం బెంబేలు



తెలంగాణ బ్యూరోప్రతినిధి : బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడడంతో.. హైదరాబాద్‌తోపాటు నగర శివారు ప్రాంతాల్లో గత రెండ్రోజులుగా ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో జన జీవనం అస్తవ్యస్తంగా మారింది. ఈ వర్షాల కారణంగా ప్రజలు పలు సమస్యలు ఎదుర్కొంటున్నారు. మరోవైపు మరో రెండ్రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశముందని ఇప్పటికే వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇక వర్షం.. కొంత సేపు ముసురులా.. మరికొంత సేపు భారీగా కురవడంతో పలు కాలనీలు నీట మునిగాయి. అలాగే రహదారులపైకి సైతం భారీగా నీరు వచ్చి చేరింది. దీంతో నగరపాలక సంస్థ, హైడ్రా, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు అప్రమత్తమయ్యాయి.
ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో గ్రేటర్ పరిధిలోని పలు కాలనీలు, బస్తీల్లోకి భారీగా వరద నీరు వచ్చి చేరింది. ఆ నీరు సక్రమంగా వెళ్లే డ్రైనేజ్ మార్గం లేక పోవడంతో.. స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక హైటెక్ సిటీ, ఎంజే మార్కెట్, మాదాపూర్, ఉప్పల్, కుషాయిగూడ, ముషీరాబాద్, అమీర్‌పేట్, చాదర్‌ఘాట్, మలక్‌పేట, దిల్‌షుఖ్‌నగర్, కొత్తపేట్, ఎల్బీ నగర్, హయత్ నగర్, సరూర్ నగర్, కోఠి, అబిడ్స్, బేగంబజార్, పాతబస్తీ, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ తదితర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఎక్కడికక్కడ నిలిచిపోయింది.
విద్యుత్ సరఫరాలో అంతరాయం..
ఇక భారీ వర్షాలతో పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. వివిధ ప్రాంతాల్లో కొన్ని గంటలపాటు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో.. ఫ్యూజ్ ఆఫ్ కాల్‌కు ఫోన్ చేసినా.. స్పందన కరువైందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.
ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా.. జంట నగరాల శివారు ప్రాంతంలోని జలాశయాల నీటి మట్టం భారీగా పెరిగింది.
మరోవైపు హుస్సేన్ సాగర్ నీటిమట్టం క్రమక్రమంగా పెరుగుతోంది. దీంతో దిగువనున్న ప్రజలు తీవ్ర భయాందోళన చెందుతున్నారు. ఇంకోవైపు.. భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని జీహెచ్ఎంసీ, ఎస్డీఆర్ఎఫ్, హైడ్రా, పోలీసులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

### జీవో నెంబర్ 49ని తీసుకు వస్తే

# ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా

**పోడు రైతులు, అటవీ బిడ్డలపై ఆంక్షలు పెడితే సహించేది లేదన్న వెడ్మ బొజ్జు**



తెలంగాణ బ్యూరోప్రతినిధి: జీవో నెంబర్ 49ని తిరిగి తీసుకువస్తే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదిలాబాద్ జిల్లా జిన్నారం మండల కేంద్రంలో ప్రభుత్వం మంజూరు చేసిన రేషన్ కార్డులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన అటవీ శాఖ అధికారులకు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు.కవ్వాల్ టైగర్ జోన్లో రాకపోకలు నిలిపివేస్తే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. తరిమి తరిమి కొడతామని అధికారులను హెచ్చరించారు. పోడు రైతులు, అటవీ బిడ్డలపై ఆంక్షలు పెడితే సహించేది లేదని అన్నారు. పద్ధతి మార్చుకోవాలని ఇప్పటికే పలుమార్లు అటవీ శాఖ అధికారులను హెచ్చరించామని ఆయన అన్నారు.
గత ప్రభుత్వం పదేళ్ల కాలంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని ఎమ్మెల్యే విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పేదలకు రేషన్ కార్డులను ఇస్తోందని ఆయన అన్నారు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక విషయంలో ఇబ్బందులకు గురి చేస్తే చూస్తూ ఊరుకోమని అన్నారు.

## ఏపీ, తెలంగాణ డీలిమిటేషన్ పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీంకోర్టు

తెలంగాణ బ్యూరోప్రతినిధి: ఏపీ, తెలంగాణ నియోజకవర్గాల పునర్విభజన అంశంపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో నియోజకవర్గాల పునర్విభజనపై ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ను కొట్టివేస్తూ సర్వోన్నత న్యాయస్థానం తుది ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 26 ప్రకారం నియోజకవర్గాల పెంపు ప్రతిపాదనకు ఆదేశాలు ఇవ్వాలని ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి 2022లో పిటిషన్ దాఖలు చేశారు. జమ్మూకశ్మీర్లో పునర్విభజన సమయంలో.. ఏపీ విభజన చట్టాన్ని పక్కన పెట్టేశారని పిటిషన్లో పేర్కొన్నారు. ఇది రాజ్యాంగ విరుద్ధమని చెప్పారు. ఈ పిటిషన్పై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కోటేశ్వర్ సింగ్తో కూడిన ధర్మాసనం ఈ రోజు విచారణ చేపట్టింది. రాజ్యాంగంలోని 170(3) అధికరణం ప్రకారం ఏపీ విభజన చట్టంలోని సెక్షన్ 26కు పరిమితి ఉందని ఈ సందర్భంగా ధర్మాసనం గుర్తు చేసింది. 2026లో మొదటి జనగణన లెక్కల తర్వాతే డీలిమిటేషన్ నిర్వహిస్తామని చట్టంలో స్పష్టంగా చెప్పారని పేర్కొంది. ఇలాంటి వ్యాజ్యాన్ని అనుమతించడం వల్ల మిగతా రాష్ట్రాల నుంచి కూడా నియోజకవర్గాల పునర్విభజనపై పిటిషన్లు వచ్చే అవకాశం ఉందని సుప్రీంకోర్టు ధర్మాసనం పేర్కొంది. కేంద్రపాలిత ప్రాంతాలతో పోల్చినప్పుడు రాష్ట్రాలలో డీలిమిటేషన్కు సంబంధించిన నిబంధనలు భిన్నంగా ఉంటాయని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. జమ్మూకశ్మీర్పై ప్రత్యేక దృష్టిసారించారన్న వాదనను కూడా ధర్మాసనం తిరస్కరించింది. జమ్మూకశ్మీర్ కోసం జారీ చేసిన నియోజకవర్గాల పునర్విభజన నోటిఫికేషన్ నుంచి మినహాయించడం.. ఏకపక్షం, వివక్షం కాదని చెబుతూ పిటిషన్ను సుప్రీంకోర్టు కొట్టివేసింది.





# మామునూరు ఎయిర్ పోర్టుకి నిధులిచ్చినందుకు సీఎం రేవంతన్నకు థ్యాంక్స్

● ఇది వరంగల్ ప్రాంత దిశను మార్చేసే ప్రాజెక్టు ● మంత్రి కొండా సురేఖ స్పష్టీకరణ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : వరంగల్ ప్రాంత దిశదశను మార్చేసే మామునూరు ఎయిర్పోర్ట్ నిర్మాణ పనులకి అవసరమైన భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయగా... అందుకు కృషి చేసిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కకి... రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ధన్యవాదాలు తెలిపారు. రూ.205 కోట్ల నిధులు విడుదల చేస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేస్తున్న విషయం తెలిసిందే. మామునూరు విమానాశ్రయం నిర్మాణానికి భూములిస్తున్న రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఎకరానికి రూ.కోటి 20 లక్షలు ఇచ్చేందుకు నిర్ణయించినట్టు వివరించారు.

అలాగే ప్లాట్లకు, ఇళ్లకు సైతం న్యాయమైన పరిహారం చెల్లించేందుకు ప్రతిపాదించారు. గత నెల రోజులుగా భూ సేకరణ ప్రక్రియను వేగవంతంగా ముందుకు తీసుకెళ్లడంలో తాము జిల్లా ఇంఛార్జీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, జిల్లాకి చెందిన ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు కృషి చేస్తున్నట్టు వివరించారు.

కేరళలోని కొచ్చిన్ అంతర్జాతీయ విమానాశ్రయం మాదిరిగా మామునూరు ఉండాలని ప్రణాళికలు రచిస్తున్నట్టు వివరించారు. సుమారు 1,000 ఎకరాల్లో నిర్మించనున్నట్టు చెప్పారు. ఎయిర్ పోర్టు పూర్తయితే, మామునూరు విమానాశ్రయం ప్రారంభమైతే చుట్టుపక్కల ప్రాంతాలే కాకుండా సిద్దిపేట జిల్లా కేంద్రం నుంచి అక్కడికి వెళ్లే రహదారుల వెంట అభివృద్ధి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనేక పరిశ్రమలు వస్తాయని, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని మంత్రి సురేఖ ధీమా వ్యక్తం చేశారు. జిల్లాలో కూడా పర్యాటకం అభివృద్ధి చెందుతుందన్నారు.

# హెల్త్ రికార్డుల డిజిటలైజేషన్

● ఎస్తోనియా సహకారం తీసుకుంటాం ● మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు



తెలంగాణ బ్యూరోప్రతినిధి: డ్రోన్ టెక్నాలజీలో తెలంగాణ గణనీయ అభివృద్ధి సాధించిందని మంత్రి శ్రీధర్బాబు తెలిపారు. హైదరాబాద్లో తయారైన డ్రోన్లు ఆపరేషన్ సిందూర్‌లో పాకిస్థాన్కు భారీ నష్టం కలిగించాయని చెప్పారు. ఎస్తోనియా దేశ రాయబారి మ్యారియే లూప్ ఆధ్వర్యంలో ఆ దేశ వాణిజ్య ప్రతినిధుల బృందంతో సచివాలయంలో మంత్రి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ-గవర్నెన్స్, హెల్త్ రికార్డుల డిజిటలైజేషన్లో ప్రపంచంలోనే అద్భుత ప్రగతి సాధించిన ఎస్తోనియా సహకారం తీసుకుంటామన్నారు. వాణిజ్యం, ఏఐ సాంకేతికత, సైబర్ సెక్యూరిటీలో కూడా కలిసి పనిచేయాలని ఆ దేశ ప్రతినిధుల బృందాన్ని మంత్రి కోరారు. ఫుడ్ ప్రాసెసింగ్, బ్రాండెడ్ మద్యం ఉత్పత్తి రంగాల్లో తెలంగాణ ముందంజలో ఉందని.. తమతో కలిసి పనిచేసే విషయాన్ని పరిశీలించాలని మంత్రి సూచించారు. సెప్టెంబరులో తమ దేశం సందర్శించాలని శ్రీధర్బాబును ఎస్తోనియా రాయబారి మ్యారియే లూప్ కోరారు. తమ అధికారుల బృందం వచ్చి.. విద్య, ఈ-గవర్నెన్స్, ఏఐ, రోబోటిక్స్లో పరస్పరం సహకారంపై చర్చిస్తుందని మంత్రి తెలిపారు. సమావేశంలో ఐటీ, పరిశ్రమల శాఖ ప్రత్యేక సీఎస్ సంజయ్ కుమార్, మీ సేవ కమిషనర్ రవికిరణ్, పరిశ్రమల శాఖ కమిషనర్ నిఖిల్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలంలో అధికారులంతా అప్రమత్తంగా ఉండాలి

● ఎవరూ హెడ్ క్వార్టర్‌ను విడిచి వెల్లకూడదు ● ఆగస్టు మొదటి వారంలో స్పెషల్ డ్రైవ్

● పీఆర్ ఆర్డీ సమీక్ష సమావేశంలో మంత్రి సీతక్క



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : గ్రామాల్లో పచ్చదనం-స్వచ్ఛదనం పెంచేలా ఆగస్టు మొదటి వారంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా.దనసరి అనసూయ సీతక్క ఆదేశాలు జారీ చేశారు. భారీవర్షాలతో గ్రామీణ రహదారులు దెబ్బతినే ప్రమాదం ఉన్నందున..సత్వరమే వునురుద్ధరణపనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. నిత్య పర్యవేక్షణ కోసం పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం హెడ్ ఆఫీస్ లో డీఈ, ఎస్ఈ లతో మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. శుక్రవారం నాడు సచివాలయంలో పీఆర్ ఆర్డీ శాఖపై మంత్రి సీతక్క జిల్లా అడిషనల్ కలెక్టర్లు, జెడ్పీ సీఈఓలు, డీపీఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయా జిల్లాల్లో నెలకొన్న పరిస్థితులపై ఆరా తీశారు. రూరల్ డ్రికింగ్ వాటర్, సానిటేషన్, రూరల్ రోడ్స్, ప్లాంటేషన్ పై సమీక్ష నిర్వహించారు. వెగవంతం చేయాలని పేర్కొన్నారు. వనమహోత్సవంలో భాగంగా 2.44 కోట్ల మొక్కలు నాటినట్లు అధికారులు నివేదించగా ...వేగం పెంచాలని మంత్రి ఆదేశించారు. మిషన్ భగీరథ పైప్ లైన్లను నిత్యం పరిశీలించాలని... వర్షాలు, వరదలతో పైప్ లు లీక్ అయితే తాగునీటి కలుషితం అయ్యే ప్రమాదం ఉన్నందున అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తాగు నీటి ట్యాంకులు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. అధికారులంతా క్షేత్ర స్థాయిలో పర్యటించాలన్ఆరు. వర్షకాలం పూర్తయ్యే వరకు అధికారులెవరూ హెడ్ ఆఫీస్ ను విడిచి వెల్లరాదని ఆదేశించారు. గ్రామాల్లో ప్రతి రోజు సానిటేషన్, తాగు నీటి సరఫరా, గ్రామీణ రహదారుల పరిస్థితిపై రోజు వారి నివేదికలు సమర్పించాలని ఆదేశాలు జారి చేశారు. ఈ సమీక్షలో మంత్రి సీతక్కతో పాటు శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి ఎన్ శ్రీధర్, డైరెక్టర్ జీ. సృజన, ఈఎన్సీ లు కృపాకర్ రెడ్డి, ఎన్ అశోక్ తో పాటు ఇతర ఉన్నతాధికులు పాల్గొన్న తమ విభాగల పరిధిలో చేపట్టిన చర్యలను నివేదించారు.

# బీసీ బిల్లుకు సహకరించండి

● ఉద్యోగ రంగంలో 9%, పారిశ్రామిక రంగంలో 3శాతం ● రాజకీయ రంగంలో 14శాతం దాటని బీసీల ప్రాతినిధ్యం ● న్యాయ వ్యవస్థలోనూ తీవ్ర అన్యాయం ● పార్లమెంటులో బీసీ బిల్లును ప్రవేశపెట్టాలి ● అన్ని రంగాల్లో బీసీలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించాలి ● బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి ● కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషితో ఎంపీలు ఆర్.కృష్ణయ్య, బీద మస్తాన్ రావుతో పాటు బీసీ నేతల వినతి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః దేశ జనాభాలో 50శాతానికి పైగా ఉన్న బీసీలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు దక్కడం లేదని, అందుకోసం పార్లమెంటులో బీసీ బిల్లును ప్రవేశపెట్టాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. బీసీ బిల్లును వ్యతిరేకించే పార్టీలకు తగిన గుణపాఠం చెప్పేందుకు బీసీలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. శుక్రవారం పార్లమెంటులో కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషితో ఎంపీలు ఆర్.కృష్ణయ్య, బీద మస్తాన్ రావుతో పాటు బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, దుర్గా నరేష్, కర్రి వేణు మాధవ్, నందగోపాల్ తదితర బీసీ నేతలు బీసీ డిమాండ్లపై చర్చలు జరిపారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టడానికి చట్టపరమైన, రాజ్యాంగా పరమైన, న్యాయపరమైన అవరోధాలు, అడ్డంకులు ఏమీలేవు. గతంలో పాలించిన కేంద్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేకపోవడం, బి సీ వ్యతిరేక వైకరి అవలంబించడం మూలంగానే ప్రమోషన్లలలో రిజర్వేషను పెట్టలేదు. రాజ్యాంగ బద్ధమైన మండల్ కమీషన్ బి సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని సిఫార్సు చేసింది. చట్టబద్ధమైన పార్లమెంటరీ కమిటీ చైర్మన్ నాచియప్పన్ కమిటీ బి సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని సిఫార్సు చేసింది. ఇక ఇటీవల సుప్రీంకోర్టు ఉత్తరప్రదేశ్ రిజర్వేషన్ల కేసు సందర్భంగా జనాభా ప్రకారం ఉద్యోగుల సంఖ్య లేకపోతే ఎస్సీ, ఎస్టీ, బీసీ లకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని తీర్పు చెప్పింది. అన్ని వైపుల నుంచి బి సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని సిఫార్సులున్నాయి. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. అన్నీ పార్టీలతో చర్చిస్తున్నాం. త్వరలోనే బి.సి లకు మంచి రోజులు వస్తామున్నారు. పార్లమెంట్ లో బీసీ బిల్లు పెట్టి 50 శాతం రిజర్వేషన్లు పెట్టాలని కోరారు. గతంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రెండు సంవత్సరాల క్రితం పార్లమెంట్ లో బీసీ బిల్లు పెట్టారు. బి.సి బిల్లుకు మద్దతుగా 14 పార్టీలు మద్దతు ఇచ్చారు. టి.ఆర్.ఎస్.టి.డి.పి. డి.ఎం.కె. అన్నా డి.ఎం.డి. పి.ఎం.క, సమాజ్ వాది పార్టీ, రాష్ట్రీయ జనతాదళ్, బీఎస్పీ, జనతాదళ్ (యునైటెడ్), జనతా దళ్ (డి), కాంగ్రెస్ పార్టీ, నేషన్ లిష్టు కాంగ్రెస్ పార్టీ, ఆప్నా దళ్, లోక్ దళ్ పార్టీలు బిల్లుకు మద్దతు ఇచ్చారు. బిజెపి పార్టీ మద్దతు ఇవ్వకపోవడంతో బిల్లు పాస్ కాలేదు. బిజెపి పార్టీ బీసీ బిల్లుకు తమ విధాన ప్రకటన చేయాలని డిమాండ్ చేయాలని కోరారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోడీ బీసీ వర్గానికి చెందినవారు. బీసీలంతా నరేంద్ర మోడీ పై ఆశలు పెట్టుకున్నారు. నరేంద్ర మోడీ హయాంలో బీసీ లో బిల్లు పెట్టకపోతే చరిత్ర కమించదని హెచ్చరించారు.

లోక్ సభలో 94 మంది బీసీ లోక్ సభ సభ్యులు ఉన్నారు. 8 బీసీల పార్టీలు ఉన్నవి. పార్టీలకతీతంగా వీరు బీసీల బిల్లుకు మద్దతు ఇవ్వాలి. లేకపోతే బీసీ వర్గానికి చెందిన లోక్ సభ సభ్యులకు ప్రజలు తగిన గుణపాఠం నేర్పుతారని హెచ్చ రించారు. బీసీలకు ఇచ్చేది బిక్షం కాదు. ఇది రాజ్యాంగ బద్ధమైన ప్రజాస్వామ్య హక్కు స్వాతంత్రం వచ్చినప్పుడు బీసీలకు అసెంబ్లీ పార్లమ్మెటుల్లో రిజర్వేషన్లు పెట్టకుండా అన్యాయం చేశారు.

ఈ 75 సంవత్సరాలు బీసీలకు దక్కవాల్సిన రాజకీయ పదవులు ఉద్యోగాలు దక్కకుండ పోయాయి. ఉద్దేశపూర్వకంగా ఈ కులాలను అణిచివేస్తునారని విమర్శించారు.

జనాభా ప్రకారం బీసీ రిజర్వేషన్లను కేంద్ర ప్రభుత్వం విద్యా, ఉద్యోగ రంగాలలో, స్థానిక సంస్థల ఎన్నికలలో, కేంద్రంలో 27 శాతం నుంచి 50శాతం పెంచా లని, చట్టసభలలో కూడా బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ పార్లమెంటులో బీసి బిల్లు పెట్టాలని అలాగే బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్ కల్పించాలని రాజ్యసభ జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు డిమాండ్ చేశారు. రిజర్వేషన్లపై విదించిన గరిష్ట పరిమితి 50 శాతంనూ సుప్రీం కోర్టు తొలగించినందున ఎలాంటి న్యాయ పరమైన, రాజ్యాంగపరమైన అవరోదాలు లేనందున బిసి/ ఎస్సీ/ ఎస్టీ రిజర్వేషన్లను జనాభా ప్రకారం పెంచాలని డిమాండ్ చేస్తున్నామని కృష్ణయ్య పేర్కొన్నారు.

## తెలంగాణ జర్నలిస్టులకు ఎయిమ్స్‌లో చికిత్సకు

# అవకాశం కల్పించాలి

● కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డిని కలిసిన టియుడబ్ల్యూజే (143) నేతలు

● కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి జర్నలిస్ట్ లకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చిన కేంద్రమంత్రి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఎయిమ్స్ లో ప్రత్యేక సదుపాయాలతో కూడిన ఉచిత వైద్యాన్ని అందుబాటులోకి తెచ్చి ఆరోగ్య భద్రత కల్పించాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం నాయకులు కేంద్ర బొగ్గు,గనుల శాఖా మంత్రి జి.కిషన్ రెడ్డిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.

శుక్రవారం డిల్లీ లోని ఆయన నివాసంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ నేతృత్వంలో భేటీ అయిన సంఘం నాయకులు ప్రస్తుతం రాష్ట్రంలో జర్నలిస్టు హెల్త్ కార్డులు కేవలం నిమ్స్ లో మాత్రమే చెల్లుబాటు అవుతున్నాయని, గతంలో కార్పొరేట్ ఆసుపత్రుల్లో సైతం ఈ క్యాష్ లెస్ హెల్త్ కార్డులను అనుమతించేవారని అయితే ప్రస్తుతం కొన్ని లిమిటెడ్ ఆసుపత్రుల వారు, నిమ్స్ ఆసుపత్రి వారు మాత్రమే వీటిని అనుమతిస్తున్న విషయాన్ని ఆయనకు వివరించారు. అయితే రాష్ట్రంలో దాదావు 23 వేల మంది అక్రిడిటేటెడ్ జర్నలిస్టులు ఉన్నారని వీరి సౌలభ్యం కోసం భువనగిరిలో గల ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ ( ఎయిమ్స్) లో ఈ హెల్త్ కార్డులు చెల్లుబాటు అయ్యే విధంగా చూడటంతో పాటు కొన్ని ప్రత్యేక వసతులు కల్పించే విధంగా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని కోరారు. ఈ విషయమై వెంటనే సానుకూలంగా స్పందించిన మంత్రి తనకు ఇప్పటికే ఈ విషయంలో ఒక ఆలోచన ఉన్నదని, జర్నలిస్ట్ లతో పాటు దివ్యాంగులకు కూడా ఎయిమ్స్ లో ఉచితంగా మెరుగైన వైద్యాన్ని అందించే దిశగా త్వరలోనే సంబంధిత కేంద్ర పెద్దలతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామన్నారు.

మంత్రితో భేటి అయిన వారిలో యూనియన్ రాష్ట్ర కోశాధికారి యోగానందం, ఐ జే యూ జాతీయ కార్యవర్గ సభ్యులు అవ్వారి భాస్కర్, ఢిల్లీ అధ్యక్షుడు నాగిల్ల వెంకటేష్, జాతీయ కౌన్సిల్ సభ్యులు తిరుపతి నాయక్, నేతలు కొన్నోజు రాజు, మేక గోపికృష్ణ, ముక్కాల సతీష్, రాజ్ కుమార్ గుజరాతి, పబ్బా సురేశ్ పాల్గొన్నారు.


**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్** GHMC

'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

నిట్ నెం.16/CIR-16/Engg-Div-16/SBZ/GHMC/2025-26 తేది: 23-07-2025

పని పేరు: అంబర్‌పేట్ సర్కిల్-16, సికింద్రాబాద్ జోన్, GHMC క్ర. నం.1&2లో DPR తయారీ, డిజైన్ మరియు పర్యవేక్షణ కోసం కన్సల్టెన్సీ ఛార్జీలు ప్రారంభ తేదీ: 25/07/2025 మ॥ 3:00 గంటల నుండి : బిడ్ అందుకోవడానికి చివరి తేదీ మరియు సమయం: 01/08/2025 మ॥ 3:15 గంటలకు. SMT. D. ఆశాలత, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, 16, సర్కిల్-16 అంబర్‌పేట్, సికింద్రాబాద్ జోన్, GHMC సెల్: 9963550657/6309919062. సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-16, SBZ, GHMC అబిడ్స్, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చిరునామా. మరిన్ని వివరాలను ఈ-ప్రొక్యూర్‌మెంట్ www.tender.telangans.gov.inలో చూడవచ్చు.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-16, GHMC

DIPR.RO.No.5565-PP/CL/Advt/1/2025-26 , Dt: 25-07-2025

**తెలంగాణ ప్రభుత్వం**

సూపరింటెండింగ్ ఇంజనీర్ వారి కార్యాలయం, మిషన్ భగీరథ సర్కిల్, నిజామాబాద్

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

టెండర్ నోటీసు నెం. 4 To 5/SE/MB/NZBD/Tender Notice/2025-26, తేది: 24-07-2025 (1)వ పిలుపు

మిషన్ భగీరథ సర్కిల్ నిజామాబాద్‌లో కింది పనుల కోసం అర్హత కలిగిన కాంట్రాక్టర్ల నుండి ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫామ్‌లో బిడ్‌లు ఆహ్వానించబడ్డాయి, షెడ్యూల్‌లు https://tender.telangana.gov.in వెబ్‌సైట్‌లో 28.07.2025 నుండి 14.08.2025 మ॥ 3.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి మరియు ప్రచురణ తేదీ నుండి 14 రోజుల పాటు అందుబాటులో ఉంటాయి మరియు సాంకేతిక బిడ్ 14.08.2025న సా॥ 4:00 గంటలకు తెరవబడుతుంది మరియు ఆర్థిక బిడ్ 18.08.2025న ఉ॥ 11.00 గంటలకు తెరవబడుతుంది. సింగూర్-జుక్కల్ సెగ్మెంట్ మరియు SRSP బాల్కొండ సెగ్మెంట్ కింద ట్రాన్స్‌ఫార్మర్ యార్డులతో సహా విద్యుత్ సబ్-స్టేషన్ల ఆపరేషన్ & నిర్వహణ. నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్ మండల్‌లోని 2BHK హౌసింగ్ కాలనీ అంకాపూర్ (గ్రామం)కి తాగునీటి సరఫరాను అందించడం. సుమారు అంచనా వ్యయం వరుసగా: 45.51, 22.25 లక్షలు. సంబంధిత అధికారి: SE MB సర్కిల్, నిజామాబాద్. సంప్ర॥ నెం. 9100120480. గ్రాంట్: TDWSCL, 2 BHK తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా https:// tender.telangana.gov.in వద్ద చూడవచ్చును

సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, MB సర్కిల్, నిజామాబాద్

DIPR.RO.No.5549-PP/CL/Advt/1/2025-26 , Dt: 25-07-2025

**CMR COLLEGE OF PHARMACY**

Private Unaided Non-Minority Institution
(Approved by PCI, Affiliated to JNTUH, Accredited by NBA)
Kandlakoya (V), Medchal Road, Hyderabad - 501 401
Ph. No: 7032466693
Website: www.cmrcp.ac.in TGEAPCET Code: CMRP

**Notification for Admission into I-B.Pharm./ Pharm.D. under 'B' Category Seats for A.Y.: 2025-26**

| Course | B. Pharm. | Pharm.D |
|---|---|---|
| Intake | 100 | 30 |
| B. Category | 30 | 09 |
| Tuition Fee | 1,10,000 per annum | 1,00,000 per annum |

Application Forms & Instructions to candidates can be downloaded from www.cmrcp.ac.in or obtained in person from the college office. Filled in applications along with relevant Certificates and documents shall be submitted on or before 05-08-2025 between 10:00 A.M. to 4:00 P.M on all working days in the college office along with Registration Fee of Rs.2000/- (Non-Refundable) paid either in cash or by D.D.in favour of CMR College of Pharmacy. Candidate can also apply online by login in to www.cmrcp.ac.in. The Admissions will be made as per the norms of Govt. of Telangana.

Date : 25-07-2025 Sd/- **Secretary**

THIS IS A PUBLIC ANNOUNCEMENT FOR INFORMATION PURPOSES ONLY AND IS NOT A PROSPECTUS ANNOUNCEMENT AND DOES NOT CONSTITUTE AN INVITATION OR OFFER TO ACQUIRE, PURCHASE OR SUBSCRIBE TO SECURITIES. **NOT FOR RELEASE, PUBLICATION OR DISTRIBUTION, DIRECTLY OR INDIRECTLY, OUTSIDE INDIA.**

INITIAL PUBLIC OFFERING OF EQUITY SHARES ON THE MAIN BOARD OF BSE LIMITED ("**BSE**") AND NATIONAL STOCK EXCHANGE OF INDIA LIMITED ("**NSE**" AND TOGETHER WITH BSE, THE "**STOCK EXCHANGES**") IN COMPLIANCE WITH CHAPTER II OF THE SECURITIES AND EXCHANGE BOARD OF INDIA (ISSUE OF CAPITAL AND DISCLOSURE REQUIREMENTS) REGULATIONS, 2018, AS AMENDED ("**SEBI ICDR REGULATIONS**")

**PUBLIC ANNOUNCEMENT**

*(Please scan this QR Code to view the DRHP)*

ardee

**ARDEE ENGINEERING LIMITED**

Our Company was originally formed as a partnership firm 'Ardee Engineering Company' pursuant to a partnership deed dated January 18, 2008 in Hyderabad, Andhra Pradesh, registered under the Indian Partnership Act, 1932 bearing firm registration number 253 of 2008, issued by Government of Andhra Pradesh dated February 6, 2008. Subsequently, pursuant to a certificate of incorporation dated July 20, 2020, issued by the Registrar of Companies, Central Registration Centre the partnership firm was converted into and was registered as a private limited company under the provision of Chapter XXI of the Companies Act, 2013 under the name 'Ardee Engineering Private Limited'. Further, pursuant to a board resolution dated June 3, 2024 and shareholders' resolution dated June 5, 2024, 'Ardee Engineering Private Limited' was converted into a public limited company and the name of our Company was changed to 'Ardee Engineering Limited', and a fresh certificate of incorporation dated August 5, 2024 was issued by the Registrar of Companies, Central Registration Centre. For details in relation to the changes in the name of our Company, see "***History and Certain Corporate Matters – Brief history of our Company***" on page 255 of the draft red herring prospectus dated March 27, 2025 ("**DRHP**") filed with Securities and Exchange Board of India ("**SEBI**").

**Corporate Identity Number**: U29100TG2020PLC141953
**Registered and Corporate Office**: 8-2-334/K/1, Flat Nos. 101, 102 and 103, Aditya Court, Road No.5, Banjara Hills, Hyderabad - 500 034, Telangana, India
**Contact Person**: Disha Jindal, Company Secretary and Compliance Officer | **Tel**: +91 40 2354 3451 | **E-mail**: compliance@ardee.co.in | **Website**: www.ardee.co.in

**OUR PROMOTERS: CHANDRA SEKHAR MOTURU, RAGDEEP MOTURU, ARUNDEEP MOTURU AND KRISHNA KUMARI MOTURU**

**NOTICE TO INVESTORS ("NOTICE")**

**INITIAL PUBLIC OFFERING OF UP TO [•] EQUITY SHARES OF FACE VALUE OF ₹5 EACH ("EQUITY SHARES") OF ARDEE ENGINEERING LIMITED (OUR "COMPANY" OR THE "ISSUER") FOR CASH AT A PRICE OF ₹[•] PER EQUITY SHARE OF FACE VALUE OF ₹5 EACH (THE "OFFER PRICE") AGGREGATING UP TO ₹5,800.00 MILLION (THE "OFFER") COMPRISING A FRESH ISSUE OF UP TO [•] EQUITY SHARES OF FACE VALUE OF ₹5 EACH BY OUR COMPANY AGGREGATING UP TO ₹5,000.00 MILLION (THE "FRESH ISSUE") AND AN OFFER FOR SALE OF UP TO [•] EQUITY SHARES OF FACE VALUE OF ₹5 EACH AGGREGATING UP TO ₹800.00 MILLION BY CHANDRA SEKHAR MOTURU (THE "PROMOTER SELLING SHAREHOLDER") AND SUCH OFFER BY THE PROMOTER SELLING SHAREHOLDER, THE "OFFER FOR SALE", AND TOGETHER WITH THE FRESH ISSUE, THE "OFFER"). THE OFFER SHALL CONSTITUTE [•]% OF THE POST-OFFER PAID-UP EQUITY SHARE CAPITAL OF OUR COMPANY.**

In reference to the DRHP dated March 27, 2025 filed with SEBI and Stock Exchanges, investors may note the following:

1. Our Company, in consultation with the BRLMs, has undertaken a tranche of a pre-IPO placement of 410,000 Equity Shares of face value ₹5 at an issue price of ₹425.00 per Equity Share (including a premium of ₹420.00 per Equity Share) for an amount of ₹174.25 million, by way of a private placement in accordance with Section 42 of the Companies Act, 2013 and Rule 14 of the Companies (Prospectus and Allotment of Securities) Rules, 2014, each as amended **("Pre-IPO Placement")**. The current tranche of the Pre-IPO Placement has been undertaken pursuant to the approval of our Board and Shareholders, dated July 4, 2025 and July 9, 2025 respectively, and Equity Shares through the Pre-IPO Placement have been allotted pursuant to Board resolution dated July 24, 2025. Further, as a part of the Pre-IPO placement, a share subscription agreement dated July 24, 2025 **("SSA")** has been entered into between Our Company and Atluri Kishore Dutt, Padma Veerapaneni, Yerra Umanadh, Gautam Nimmagadda and Vegesana Narasaraju **("Allottees")**.
2. The details of the Pre-IPO Placement are as follows:

| S. No. | Date of allotment | Number of Equity Shares allotted of face value ₹5 | Details of the allottee | Nature of consideration | Reason/ Nature of allotment | Percentage of pre-Offer share capital of our Company | Issue price per Equity Share (in ₹) | Total consideration (in ₹ million) |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | July 24, 2025 | 260,000 | Atluri Kishore Dutt | Cash | Private Placement | 0.65% | 425.00 | 110.50 |
| 2 | | 50,000 | Padma Veerapaneni | Cash | Private Placement | 0.13% | 425.00 | 21.25 |
| 3 | | 25,000 | Yerra Umanadh | Cash | Private Placement | 0.06% | 425.00 | 10.63 |
| 4 | | 50,000 | Gautam Nimmagadda | Cash | Private Placement | 0.13% | 425.00 | 21.25 |
| 5 | | 25,000 | Vegesana Narasaraju | Cash | Private Placement | 0.06% | 425.00 | 10.63 |
| | **Total** | **410,000** | | | | | | **174.25** |

3. Except Gautam Nimmagadda, being son of Rama Nimmagadda who is one of our Promoter Group members, none of the Allottees are connected with our Company, Promoters, our member of the Promoter Group, Directors, Key Managerial Personnel, Group Companies and the directors and key managerial personnel of our Group Companies.
4. Please note that the Equity Shares issued pursuant to the Pre-IPO Placement, being the pre-Offer equity share capital shall be subject to lock-in, in accordance with Regulation 17 of SEBI ICDR Regulations.
5. Our Company has appropriately intimated the aforementioned allottees, prior to allotment pursuant to the Pre-IPO Placement that there is no guarantee that our Company may proceed with the Offer or that the Offer may be successful and will result into listing of the Equity Shares on the Stock Exchanges

The above notice is to be read in conjunction with the DRHP. Further, our Company shall suitably update the relevant section in the RHP and Prospectus to be filed by our Company with the RoC, SEBI and the Stock Exchanges, to reflect the factual position pursuant to the Pre-IPO Placement as on the date of the RHP and Prospectus.

All capitalized terms used in this Notice shall, unless the context otherwise requires, have the same meaning as ascribed in the DRHP.

| BOOK RUNNING LEAD MANAGERS | | REGISTRAR TO THE OFFER |
|---|---|---|
| IIFL CAPITAL | JM FINANCIAL | |
| **IIFL Capital Services Limited**<br>*(formerly known as IIFL Securities Limited)*<br>24th floor, One Lodha Place, Senapati Bapat Marg Lower Parel (West), Mumbai - 400 013, Maharashtra, India<br>**Tel:** + 91 22 4646 4728<br>**E-mail:** ardee.ipo@iiflcap.com<br>**Investor grievance e-mail:** ig.ib@iiflcap.com<br>**Contact person:** Yogesh Malpani / Khushi Bhatia<br>**Website:** www.iiflcap.com<br>**SEBI registration number:** INM000010940 | **JM Financial Limited**<br>7th Floor, Cnergy, Appasaheb Marathe Marg<br>Prabhadevi, Mumbai - 400 025<br>Maharashtra, India<br>**Tel:** +91 22 6630 3030<br>**E-mail:** ardee.ipo@jmfl.com<br>**Investor grievance e-mail:** grievance.ibd@jmfl.com<br>**Contact person:** Prachee Dhuri<br>**Website:** www.jmfl.com<br>**SEBI registration number:** INM000010361 | **Bigshare Services Private Limited**<br>S6-2, 6th Floor, Pinnacle Business Park<br>Mahakali Caves Road, next to Ahura Centre<br>Andheri East, Mumbai - 400 093, Maharashtra, India<br>**Tel:** +91 22 6263 8200<br>**E-mail:** ipo@bigshareonline.com<br>**Investor grievance e-mail:** investor@bigshareonline.com<br>**Contact person:** Vinayak Morbale<br>**Website:** https://www.bigshareonline.com<br>**SEBI registration number:** INR000001385 |

For **ARDEE ENGINEERING LIMITED**
On behalf of the Board of Directors
Sd/-
**Disha Jindal**
Company Secretary and Compliance Officer

Date: July 25, 2025
Place: Hyderabad, Telangana

**ARDEE ENGINEERING LIMITED** is proposing, subject to applicable statutory and regulatory requirements, receipt of requisite approvals, market conditions and other considerations, to make an initial public offering of its Equity Shares and has filed the DRHP with SEBI and the Stock Exchanges on March 27, 2025. The DRHP is available on the website of SEBI at www.sebi.gov.in, as well as on the websites of the Stock Exchanges i.e. BSE and NSE at www.bseindia.com and www.nseindia.com, respectively, on the website of the Company at www.ardee.co.in and the websites of the BRLMs i.e. IIFL Capital Services Limited (*formerly known as IIFL Securities Limited*) and JM Financial Limited at www.iiflcap.com and www.jmfl.com, respectively. Any potential investors should note that investment in equity shares involves a high degree of risk and for details relating to such risk, see "***Risk Factors***" on page 33 of the DRHP. Potential Bidders should not rely on the DRHP filed with SEBI and the Stock Exchanges for making any investment decision.

This announcement does not constitute an offer of the Equity Shares for sale in any jurisdiction, including the United States, and the Equity Shares may not be offered or sold in the United States in absence of registration under the U.S. Securities Act of 1933 or an exemption from registration. Any public offering of the Equity Shares to be made in the United States will be made by means of a prospectus that may be obtained from the Company and that will contain detailed information about the Company and management, as well as financial statements. However, the Equity Shares are not being offered or sold in the United States.

Adfactors 300/25

# సంపాదకీయం




## భారత్-యూకే వాణిజ్యంలో కొత్త అధ్యాయం!

ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మారుతున్న దశలో ఉంది. ముఖ్యంగా బ్రెగ్జిట్ తర్వాత యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే) తన అంతర్జాతీయ వాణిజ్య సంబంధాలను పునర్నిర్మించుకునే దిశగా కృషి చేస్తోంది. ఇదే సమయంలో భారత్ కూడా తన వాణిజ్య అవకాశాలను విస్తరించేందుకు, ఆర్థిక అభివృద్ధికి కొత్త మార్గాలను అన్వేషించేందుకు ఉత్సాహంగా ముందడుగు వేసింది. ఈ పరస్పర అవసరాల నేపథ్యంలో భారత్-యూకే ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ అనేది చాలా కీలక ఘట్టంగా మారింది.

ఈ ఒప్పందం కేవలం వాణిజ్య పరిమితుల్లోనే కాకుండా, రెండు దేశాల మధ్య ఉన్న చారిత్రక, సాంస్కృతిక, రాజకీయ సంబంధాలను మరింత బలోపేతం చేయగల సామర్థ్యం కలిగి ఉంది. భారతదేశానికి ఇది ఒక గొప్ప అవకాశంగా చెప్పుకోవచ్చు. ఎందుకంటే ఇది భారత మానుఫ్యాక్చరింగ్ రంగానికి, ఐటీ రంగానికి, సేవల రంగానికి, వ్యవసాయ ఉత్పత్తులకు, ముఖ్యంగా చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ప్రపంచ మార్కెట్లకు దారితీసే గేట్‌వే లాంటి అవకాశం.

మరోవైపు, అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆమోదించిన టారిఫ్ యుద్ధాల ద్వారా ప్రపంచ వాణిజ్యంలో ఏర్పడిన అస్థిరతలను ఎదుర్కొనే దిశగా భారత్ ఈ ఒప్పందాన్ని ఒక వ్యూహాత్మక పరిష్కారంగా కూడా భావించవచ్చు. అమెరికాతో వాణిజ్య సంబంధాలలో అనిశ్చితి నెలకొన్న తరుణంలో, యూకేతో స్థిరమైన, పరస్పర లాభదాయకమైన ఒప్పందాన్ని కుదుర్చుకోవడం ద్వారా భారత్ తన ఆర్థిక స్థిరతకు, అంతర్జాతీయ వాణిజ్య బలోపేతానికి బలమైన అడుగు వేసింది ఈ ఒప్పందంతో.

బ్రిటిష్ పాలన అనంతరం భారత్-యూకే సంబంధాలు పూర్తిగా ఒక కొత్త దశను ప్రారంభించాయి. పాలకునిగా ఉన్న దేశం ఇక భాగస్వామిగా మారింది. రాజకీయంగా, ఆర్థికంగా, వాణిజ్యంగా ఇద్దరు దేశాలు పరస్పరంగా మిత్ర శక్తులుగా అభివృద్ధి చెందాయి. భారతదేశం వృద్ధిశీల దేశంగా ప్రపంచంలో అభివృద్ధి చెందుతుండగా, యూకే బ్రెగ్జిట్ తరువాత కొత్త మార్కెట్లను అన్వేషించాల్సిన అవసరంలో ఉంది. ఇలాంటి సమయంలో ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ అనే పునాది పై భవిష్యత్ అభివృద్ధికి దారులు వెతుక్కోవడం రెండు దేశాలకు సమానంగా అవసరం.

భారత్ నుండి యూకేకు వెళ్లే మానవ వనరులలో అనేకమంది టెక్నాలజీ, వైద్యం, విద్య, మరియు పరిశోధన రంగాల్లో ఉన్నత స్థాయిలో సేవలు అందిస్తున్నారు. ఇదే సమయంలో యూకే నుండి వస్తున్న పెట్టుబడులు, టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్‌లు భారతదేశ పరిశ్రమలను బలోపేతం చేస్తున్నాయి. దీనికితోడు, బలమైన డయాస్పోరా సమాజం ఉన్న కారణంగా రెండు దేశాల మధ్య ఉన్న సంస్కృతీ, సామాజిక సంబంధాలు మరింత దృఢంగా మారాయి. ఈ సంధర్భంలో ఫ్రీ ట్రేడ్ ఒప్పందం అనేది ఒక సహజమైన అగ్రిమెంట్‌గా అభివృద్ధి చెందుతోంది.

ఈ ఒప్పందం ద్వారా భారతదేశానికి ప్రధానంగా ఐటి సేవలు, ఔషధాలు, ఆటోమొబైల్స్, వస్త్ర పరిశ్రమలు వంటి రంగాల్లో దిగుమతులపై తగ్గిన టారిఫ్‌లు, అధిక మార్కెట్ అందుబాటు వంటి ప్రయోజనాలు లభించబోతున్నాయి. అలాగే యూకేకు భారతదేశపు యువత, విస్తృత వినియోగదారులు అనేవి ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఈ ఒప్పందం కేవలం వర్తక ఒప్పందంగా కాకుండా, ఒక దీర్ఘకాలిక వ్యూహాత్మక సంబంధంగా మారుతుందని చెప్పవచ్చు.

భారతదేశం ప్రస్తుతం ప్రపంచంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా నిలుస్తోంది. గడచిన రెండు దశాబ్దాలలో భారత మార్కెట్ ప్రపంచానికి మరింతగా తెరచుకుంది. ఇటు విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్ని ఆకర్షించడంలోనూ, అటు స్వదేశీ ఉత్పత్తుల గ్లోబల్ ఎక్స్‌పోర్ట్ సామర్థ్యాన్ని పెంచుకోవడంలోనూ దేశం కీలకంగా పనిచేస్తోంది. ఇలాంటి వేళ, యూకే వంటి స్థిరమైన, సాంకేతికంగా అభివృద్ధి చెందిన దేశంతో ఓ ఫ్రీ ట్రేడ్ ఒప్పందం కుదరడం ద్వారా భారతదేశానికి గొప్ప ఆర్థిక ప్రయోజనాలు లభించవచ్చు.

ఇప్పటి వరకూ రెండు దేశాల మధ్య వాణిజ్యం ప్రధానంగా టారిఫ్, నాన్-టారిఫ్ పరిమితులకు లోనవుతూ వచ్చింది. కొన్ని కీలక రంగాల్లో భారత ఉత్పత్తులపై యూకే విధించే దిగుమతి సుంకాలు భారత దిగుమతిదారులకు అవరోధంగా మారాయి. అలాగే, భారతదేశం కూడా యూకేకు చెందిన కొన్ని తయారీ, ఫైనాన్షియల్ సేవలపై అడ్డంకులుగా ఉన్న నిబంధనలను పాటిస్తోంది. ఈ ఒప్పందం ద్వారానే ఈ అవరోధాలు తొలగించి, పరస్పర లాభాలను పెంచే దిశగా మార్పులు తీసుకురావొచ్చు.

ఇక, వాణిజ్య ఒప్పందం ద్వారా రెండుదేశాల మధ్య పారిశ్రామిక రంగంలో అధిక స్థాయిలో సహకారం పెరిగే అవకాశం ఉంది. భారతదేశంలో తయారీ రంగం 'మేక్ ఇన్ ఇండియా' విధానం ద్వారా గణనీయంగా అభివృద్ధి చెందుతుండగా, యూకేలో ఆవిష్కరణ మరియు టెక్నాలజీ రంగాలు ప్రపంచస్థాయిలో ఉన్నత స్థానాన్ని ఆక్రమించాయి. ఈ రెండు శక్తులు కలిస్తే, పారిశ్రామిక రంగానికి పెద్ద ఎత్తున ఉత్పాదకత పెరిగే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా ఆటోమొబైల్, హెల్త్ కేర్, మషీనరీ, గ్రీన్ ఎనర్జీ రంగాల్లో ఈ ఒప్పందం గణనీయ-ఎమైన వృద్ధికి బీజం వేస్తుంది.

ఈ ఒప్పందాన్ని వ్యూహాత్మకంగా పరిశీలిస్తే, ఇది కేవలం ద్వైపాక్షిక సంబంధాల ప్రాముఖ్యతను తెలపడమే కాక, ప్రపంచ వ్యాపారంలో భారత్ తన స్థానాన్ని బలోపేతం చేసుకునే అవకాశాన్ని ఇస్తుంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రారంభించిన టారిఫ్ యుద్ధాలు ప్రపంచ దేశాల మధ్య ఉత్పన్నమైన అనిశ్చితిని చూపించాయి. ఈ అనిశ్చితిని ఎదుర్కొనడంలో భారత్ తరహా అభివృద్ధి చెందుతున్న దేశాలకు వేరే మార్గాల అవసరం ఏర్పడింది. అలాంటి సందర్భాల్లో యూకే వంటి స్థిరమైన దేశంతో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవడం ద్వారా భారత్ తాను కల్పించుకునే స్థిరతను మరింత గణనీయంగా మార్చుకునే అవకాశం ఉంది.

భారత్-యూకే ఫ్రీ ట్రేడ్ ఒప్పందం ద్వారా వచ్చే ఆర్థిక లాభాలను అర్థం చేసుకోవడానికి కొన్ని కీలక గణాంకాలు తెలుసుకోవడం అవసరం. ప్రస్తుతం భారతదేశం యూకేకు ఎగుమతులు సుమారు 811 మిలియన్ డాలర్లకు పరిమితం కావడం గమనార్హం. అయితే, యూకే దేశం మొత్తంగా 37.52 బిలియన్ డాలర్ల విలువైన దిగుమతులు చేస్తుంది. భారత వ్యాపారం యూకే మార్కెట్లో కేవలం 2.1% స్థాయిలోనే ఉంది. ఈ కొరతను పూరించి, 2030 నాటికి వాణిజ్య పరిమాణాన్ని 30 బిలియన్ పౌండ్ల దాకా పెంచుకోవాలని లక్ష్యం ఉంది. ఇది సుమారు 3.1 ట్రిలియన్ రూపాయల విలువైన వాణిజ్య వృద్ధిని సూచిస్తుంది. వ్యవసాయ రంగంలో 95 శాతం పైగా ఉత్పత్తులపై సుంకాలు పూర్తిగా తొలగించబడడం వలన, వచ్చే మూడు సంవత్సరాల్లో భారత వ్యవసాయ ఎగుమతులు కనీసం 20 శాతం పెరిగే అవకాశాలు ఉన్నాయి. 2030 నాటికి భారత్ 100 బిలియన్ డాలర్ల వ్యవసాయ ఎగుమతుల లక్ష్యాన్ని చేరుకోవడంలో ఈ ఒప్పందం కీలకంగా ఉంటుంది. సముద్ర ఆహార రంగం కూడా పెరుగుదలకు ప్రధాన కారణం. యూకే 5.4 బిలియన్ డాలర్ల విలువైన సముద్ర ఆహార దిగుమతి మార్కెట్‌లో భారత వాటా ప్రస్తుతం కేవలం 2.25% మాత్రమే ఉండడం, ఈ రంగంలో భారీగా వృద్ధి సాధించాల్సిన అవసరాన్ని చెబుతోంది. ఈ ఒప్పందం ద్వారా భారత ఎం ఎస్ ఎం ఈ లు, రైతులు, ఎగుమతిదారులకు గొప్ప అవకాశాలు లభిస్తాయి. దిగుమతులపై తగ్గించిన సుంకాల వల్ల ఉత్పత్తుల ధరలు పోటీకి వస్తాయి, ఇది వినియోగదారులకు, ఉత్పత్తిదారులకు రెండింటికీ ఉపయోగకరం. అలాగే, టెక్నికల్ బారియర్స్ తక్కువవడంతో వ్యాపారాల నిర్వహణ ఖర్చులు తగ్గిపోతాయి.

మొత్తానికి, భారత్-యూకే ఫ్రీ ట్రేడ్ ఒప్పందం ద్వైపాక్షిక ఆర్థిక సంబంధాలను బలోపేతం చేసి, రెండు దేశాల వాణిజ్య పరిమాణాలను భారీగా పెంచే దిశగా దోహదం చేస్తుంది. ఇది ప్రపంచ ఆర్థిక పరిరంగంలో భారతదేశ స్థానాన్ని మరింత బలోపేతం చేస్తూ, భారత్ ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సాధించడానికి కీలక పాత్ర పోషిస్తుంది.

ప్రపంచ స్థాయిలో భారతదేశం సుమారు 36.63 బిలియన్ డాలర్ల ఎగుమతులు చేస్తోంది. అయితే యూకే దిగుమతులు 37.52 బిలియన్ డాలర్లను మించాయి. కానీ, భారత్ నుంచి యూకేకు దిగుమతులు కేవలం 811 మిలియన్ డాలర్లకు పరిమితం కావడం, భారతదేశం అధిక విలువైన వ్యవసాయ, సముద్ర ఆహార ఉత్పత్తులలో మార్కెట్ విస్తరణకు ఇంకా చాలా అవకాశం ఉందని సూచిస్తుంది.

ఈ ఒప్పందం ద్వారా 2030 నాటికి రెండు దేశాల మధ్య వాణిజ్యం సుమారు 30 బిలియన్ పౌండ్ల (సుమారు 3.1 ట్రిలియన్ రూపాయలు) దాకా పెరిగే అంచనా ఉంది. భారత ఎం ఎస్ ఎం ఈ లు ,వ్యవసాయ రంగం, సముద్ర ఆహార రంగాల్లో ఈ వృద్ధి ప్రధానంగా కనిపిస్తుంది. యూకేకు స్కాచ్ విస్కీ, ఆటోమొబైల్స్, రసాయనాల వంటి రంగాల్లో ప్రయోజనాలు ఉంటాయి.

మొత్తం మీద, భారత్-యూకే ఫ్రీ ట్రేడ్ ఒప్పందం భారత వ్యవసాయ, మత్స్య, ప్రాసెస్డ్ ఫుడ్ రంగాలకు గ్లోబల్ మార్కెట్‌లో భారీగా ప్రవేశానికి, దిగుమతుల సుంకు తగ్గింపుతో ధరల పోటీ పెరగడానికి, రైతులు, ఎగుమతిదారులకు మెరుగైన ఆదాయం కలగడానికి సహాయపడుతుంది.

ఇది 2030 నాటికి భారత దేశ వ్యవసాయ ఎగుమతుల లక్ష్యాన్ని చేరుకునేందుకు బలమైన పునాది కల్పిస్తుంది.అంతేకాక, ఈ ఒప్పందం అమెరికా ట్రంప్ విధించిన టారిఫ్ యుద్ధానికి ప్రత్యామ్నాయం గాను, భారత్ తన వాణిజ్య మార్కెట్లను విస్తరించుకోవడానికి, ఆర్థిక స్వాతంత్ర్యాన్ని బలోపేతం చేసుకోవడానికి ఒక వ్యూహాత్మక దశగా నిలుస్తుంది.



## బంగారం నిల్వలు-దేశ భద్రతకు కవచం!

■ బంగారం కాదు-దేశ భద్రతకు బలమైన కవచం! ■ బంగారం నిల్వలే దేశ ఆర్థిక స్థిరతకు ఆధారం! ■ చైనా-అమెరికా బంగారం రేసులో భారత్ స్థానం ఎక్కడ? ■ బంగారాన్ని భద్రతా ఆయుధంగా మలుచుకోవాల్సిన సమయం ఇదే! ■ ప్రతి గ్రామం విలువైనదే- దేశ భవిష్యత్తు కోసం!

తేజస్వి
హైదరాబాద్

బంగారం అంటే కేవలం అలంకరణే కాదు. అది ఒక దేశ ఆర్థిక బలాన్ని, స్థిరత్వాన్ని సూచించే ఒక ప్రాతినిధ్య చిహ్నం. యుగయుగాలుగా బంగారం అన్ని సామ్రాజ్యాల్లోనూ సంపదకు ప్రతీకగా నిలిచింది. ఆధునిక ఆర్థిక వ్యవస్థల్లోనూ బంగారం నిల్వలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. ప్రపంచంలో దాదాపు అన్ని దేశాల కేంద్ర బ్యాంకులు తమ విదేశీ మారక నిల్వల్లో బంగారాన్ని ముఖ్యంగా నిల్వ ఉంచుతున్నాయి. ఇది దేశ ఆర్థిక స్థిరతకు కీలకమైన ఆధారంగా పనిచేస్తుంది. ప్రపంచంలో మారుతున్న ఆర్థిక, రాజకీయ పరిస్థితుల్లో డాలర్ పై ఆధారపడటం తగ్గించుకోవాల్సిన అవసరం పెరిగిన వేళ, బంగారం ఓ భద్రతా బంధంలా మారుతోంది.

భారతదేశం వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలకు బంగారం నిల్వల పెంపు అనేది అత్యంత అవసరమైన అంశం. ప్రపంచంలోని అగ్రరాజ్యాలు తమ బంగారం నిల్వలను విస్తరిస్తూ తమ ఆర్థిక, భౌగోళిక ప్రాధాన్యతను నిరూపించుకుంటున్న సందర్భంలో, భారత్ కూడా చైనా వంటి ప్రత్యర్థుల ముందు నిలదొక్కుకోవాలంటే బంగారం నిల్వలలో బలాన్ని పెంపు చేసుకోవడం అత్యంత అవసరం. చైనా, రష్యా వంటి దేశాలు ఇప్పటికే తమ బంగారం నిల్వలను భారీగా పెంచుతూ వస్తున్నాయి. డాలర్ ఆధిపత్యాన్ని చెదరగొట్టేందుకు ఈ బంగారమే ఆయుధాలుగా మారుతోంది. అలాంటి పరిస్థితిలో భారత్, అమెరికాతో పోటీ పడలేకపోయినా, కనీసం చైనాను మించే స్థాయిలో ఆర్థిక సమర్థతను చూపించాలంటే బంగారం నిల్వల పట్ల సుదీర్ఘ దృష్టితో ముందుకెళ్లాలి.

బంగారం ధర ఎప్పటికప్పుడు పెరిగే ధోరణిలో ఉంటూ, ఎటువంటి ఆర్థిక సంక్షోభ సమయంలోనైనా విలువను కోల్పోని ఒక ప్రధాన ఆస్తిగా నిలుస్తుంది. ఇది దేశ ఆర్థిక వ్యవస్థకు రక్షణ కవచంగా పనిచేస్తుంది. విదేశీ మారక నిల్వలలో బంగారం శాతం పెరగడం వల్ల, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో దేశం పట్ల ఉన్న నమ్మకాన్ని పెంచుతుంది. అంతర్జాతీయంగా పెట్టుబడిదారులు, మల్టీనేషనల్ సంస్థలు, రేటింగ్ ఏజెన్సీలు కూడా ఆ దేశాన్ని స్థిరమైన దేశంగా అంచనా వేస్తాయి. ఇది ప్రత్యక్షంగా విదేశీ పెట్టుబడులకు దోహదపడుతుంది. అందుకే, భారతదేశం బంగారం నిల్వల పెంపును దృష్టిలో పెట్టుకుని, దీని కోసం ప్రత్యేక విధానాలను రూపొందించుకోవాలి.

ప్రస్తుతం భారత్ యొక్క బంగారం నిల్వలు దాదాపు 800.78 మెట్రిక్ టన్నులు మాత్రమే ఉండగా, అమెరికా 8,100 టన్నులు, చైనా 2,191.53 టన్నుల పైగా బంగారం నిల్వలు కలిగి ఉన్నాయి. ఇటువంటి అంతరాన్ని తగ్గించాలంటే, భారతదేశం మరింత స్పష్టమైన వ్యూహాన్ని తీసుకోవాల్సిన అవసరం ఉంది. దేశీయంగానూ విదేశీంగానూ బంగారాన్ని ప్రాధాన్యంగా తీసుకునే విధానాలను రూపుదిద్దుకోవాలి. ఇది దేశ భవిష్యత్తు ఆర్థిక రక్షణకు ముఖ్యమైన అడుగు అవుతుంది. ఇకపై భారత్, ప్రపంచ ఆర్థిక బలపటంలో తన స్థానాన్ని పెంపొందించుకోవాలంటే, బంగారం నిల్వల పరంగా మరింత దృష్టి పెట్టాల్సిన సమయం ఇది.

బంగారం నిల్వలు పెంచుకోవడం ద్వారా భారత్ ఆర్థిక నమ్మకాన్ని పెంచుకోగలదు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఆర్థిక అస్థిరత, ముడిసరుకు ధరల పెరుగుదల, డిజిటల్ కరెన్సీ వైపు వేగంగా మారుతున్న పరిస్థితుల్లో బంగారం మాత్రమే భద్రత కలిగిన సాధనంగా నిలుస్తోంది. అంతేకాక, ఇది ఇతర దేశాల వద్ద వడ్డీ లేని పొదుపుగా ఉండటంతో పాటు, ఆర్థిక సంక్షోభాల సమయంలో ఉపయోగపడే అత్యవసర నిధిగా పని చేస్తుంది. ఐ ఎం ఎఫ్ వంటి అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు కూడా కేంద్ర బ్యాంకులకు తమ బంగారం నిల్వలను నిలుపుకోవడం లేదా పెంచుకోవడం ద్వారా స్థిరతను అందించే సూచనలు చేస్తున్నాయి.

చైనా వంటి దేశం గత దశాబ్ద కాలంలో తన బంగారం నిల్వలను గణనీయంగా పెంచింది. వారు విదేశీ మారక నిల్వలలో డాలర్ మీద ఆధారాన్ని తగ్గించేందుకు, బంగారాన్ని భద్రతా మూల్యంగా గుర్తించి భారీగా కొనుగోలు చేస్తున్నారు. చైనా ప్రభుత్వానికి చెందిన పలు బ్యాంకులు వరుసగా బంగారం నిల్వలు పెంచుకుంటూ వస్తున్నాయి. ఇది ఆ దేశం అంతర్జాతీయ మార్కెట్‌లో డాలర్ ప్రభావాన్ని తగ్గించేందుకు వేసిన వ్యూహాత్మక అడుగుగా పరిగణించాలి. అదే విధంగా, రష్యా కూడా అమెరికా నుండి ఆంక్షలు ఎదుర్కొంటూ, తమ ఫారెక్స్ నిల్వల్లో డాలర్ బదులు బంగారాన్ని పెద్దస్థాయిలో నిల్వ చేసుకుంటూ వస్తోంది.

ఈ సందర్భంలో, భారతదేశం కూడా తన గోల్డ్ పాలసీని మరింత దృఢంగా రూపొందించుకోవాల్సిన అవసరం ఉంది. ఇప్పటికే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రతి సంవత్సరం పలు టన్నుల బంగారాన్ని కొనుగోలు చేస్తూ, నిల్వలను స్థిరంగా పెంచుతుంది. అయితే ఇది ప్రస్తుత అంతర్జాతీయ మార్పుల కంటే తక్కువ స్థాయిలోనే ఉంది. బంగారాన్ని కేవలం కొనుగోలు చేయడం మాత్రమే కాదు, దాన్ని దేశీయంగా నిల్వ చేయడం, దేశీయ ఉత్పత్తులను ప్రోత్సహించడం, ప్రజల వద్ద ఉన్న బంగారాన్ని భద్రతా పెట్టుబడి రూపంలోకి మార్చుడం వంటి పలు దశలపైన దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది.

భారతదేశంలో బంగారం అంటే ప్రజల హృదయానికి అత్యంత దగ్గరైన సంపద. దాదాపు ప్రతి ఇంటిలో బంగారం ఉండటం ఒక సాధారణ దృశ్యం. అయితే ఈ విలువైన సంపదను వ్యర్థంగా నిలిపివేయకుండా, ప్రభుత్వ ప్రోత్సాహంతో డిజిటల్ రూపంలోకి మార్చుటం, బాండ్ల రూపంలో పెట్టుబడిగా మలచటం, దేశ ఆర్థిక బలానికి ఉపయోగపడేలా చేయడం అత్యవసరం. సోవరిన్ గోల్డ్ బాండ్ పథకం ద్వారా ప్రభుత్వం ఈ దిశగా మంచి ప్రయత్నం చేస్తున్నా, ఇంకా సామాన్యుల స్థాయికి ఇది పూర్తిగా చేరలేదు. ప్రజలకు అవగాహన కల్పించి, వాటిపై నమ్మకాన్ని పెంచితే భారీ స్థాయిలో బంగారం ప్రభుత్వ వైపు మళ్లవచ్చు.

ఇది కేంద్ర ప్రభుత్వం, రిజర్వ్ బ్యాంక్ కలిసి ఒక సమన్వయంతో చేపట్టాల్సిన చర్య. విదేశీ బంగారం నిల్వలను పెంచడం ఒకవైపు, దేశీయంగా ఉన్న బంగారాన్ని కూడా ఆర్థిక ప్రయోజనంగా మలచుకోవడం మరోవైపు, భారత్‌ను బంగారంపై ఆధారపడే కాకుండా, బంగారాన్ని ఉపయోగించుకునే దేశంగా మార్చుతుంది. అంతేకాక, ప్రపంచ బంగారం మార్కెట్‌లో కీలక భూమిక పోషించే దేశంగా భారత్ ఎదగాలంటే, తన ఆర్థిక వ్యూహాల్లో బంగారానికి కేటాయించే ప్రాధాన్యతను మరింత పెంచాలి.

ఈ నేపథ్యంలో భారత్‌కు మరో ముఖ్యమైన అవసరం, బంగారం ఖనిజ సంపత్తులైన నేడు ప్రాముఖ్యత కోల్పోతున్న తీరాలను తిరిగి పునరుజ్జీవితం చేయడం. దేశంలో కొన్ని ప్రాంతాల్లో బంగారం గనులు ఉన్నప్పటికీ, వాటిని సరైన విధంగా వెలికితీయడం లోపిస్తోంది. కేంద్ర ప్రభుత్వానికి ఈ గనులను సమర్థవంతంగా వినియోగించే, ప్రైవేట్ భాగస్వామ్యాలను ప్రోత్సహించే విధానాలు రూపొందించాల్సి ఉంది. దేశీయంగా ఉత్పత్తయ్యే బంగారం దేశ బంగారం నిల్వలకు తోడ్పడుతుంది.

ఈ విధంగా స్వదేశ ఉత్పత్తులు పెరిగితే, విదేశీ కొనుగోళ్లపై ఆధారం తగ్గి, దేశీయ నిల్వలు పటిష్టంగా తయారవుతాయి.

బంగారం నిల్వలను పెంచడం అనేది కేవలం ఒక ఆర్థిక వ్యూహం మాత్రమే కాదు, అది భవిష్యత్తు ఆర్థిక భద్రతకు పునాది వేయడమే. ప్రపంచదేశాలు తమ బంగారం నిల్వల ద్వారా తమ బలాన్ని నిరూపించుకుంటున్న వేళ, భారత్ కూడా ఆ దిశగా ప్రణాళికాబద్ధంగా సాగితే, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో తన స్థానం మరింత బలంగా నిలిపుకోవచ్చు. తద్వారా దేశపు ప్రజల భద్రత, పెట్టుబడిదారుల నమ్మకం, అంతర్జాతీయ స్థాయిలో దేశానికి ఉన్న గౌరవం అన్నింటినీ బంగారంతో మరింత సమృద్ధిగా మలచవచ్చు.

భారతదేశం, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో తన స్థానాన్ని బలోపేతం చేసుకోవాలంటే ప్రత్యేకించి చైనా వంటి ప్రత్యర్థిని అధిగమించాలంటే బంగారం నిల్వల పెంపు ఒక అత్యవసర అవసరంగా మారింది. ఇది కేవలం సంక్షోభాల సమయంలో వాడేందుకు కాదు, ఆర్థికంగా ప్రపంచంలో నమ్మకమైన భాగస్వామిగా ఎదగాలన్న లక్ష్యానికి సాధనంగా ఉపయోగపడుతుంది. అందువల్ల బంగారాన్ని ఆర్థిక ఆయుధంగా గుర్తించి, దాని విలువను సక్రమంగా వినియోగించుకునే దిశగా భారతదేశం నడవాల్సిన సమయం ఇదే. అప్పుడు మాత్రమే భారత్ గణనీయమైన బంగారం నిల్వలతో పాటు, ప్రపంచ ఆర్థిక కేంద్రాల్లో ఒక స్థిరమైన శక్తిగా ఎదగగలదు.

## మహిళలకు "చంద్రన్న" మరోవరం...!!

అనంతాత్మకుల కొండబాబు
9494408878



రాష్ట్రంలోని మహిళలకు కూటమి ప్రభుత్వం మరో వరం అందించబోతోంది. ఎన్నికల హామీలను సాకారం చేసే దిశగా కూటమి ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. ఆర్థిక భారం ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవడమే తన విధానమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరోసారి రుజువు చేశారు. కూటమి సర్కారు సూపర్ సిక్స్ ఎన్నికల హామీల్లో ఒకటైన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకానికి గ్రీన్ సిగ్నల్ లభించింది

ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం అమలు చేయాలనే కూటమి ప్రభుత్వ ప్రణాళిక ప్రశంసనీయమైన చొరవే. ఈ పథకం మహిళల ఆర్థిక స్వాతంత్ర్యాన్ని పెంపొందించడంలో, వారి జీవన ప్రమాణా లను మెరుగుపరచడంలో,సామాజిక స్థితి విషయంలో సహాయపడుతుంది. ఆర్థిక స్వాతంత్ర్యం కోసం సాగే పోరాటంలో కూడ ఈపథకం కొంతమేర తోడ్పడుతుంది.

మహిళలకు ప్రతిరోజూ ప్రయాణ ఖర్చులు కుటుంబ ఆదాయంలో పెద్ద భాగమే తీసుకుంటాయి. అయితే ఈ ఉచిత బస్ ప్రయాణం వల్ల మహిళలకు ప్రయాణ భారం తొలగుతుంది. వారికి ఈ పథకం ద్వారా ప్రతి నెలకు రూ 500 నుండి 1000 వరకు రవాణా చార్జీలు తగ్గినట్టేనని చెప్పాలి.

గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాలకు పోయి చదువుకునే అమ్మాయిలకు బస్ ఛార్జీలు పెద్ద అడ్డంకిగా ఉండేది. చంద్రన్న పుణ్యమంటూ ఇకపై వారు ఉచిత ప్రయాణం ద్వారా పట్టణాలకు పోయి ఉన్నత చదువులు చదువుకునే వెసులుబాటు కలుగుతుంది. ఇప్పటివరకు మహిళలు ఎక్కడికైనా ప్రయాణం చేయాలంటే తమ కుటుంబ సభ్యుల మీద ఆధారపడవలసి వచ్చేది.

ఇకపై వారికి ఆ బాధ తప్పుతుంది. వారే స్వయంగా బయటికివెళ్ళి తిరిగి వచ్చే స్వేచ్ఛ లభించనుంది. ఇది మహిళలలో ఆత్మవిశ్వాసం, మానసిక భద్రత కూడ పెంపొందిస్తుంది. ఇది నిజంగా మహిళల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టగలదనడంలో సందేహం లేదు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహిళలను ఆదరిస్తున్నారనడా నికి ఒక సంకేతంగా భావించాలి. ఇది నేరుగా మహిళా సాధికారతకు మద్దతనే చెప్పాలి.

ఉచిత బస్సు ప్రయాణ పథకం అనేది ఒక వాహన సౌకర్యం మాత్రమే కాదు. రాష్ట్రంలోని ఆడపడుచుల గమ్యాన్ని, స్వేచ్ఛగా స్వయం నిర్ణయంతో గౌరవంగా కొనసాగించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వేసిన పెద్ద ముందడుగు.

దీనివల్ల మహిళల్లో ఆర్థికంగా, మానసికంగా, సామాజికంగా సాధికారతను సాధించడానికి "చంద్రన్న" వేసిన మార్గంగా నిలుస్తుంది.

రాష్ట్రంలో ప్రస్తుతం 2.62 కోట్లమంది మహిళలు ఉన్నారు. వీరిలో సాధారణ బస్సుల ద్వారా ఏడాదిలో 43 కోట్ల ప్రయాణాలు జరుగుతున్నాయి. ఉచిత ప్రయాణ పథకం అమలులో ఇది 88.90 కోట్లకు పెరిగే అవకాశం ఉందనేది అధికారుల లెక్కలు చెబుతున్నాయి. ప్రతి మహిళ వారానికి కనీసం ఒక్కసారైనా ప్రయాణించ నుంది. అంతేకాకుండా రాష్ట్రంలో ప్రస్తుతం 10,000 బస్సులుంటే వాటిలో 8,220 సొంత బస్సులు. మిగిలినవి అద్దె బస్సులు. కొంతకాలం కిందట 1480 కొత్త బస్సులు కొనగా వీటిలో ప్రతినెలా కొన్ని చొప్పున బస్సులు బాడీ బిల్డింగ్ పూర్తి చేసుకుని డిపోలకు చేరుతున్నాయి. అయితే గత ప్రభుత్వం కాలః చెల్లిన బస్సుల స్థానంలో కొత్తవి కొనలేదు. ఇప్పుడు తీసుకుంటున్న నూతన బస్సులన్నీ వాటి స్థానంలో సర్దుబాటు చేస్తున్నవే. మహిళలకు పల్లె వెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్ ప్రెస్ , సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్ ప్రెస్ ల్లో ఈ పథకం అమలు చేస్తారు. అయితే అదనంగా 2,536 బస్సులు అవసరమవుతాయి. అలాగే చాలా కాలంగా ఉద్యోగ నియామకాలు లేక, పదవీవిరమణల కారణంగా ఆర్టీసీలో డ్రైవర్ల కొరత వేధిస్తోంది. కొత్తగా 3,500 మంది వరకు డ్రైవర్లు పోస్టులు భర్తీ చేయవలసి ఉంటుంది.

మహిళల ఉచిత బస్సు ప్రయాణం ప్రవేశ పెట్టిన రాష్ట్రాల్లో ముందస్తు సన్నద్ధత లేక నరకం చూశారు. ఈ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అధికారులు అన్నివిధాల సన్నద్ధ మవుతున్నారు. చినిగిన సీట్లు, పగిలిన కిటికీలు కనిపించకుండా బస్ లకు మరమ్మతులు చేస్తున్నారు. రంగులు వేసి బస్సుల కండిషన్ చెక్ చేసి సమస్యలు ఉంటే చక్కదిద్దుతున్నారు. మహిళలు తాకిడి ఎక్కువగా ఉండే ఉదయం 8-11, సాయంత్రం 4-7 గంటల మధ్య సర్వీసులు పెంచేవిధంగా కసరత్తు చేస్తున్నారు. ప్రస్తుతం ప్రయాణిస్తున్న మహిళల సంఖ్య రెండు రెట్లు పెరిగినా ఇబ్బంది పడకుండా ఏర్పాట్లు చేస్తున్నారు.

అంతేకాకుండా రాష్ట్రంలోని అన్ని ఆర్టీసీ డిపోల్లోని బస్సు స్టేషన్లలో సౌకర్యాల కల్పన కూడ దాదాపు పూర్తి చేశారు. అన్ని బస్ స్టేషన్లలో తాగునీరు,విద్యుత్, సౌకర్యాలు అందుబాటులోకి తెచ్చారు. మరమ్మతులకు గురైన ట్యాంకులు, విద్యుత్ బల్బులు మారుస్తున్నారు. ప్రయాణీకులు కూర్చునేందుకు వీలుగా కొత్త కుర్చీలు, బెంచీలు ఏర్పాటు చేస్తున్నారు. అలాగే దోమలు, ఉక్కపోత లేకుండా కొత్త ఫ్యాన్లను అమరుస్తున్నారు.

ప్రస్తుతం 69 శాతం ఓఆర్ తో(ఆక్యుపెన్సీ రేషియో) టిక్కెట్ల ద్వారా ఆర్టీసీకి ఏడాదికి రూ 3,708 కోట్ల రాబడి వస్తోంది. అందులో 40శాతం మహిళా ప్రయాణీకుల ద్వారా వస్తున్న రాబడి రూ. 1483 కోట్లుగా అధికారులు లెక్క వేశారు. మహిళలకు ఉచిత ప్రయాణం అమలు చేయడం వల్ల ఓఆర్ 63శాతానికి పెరుగుతుంది. వారికి జీరో టిక్కెట్లు ఇవ్వడం ద్వారా ఏటా రూ.3,182 కోట్లు ఉంటుంది. ఇదంతా ప్రభుత్వం భరించాలి. ఒక వైపు సంపదను సృష్టించే పనిలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తాను ఇచ్చిన మాటకు కట్టుబడి ఆర్థికభారాన్ని మోసేందుకు సిద్ధంకావడం అభినందనీయం.

వాస్తవానికి ఉచిత బస్సు ప్రయాణీకుల్లో నిరుపేద,పేద, మధ్యతరగతి వర్గాల మహిళలే ఎక్కువ. ఉన్నత వర్గాలకు చెందినవారు వ్యక్తిగత వాహనాలు,కార్లలో తప్ప బస్సుల్లో ప్రయాణించరు. సంపన్నవర్గాలవారు ఉచిత బస్సు ప్రయాణం చేయమన్నా చేయరు. ఈ గ్యారంటి వల్ల పేద,మధ్యతరగతి మహిళలు ఎంతో లబ్ధిపొందుతారనేది నిజం.



## కంపు కొడుతున్న ట్రంప్ వ్యాఖ్యలు

■ అమెరికన్ టెక్ దిగ్గజాలకు బెదిరింపులు ■ భారతీయులను నియమించుకోవద్దంటూ హుంకరింపులు ■ దేశీయ నియామకాలంటూ అసమానతలు రెచ్చగొడుతున్న వైనం ■ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ కోసం కార్యనిర్వాహక ఆదేశాలు ■ "విన్నింగ్ ది రేస్" జాతీయ వ్యూహం తో జనంముందుకు

డా. ముచ్చుకోట. సురేష్ బాబు
9989988912

వాషింగ్టన్, డి.సి. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ సమ్మిట్ ప్రసంగంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఉద్యోగాలు, తయారీ అవుట్‌సోర్సింగ్ చేస్తున్న అమెరికన్ టెక్ దిగ్గజాలను ప్రత్యేకంగా మైక్రోసాఫ్ట్, గూగుల్ కంపెనీలకు చురకలంటించారు. ఉద్యోగ ఉపాధి కల్పనలో అమెరికన్లకు ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా చైనా మరియు భారతదేశాలకు చెందిన వారిని నిలువరించాలని కోరుతూ టెక్ దిగ్గజ కంపెనీలను తీవ్రంగా మందలించారు, అదే సమయంలో దేశీయ నియామకం, ఆవిష్కరణలపై తిరిగి అమెరికా టెక్ కంపెనీలు దృష్టి పెట్టాలని కోరారు.

అమెరికన్ టెక్ ఉద్యోగాలు, అలాగే ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ నాయకత్వానికి ప్రాధాన్యత ఇవ్వడానికి ట్రంప్ ధైర్యమైన చర్యలను ప్రకటించారు. ఔట్‌సోర్సింగ్‌కు ముగింపు పలకాలని, దేశీయ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ అభివృద్ధిని పెంచడానికి మరియు ప్రభుత్వ ప్రాజెక్టులలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ని నిషేధించాలని కార్యనిర్వాహక ఆదేశాలపై సంతకం చేశారు.

"ఆ రోజులు ముగిశాయి": ట్రంప్ టెక్ అవుట్‌సోర్సింగ్‌ను లక్ష్యంగా చేసుకున్నారు. టెక్ పరిశ్రమ విదేశీ కార్మికులు, ఉత్పత్తిపై ఆధారపడటాన్ని ట్రంప్ విమర్శించారు, "మా అతిపెద్ద టెక్ కంపెనీలు చాలా వరకు చైనాలో ఫ్యాక్టరీలను నిర్మిస్తూ, భారతదేశంలో కార్మికులను నియమించుకుంటూ, ఐర్లాండ్‌లో లాభాలను దాచుకుంటూ అమెరికన్ స్వేచ్ఛ ఆశీర్వాదాలను పొందాయి - ఇవన్నీ ఇక్కడ తమ తోటి పౌరులను అమెరికన్లను తొలగించి సెన్సార్ చేస్తూనే ఉన్నాయి. అధ్యక్షుడు ట్రంప్ పాలనలో, ఆ రోజులు ముగిశాయి అని బహిరంగంగా టెక్ కంపెనీలను హెచ్చరించారు. గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి కంపెనీలతో సహా అన్ని టెక్ కంపెనీలు అమెరికన్ కార్మికులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు, "అమెరికాకు మద్దతుగా అమెరికా టెక్నాలజీ కంపెనీలు అన్నీ ఉండాలని, కఠినమైన నిర్ణయాలు తీసుకున్నప్పుడు ప్రభుత్వానికి సహకారం ఇవ్వాలని కోరారు. మీరు అమెరికాను మొదటి స్థానంలో ఉంచాలని మేము కోరుకుంటున్నాము. మేము అడుగుతున్నది అంతే" అని ప్రకటించారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ నాయకత్వాన్ని వేగవంతం చేయడానికి కార్యనిర్వాహక ఆదేశాలు జారీచేశారు. తన దార్శనికతను బలోపేతం చేయడానికి, ట్రంప్ మూడు కీలక కార్యనిర్వాహక ఆదేశాలపై సంతకం చేశారు: దేశీయ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ అభివృద్ధిని పెంచడం - డేటా సెంటర్‌లతో సహా ఏఐ మౌలిక సదుపాయాలను వేగవంతం చేయడానికి, నియంత్రణ అడ్డంకులను తగ్గించడానికి "విన్నింగ్ ది రేస్" అనే జాతీయ వ్యూహం ప్రకటించారు. ప్రభుత్వ ప్రాజెక్టులలో "వోక్" ఏఐ ని నిషేధించడం - సమాఖ్య నిధులతో నిధులు సమకూర్చే ఏఐ వ్యవస్థలు రాజకీయంగా పక్షపాతంతో ఉండకుండా నిషేధించడం, తటస్థత, ఖచ్చితత్వాన్ని నొక్కి చెప్పడం. "మేము మేల్కొన్నాము" అని ట్రంప్ పేర్కొన్నారు. అమెరికా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఎగుమతులను ప్రోత్సహించడం - ఎగుమతి ప్రోత్సాహకాలు, పూర్తి-స్టాక్ దేశీయ అభివృద్ధి ద్వారా అమెరికన్-నిర్మిత ఏఐ టెక్నాలజీ ప్రపంచ పోటీతత్వాన్ని మద్దతు ఇవ్వడం.అమెరికన్ టెక్‌లో జాతీయవాదం వైపు మార్పు తీసుకురావడానికి తాపత్రయ పడుతున్నట్లు ప్రకటించారు.

ట్రంప్ ఏఐ ఆధిపత్యాన్ని దేశభక్తికి సంబంధించిన విషయంగా రూపొందించారు, ఏఐ రేసును గెలవడం సిలికాన్ వ్యాలీ అంతకు మించి దేశభక్తి జాతీయ విధేయత కొత్త స్ఫూర్తిని కోరుతుంది" అని నొక్కి చెప్పారు. "కృత్రిమ మేధస్సు" అనే పదాన్ని కూడా ఆయన తోసిపుచ్చారు, "ప్రతిభావంతులైన మేధస్సు" అనేది మరింత సముచితమైన వివరణ అని సూచించారు. గ్లోబల్ టెక్ కార్యకలాపాలపై ట్రంప్ వ్యాఖ్యలు ప్రభావం చూపే అవకాశం ఉంది. తక్షణ ప్రభావాలు పరిమితంగా ఉండవచ్చు, అయితే ఈ విధానాలు భవిష్యత్తులో యుఎస్ టెక్ సంస్థలు విదేశీ నియామకాలను తగ్గించడానికి - ముఖ్యంగా భారతదేశంలో - ఒత్తిడిని ఎదుర్కోవాల్సి ఉంటుంది. కీలకమైన కార్యకలాపాలను తిరిగి ప్రారంభించవచ్చని సూచిస్తున్నాయి. ఈ చర్య ట్రంప్ యొక్క విస్తృత "అమెరికా ఫస్ట్" ఎజెండాకు అనుగుణంగా ఉంది, అతను తిరిగి అధికారంలోకి వస్తే ప్రపంచ సాంకేతిక సరఫరా గొలుసులను తిరిగి రూపొందించడానికి వేదికను సిద్ధం చేస్తుంది. భారత్ లో పార్లమెంట్ సమావేశాలు జరుగుతుంటే దేశ ప్రధాని బలాదూర్ తిరుగుతున్నాడు . పెహల్గామ్ ఉగ్రవాదుల ఘాతుకం, ఆపరేషన్ సింధూర్, ఇండియా పాకిస్తాన్ యుద్ధం ఎందుకు ఆపవలసి వచ్చింది, ట్రంప్ 25 సార్లు యుద్ధం అతను వారించినట్లు ప్రపంచ మీడియా చెబుతుంటే, మోడీ మౌనం వహిస్తూ ఉన్నాడు. భారతదేశం-యుకె స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం చేసుకున్నారు. దశాబ్ద కాలంగా ఇది అత్యంత ప్రతిష్టాత్మక వాణిజ్య ఒప్పందం అని అభివర్ణించారు. ఒప్పందం వివరాల ప్రకారం, స్కాచ్ విస్కీ, కార్లు, శీతల పానీయాలు చాక్లెట్లు, ఏరోస్పేస్ విడిభాగాలు అనేక ఇతర ఉత్పత్తుల ధర తగ్గుతుందని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చారిత్రాత్మక ఒప్పందంపై సంతకం చేశారు. ఇక ఆంధ్రాలో వరదలు వచ్చి ప్రజలు సతమతమవుతుంటే ముఖ్యమంత్రితో సహా మంత్రులు సింగపూర్ సందర్శిస్తున్నారు. ఇప్పటికైనా మౌనం వీడి ట్రంప్ వ్యాఖ్యలను ముక్త కంఠంతో ఖండించకపోతే రాబోయేది గడ్డుకాలమే.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

సూర్య
హైదరాబాద్
శనివారం
26 జూలై 2025



# బిజినెస్

## గోద్రెజ్ ప్రారంభించిన భారతదేశపు ఉత్తమ స్మార్ట్ లాక్

గోద్రెజ్ ఎంటర్‌ప్రైజెస్ గ్రూప్‌కు చెందిన లాక్స్ %ు% ఆర్కిటెక్చరల్ సొల్యూషన్స్ విభాగం, జూలై 21న హైదరాబాదులో అడ్వాంటిస్ జీఎస్ఎల్ డి1 అనే అత్యాధునిక స్మార్ట్ డోర్ లాక్‌ను దేశవ్యాప్తంగా ప్రారంభించింది. ఇది పూర్తిగా భారత్‌లో రూపొందించబడిన ఆధునిక హోం సెక్యూరిటీ పరిష్కారంగా, రూపు రేఖల్లో అందాన్ని, స్మార్ట్ యాక్సెస్ టెక్నాలజీని, వినియోగదారులకు సులభతను కలగజేస్తుంది. ధర ₹18,499/- నుంచి ప్రారంభమవుతుంది.

ఈ లాక్ ఫీచర్లలో మొబైల్ ఎన్ఎఫ్‌సి, వై-ఫై ఆధారిత రిమోట్ ఆపరేషన్, బ్లూటూత్ యాక్సెస్, ఫింగర్‌ప్రింట్ బయోమెట్రిక్ సెక్యూరిటీ, స్క్రాంబుల్డ్ పిన్ కోడ్‌లు, ఎన్‌క్రిప్టెడ్ ఆర్ఎఫ్ఐడి కార్డులు, మెకానికల్ కీ ఓవర్‌రైడ్, వీడియో డోర్ ఫోన్ ఇంటిగ్రేషన్ వంటి అధునాతన భద్రతా వ్యవస్థలు ఉన్నాయి. ఈ లాక్‌ను వృద్ధులు కూడా సులభంగా ఉపయోగించగలుగుతారు. రోజ్ గోల్డ్, బ్లాక్ అనే రెండు ఆకర్షణీయమైన ఫినిష్‌లలో అందుబాటులో ఉన్న జీఎస్ఎల్ డి1 లాక్‌కి ఎమర్జెన్సీ టైప్-సీ ఛార్జింగ్, ఉచిత ఇన్‌స్టాలేషన్, మూడు సంవత్సరాల వారంటీ వంటి లాభాలున్నాయి. గుజరాత్‌లోని 350కి పైగా హోమ్ స్టోర్లలో, ప్రముఖ ఈ-కామర్స్ వెబ్‌సైట్లలో ఇది లభించనుంది. భారతీయ గృహాలకు సురక్షితమైన, స్టైలిష్ మరియు స్మార్ట్ యాక్సెస్ లాకింగ్ పరిష్కారాలను అందించడంలో గోద్రెజ్ మైలురాయిగా నిలుస్తోంది.



## గ్రాండ్ దుబాయ్ సమ్మర్ సేల్ వచ్చేసింది!



దుబాయ్ యొక్క ఐకానిక్ సమ్మర్ షాపింగ్ వేడుక ప్రారంభమైంది. దుబాయ్ సమ్మర్ సర్‌ప్రైజెస్ (డీఎస్-ఎస్) యొక్క 28వ ఎడిషన్‌లో భాగంగా, గ్రాండ్ దుబాయ్ సమ్మర్ సేల్ (జిడీఎస్ఎస్) జూలై 18 నుండి ఆగస్టు 10 వరకు జరుగనుంది. దుబాయ్ ఫెస్టివల్స్ అండ్ రిటైల్ నిర్వహిస్తోన్న ఈ ఎడిషన్ లో నగరవ్యాప్త ఆఫర్‌లు, సాటిలేని డిస్కౌంట్‌లు, మీ షాపింగ్ అనుభవాన్ని మునుపెన్నడూ లేని విధంగా మెరుగుపరచడానికి థ్రిల్లింగ్ బహుమతులను అందిస్తుంది. జిడీఎస్ఎస్ అనేది మూడు వారాల మెగా సేల్ ఈవెంట్, ఇది 3,000 కంటే ఎక్కువ స్టోర్‌లు మరియు 800 ప్రముఖ బ్రాండ్‌లలో ఫ్యాషన్, ఎలక్ట్రానిక్స్, గృహోపకరణాలు, అందం, లగ్జరీ వస్తువులు మరియు మరిన్నింటిపై 90% వరకు తగ్గింపును అందిస్తుంది. ఈ సేల్ జూలై 18న అట్టహాసంగా ప్రారంభమైంది. ఇది మాల్ ఆఫ్ ది ఎమిరేట్స్ మరియు సిటీ సెంటర్ మిర్దిఫ్‌తో సహా ఐదు మాజిద్ అల్ ఫుట్టైమ్ మాల్స్‌లో అందుబాటులో వుంది. షాపింగ్ చేసేవారు ప్రత్యేకమైన ఫ్లాష్ డిస్కౌంట్లు, పరిమిత-కాల ఆఫర్‌లు అందుకోవచ్చు. బిగ్-టికెట్ నగదు, కారు బహుమతులకు మించి, జిడీఎస్ఎస్ అద్భుతమైన బహుమతులను అందిస్తుంది. సంగీతం , హాస్య ప్రియులు దుబాయ్ ఒపెరాలో నటాలీ ఇంబ్రుగ్లియా ప్రత్యక్ష ప్రసారం, ఉస్తాద్ రహత్ ఫతే అలీ ఖాన్‌తో లెగసీ ఆఫ్ ది ఖాన్స్, కోకా-కోలా అరీనాలో మాసీ గ్రే ప్రత్యక్ష ప్రసారం మరియు ఉల్లాసకరమైన అతుల్ ఖత్రి ప్రత్యక్ష ప్రసారం వంటి అద్భుతమైన ప్రదర్శనలను కూడా చూడవచ్చు.

## శుద్ధమైన గృహ వాతావరణం కోసం చిట్కాలు



2024 గ్లోబల్ ఎయిర్ నివేదిక ప్రకారం, వాయు కాలుష్యం వల్ల ఐదేళ్ల లోపు పిల్లలలో లక్షల మరణాలు సంభవిస్తున్నాయి. బయట గాలినుండి తప్పించుకోవడానికి కేవలం తలుపులు, కిటికీలు మూసేయడం సరిపోదు. ఇంటి లోపలే వీఓసీలతో పాటు, పొడి, పూలరేణులు, పెంపుడు జంతు రేణువులు, రసాయనాలు వంటి కాలుష్కాలు ఉండటంతో, శుద్ధమైన గాలి అనేది అత్యవసరం. డైసన్ ప్యూరిఫైయర్లు హెపా ఫిల్టర్ల ద్వారా సూక్ష్మ రేణువులను తొలగించి, బిడ్డల ఆరోగ్యానికి అనుకూలమైన వాతావరణాన్ని కల్పిస్తాయి. అలాగే, శుభ్రతపై దృష్టి పెట్టడం, దిండు, మాట్రస్, బొమ్మలు వంటి ఉపేక్షించే ప్రదేశాలను తరచూ తుడవడం వల్ల బ్యాక్టీరియా మరియు ధూళిని తగ్గించవచ్చు. ఈ చిన్నచిన్న జాగ్రత్తలతో పిల్లలకు ఆరోగ్యకరమైన, ప్రశాంతమైన గృహ వాతావరణం ఏర్పడుతుంది.

## రియల్‌మీ 15 సిరీస్ ఆధునిక ఏఐతో ప్రవేశం




జూలై 24న రియల్‌మీ 15 ప్రో 5జి, 15 5జి ఫోన్లు మరియు బడ్స్ టీ200 లాంచ్ చేశారు. 15 సిరీస్ ఫోన్లు ట్రిపుల్ 50 ఎంపి కెమెరాలతో, ప్రపంచంలోనే తొలి ఏఐ జెనీని సవరించు ఫీచర్‌తో, గేమింగ్‌కు అత్యుత్తమ ప్రాసెసర్లతో వస్తున్నాయి. ఈ ఫోన్లలో 7000 ఎంఏహెచ్ బ్యాటరీ, 80వా ఫాస్ట్ చార్జింగ్, 4 కె వీడియో రికార్డింగ్, డస్ట్-వాటర్ ప్రూఫ్ డిజైన్ ఉన్నాయి. ఏఐ పార్టీ మోడ్, ఏఐ ఇంటెలిజెంట్ ఫోటో ఎడిటింగ్ వంటి ఫీచర్లు యువతను ఆకట్టుకునేలా రూపొందించబడ్డాయి. బడ్స్ టీ200 32 డిబి నాయిస్ క్యాన్సిలేషన్, 50 గంటల ప్లేబ్యాక్, హై-రెజ్ ఆడియో ఫీచర్లతో విడుదలయ్యాయి. విక్రయాలు జూలై 30న ప్రారంభం కానున్నాయి.

## పియాజియో ఎలక్ట్రిక్ త్రీ వీలర్‌ల కొత్త శకం ప్రారంభం



పియాజియో వెహికల్స్ భారత మార్కెట్‌లోకి కొత్త ఎలక్ట్రిక్ త్రీ-వీలర్లు అపే ఈ-సిటీ అల్ట్రా మరియు అపే ఈ-సిటీ ఎఫ్ఎక్స్ మాక్స్ ను విడుదల చేసింది. ఈ-సిటీ అల్ట్రా 236 కిమీ శ్రేణి, 9.55 కిలోవాట్ శక్తి, 45 ఎన్ఎమ్ టార్క్, క్లైంబ్ అసిస్టు మోడ్, మరియు 10.2కిలోవాట్గం బ్యాటరీతో వస్తోంది. ఇది 28% గిరిదాటి సామర్థ్యం కలిగి ఉంది. ఈ-సిటీ ఎఫ్ఎక్స్ మ్యాక్స్ మోడల్ 174 కిమీ శ్రేణి, 30ఎన్ఎమ్ టార్క్, మరియు ప్రిస్మాటిక్ సెల్ టెక్నాలజీతో ఉత్తమ బ్యాటరీ పనితీరును అందిస్తుంది. రెండు వాహనాలు టెలిమాటిక్స్, డిజిటల్ డాష్‌బోర్డ్, మరియు 5 సంవత్సరాల వారంటీతో వస్తున్నాయి. వీటి ప్రారంభ ధరలు వరుసగా ₹3,88,000 మరియు ₹3,30,000గా ఉన్నాయి. ఇవి నగరాల్లో మరియు పట్టణాల్లో ఆదాయోపాధిని మెరుగుపరచేందుకు అనుకూలంగా రూపొందించబడ్డాయి.

## సిగాచీ ఫలితాలు, వ్యూహాపూర్వక మార్పులు ప్రారంభం

SIGACHI
Experience Excellence..

సిగాచీ ఇండస్ట్రీస్ 2025 జూన్ 30న పషమైలారం యూనిట్‌లో జరిగిన అగ్ని ప్రమాదం తర్వాత క్యూ1 ఆర్థిక సంవత్సరం 26 ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. కంపెనీ రూ.1,282 మిలియన్ల ఆదాయంతో 33.99% యోచనల వృద్ధిని చూపించినప్పటికీ, అగ్ని ప్రమాదం వల్ల గణనీయమైన నష్టాలను ఎదుర్కొంది. నికర నష్టం ₹1,010 మిలియన్లు కాగా, గ్రాస్ మార్జిన్ మరియు ఇబిఐటిడిఎ మార్జిన్లు తగ్గాయి. ఘటన అనంతరం కంపెనీ అత్యవసర చర్యలు తీసుకొని ఉత్పత్తిని దాహేజ్ మరియు ఝగాడియా యూనిట్లకు మళ్లించింది. పషమైలారం యూనిట్‌ను దశల వారీగా పునరుద్ధరించేందుకు ప్రణాళిక రూపొందించింది. భవిష్యత్తులో సురక్షిత చర్యలు, మార్జిన్ ఆధారిత ఉత్పత్తులపై దృష్టి, మరియు నిర్వహణ సామర్థ్యాల అభివృద్ధితో వ్యూహాపూర్వక పునర్నిర్మాణానికి సిద్ధమవుతోంది. హెచ్2 ఆర్థిక సంవత్సరం 26లో మెరుగైన రికవరీకి కంపెనీ ఆశాజనకంగా ఎదురుచూస్తోంది.

## మెక్‌డొనాల్డ్స్ ప్రోటీన్ ప్లస్ స్లైస్ ఆవిష్కరణ



మెక్‌డొనాల్డ్స్ ఇండియా, సి ఎస్ ఐ ఆర్ - సి ఎఫ్ టి ఆర్ ఐ సహకారంతో అభివృద్ధి చేసిన 100% శాకాహార "ప్రోటీన్ ప్లస్ స్లైస్"ను ప్రారంభించింది. ఇది కస్టమర్లకు బర్గర్‌కి అదనంగా ప్రోటీన్ జోడించే ఆప్షన్‌ను ఇస్తూ, ఆరోగ్యకరమైన ఆహార ఎంపికను అందిస్తుంది. సోయా, బఠానీతో తయారైన ఈ స్లైస్‌లో కృత్రిమ పదార్థాలు, ఉల్లిపాయ, వెల్లుల్లి లేవు. మెక్‌స్పైసీ పనీర్, మెక్‌వెజ్జీ వంటి ఐటెమ్‌లలో దీనిని జోడించడంతో ప్రోటీన్ పరిమాణం గణనీయంగా పెరుగుతుంది. ఈ శ్రేణి వెజ్, నాన్-వెజ్ ఎంపికలతో అందుబాటులో ఉండి, బ్రాండ్ "రియల్ ఫుడ్, రియల్ గుడ్" తాత్వికతకు కొనసాగింపు. దక్షిణ, పశ్చిమ భారతదేశంలోని మెక్‌డొనాల్డ్స్ రెస్టారెంట్లలో ఇది ఇప్పుడు అందుబాటులో ఉంది.

## ₹9 లక్షల కోట్లు! భారీ నష్టాల్లో సూచీలు



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి. బజాజ్ ఫైనాన్స్‌తోపాటు ఇతర ఫైనాన్షియల్ స్టాక్స్, అధిక వెయిటేజీ కలిగిన స్టాక్స్‌లో అమ్మకాలు సూచీలను పడేశాయి. ముఖ్యంగా ఎఫ్ఐఐల అమ్మకాలు, భారత్-అమెరికా మధ్య ట్రేడ్ డీల్‌పై అనిశ్చితి, అంతర్జాతీయ మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలు ఇందుకు కారణంగా నిలిచాయి. దీంతో సూచీలు వరుసగా రెండో రోజూ నష్టాల్లో ముగిశాయి. ఈ రెండు సెషన్లలోనే సెన్సెక్స్ 1264 పాయింట్లు కోల్పోయింది. మదుపర్ల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.9 లక్షల కోట్లు క్షీణించి రూ.451 లక్షల కోట్లకు చేరింది. స్మాల్‌క్యాప్, మిడ్‌క్యాప్ సూచీలు కూడా అమ్మకాల ఒత్తిడి ఎదుర్కొన్నాయి.

అంతర్జాతీయ మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలతో సెన్సెక్స్ ఉదయం 82,065.76 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 82,184.17) నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 81,397.69 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 721.08 పాయింట్ల నష్టంతో 81,463.09 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 225.10 పాయింట్ల నష్టంతో 24,837 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 86.52గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో సన్‌ఫార్మా, భారతీ ఎయిర్‌టెల్ మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టాల్లో ముగిశాయి. బజాజ్ ఫైనాన్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, బజాజ్ ఫిన్‌సర్వ్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 69.33 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 3,348 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

భారత్- అమెరికా మధ్య ట్రేడ్ డీల్ విషయంలో గత కొన్ని రోజులుగా అదిగో, ఇదిగో అనే మాటలు వినిపిస్తున్నాయే తప్ప చర్చలు మాత్రం ఓ కొలిక్కి రాలేదు. అగ్రికల్చరల్, డెయిరీ ప్రొడక్టుల విషయంలో ఇరు దేశాల మధ్య సయోధ్య కుదరడం లేదని తెలుస్తోంది. అదే సమయంలో జపాన్, ఫిలిప్పీన్స్, ఇండోనేసియా, వియత్నాం వంటి దేశాలతో అమెరికా ఇప్పటికే ట్రేడ్ డీల్స్ కుదుర్చుకుంది. మరోవైపు ఆగస్టు 1 డెడ్‌లైన్ సమీపిస్తుండడంతో మదుపర్ల అప్రమత్తత కారణమని తెలుస్తోంది.

విదేశీ సంస్థాగత మదుపర్లు కొన్నాళ్లుగా మన ఈక్విటీల్లో అమ్మకాలు కొనసాగిస్తున్నారు. జులైలో ఇప్పటి వరకు రూ.28,528 కోట్ల విలువైన షేర్లను విక్రయించగా.. గడిచిన నాలుగు రోజుల్లో రూ.11,527 కోట్ల విలువైన షేర్లను విక్రయించినట్లు డేటా చెబుతోంది. త్రైమాసిక ఫలితాల సీజన్‌లో వెలువడుతున్న కంపెనీల ఫలితాలేవీ పెద్దగా మెప్పించేలా లేకపోవడం మరో కారణమని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

## భారత విలాసవంతమైన మార్కెట్ వేగంగా ఎదుగుతోంది




గ్లోబల్ విలాసవంతమైన వస్తువుల మార్కెట్ ప్రస్తుతం మైలురాయిని తాకింది. గత దశాబ్ద కాలంలో తొలిసారి ఈ రంగం మందగమనం దిశగా సాగుతోంది. ముఖ్యంగా, ఆహ్లాదకరంగా ఉన్న వారితో పోల్చితే, ఎక్కువ ఖర్చు చేసే ప్రీమియం కస్టమర్లు విలాసవంతమైన వ్యయానికి ప్రధాన కేంద్రమవుతున్నారు. బీసీజీ తాజా నివేదిక ప్రకారం, అత్యంత ధనవంతులైన ఖాతాదారులు ప్రపంచ జనాభాలో 0.1% మాత్రమే ఉన్నప్పటికీ, వీరు మొత్తం విలాస వ్యయాల్లో 23% ఖర్చు చేస్తున్నారు.

భారతదేశంలో ఉన్న హై నెట్ వర్త్ మరియు అల్ట్రా హై నెట్ వర్త్ వ్యక్తుల సంఖ్య 2034 నాటికి వార్షికంగా 11% నుంచి 15% పెరుగుతుందని అంచనా. ఇది గ్లోబల్ బ్రాండ్లకు భారత మార్కెట్‌ను అత్యవసరంగా పరిశీలించాల్సిన అవసరం కలిగిస్తోంది. అధిక సంపదతో పాటు యువతలో బ్రాండ్ అవగాహన పెరుగుతున్న నేపథ్యంలో భారతదేశంలో వ్యక్తిగతీకరణ, నైపుణ్యం మరియు ప్రత్యేక అనుభవాలను ప్రధానంగా ఉంచిన బ్రాండ్‌లు విజయాన్ని సాధించగలవు.

నివేదికలో పేర్కొన్న ప్రకారం, బ్రాండ్‌లు మళ్లీ తమ ప్రధాన విలువలపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది ం నాణ్యత, నమ్మకం, మరియు వ్యక్తిగత అనుభవం. కస్టమర్లతో లోతైన సంబంధాన్ని ఏర్పరచడం, మానవీయతతో కూడిన సేవలను అందించడం, మరియు తక్కువ ఆర్థిక సామర్థ్యం ఉన్న వారికి కాకుండా అత్యుత్తమ ఖాతాదారులపై దృష్టి పెట్టడం అవసరం. విలాసవంతమైన మార్కెట్‌కి మళ్లీ తన అసలు గొప్పతనాన్ని తెచ్చే మార్గం ఇదే.

## 7వ త్రైమాసికంలోకూడా యస్ బ్యాంక్ పిఎటి ప్రగతి



భారతదేశపు అతిపెద్ద ప్రైవేట్ రంగ రుణదాతల్లో ఒకటైన యస్ బ్యాంక్, గత ఏడాదితో పోల్చినప్పుడు ప్రాఫిట్ ఆఫ్టర్ టాక్స్ (పిఎటి) 59.4% ప్రగతి సాధించి, రూ. 801 కోట్ల తో 2026 ఆర్థిక సంవత్సరాన్ని గొప్పగా ప్రారంభించింది. బలమైన సిఎఎస్ఎ పెరుగుదల అంకెలు (10.8% వై-ఒ-వై), నాన్-ఇంట్రెస్ట్ ఇన్కం (ఎన్ఐఐ) 46.1% వద్ద వుండడంబీ రిటర్న్ ఆన్ అస్సెట్స్ (ఆర్ఒఎ) ఎగువకి పెరగడం, స్థిరమైన అసెట్ క్వాలిటీ మెట్రిక్స్ వుండడం కూడా ఈ ఉరువడికి దోహదం చేశాయి.

వరసగా గత 7 త్రైమాసికాల్లోనూ యస్ బ్యాంక్ పిఎటి ఏకరీతిగా పెరుగుతూనే వుంది, అలాగే వరసగా నాలుగో త్రైమాసికంలోకూడా నిర్వహణా లాభంకూడా పెరిగింది, గత ఏడాదితో పోల్చినప్పుడు 53.4% పెరిగి రూ. 1,358 వద్ద నిలిచింది. గత ఏడాదితో పోల్చినప్పుడు సిఎఎస్ఎ డిపాజిట్లు 10.8% శాతం పెరగ్గా, సిఎసిఎ నిష్పత్తి 32.8% కి పెరిగింది. రిటైల్, బ్రాంచ్ బ్యాంకింగ్ ద్వారా చేసిన డిపాజిట్లు, బ్యాంక్ ప్రగతికి ఆధారంగా నిలిచేయి, గత ఏడాదితో పోల్చినప్పుడు అవి 20% మేరకు పెరిగేయి. అలాగే, గత తొమ్మిదేళ్ళ కాలంలో బ్యాంక్ డిపాజిట్లు 43% నుంచి 35% కి తగ్గినట్టు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్[illegible]బిఐ) చూపిస్తున్న కాలంలోనే, గత ఏడాదితో పోల్చినప్పుడు మొత్తంమీద డిపాజిట్లు 4,1% మేరకు పెరిగేయి.

## 31 నగరాల్లో హెల్త్ బిజినెస్ ప్రెజెంటేషన్



ప్రముఖ డిజిటల్ బీమా ప్లాట్‌ఫామ్ అయిన పీబీ పార్ట్‌నర్స్ దేశవ్యాప్తంగా 31 నగరాల్లో హెల్త్ బిజినెస్ ఆపర్చునిటీ ప్రెజెంటేషన్ (%దీబ్రా%) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమం 58 వేదికలపై ఏకకాలంలో జరగడం ద్వారా సంస్థ చరిత్రలోనే అతిపెద్ద ఆన్‌గ్రౌండ్ ఈవెంట్‌గా నిలిచింది. ప్రధానంగా పి.ఓ.ఎస్.పి. లను ఆన్‌బోర్డ్ చేయడం, బీమా ఆవశ్యకతను గ్రామీణ మరియు అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో విస్తరించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టబడింది.

నీరజ్ అధాన నేతృత్వంలో జరిగిన ఈ ప్రెజెంటేషన్‌లో 5000 మంది పైగా పర్సనల్ ఫైనాన్స్ నిపుణులు, బీమా ఏజెంట్లు పాల్గొన్నారు. బలమైన నెట్‌వర్క్, వేగవంతమైన రిజిస్ట్రేషన్ విధానాలతో 25% మందిలోనే నమోదు కావడం ద్వారా కార్యక్రమం విజయవంతమైందని స్పష్టమైంది. పిబి భాగస్వాములు వారి సేవలను మరింత విస్తరించేందుకు, భాగస్వాములతో ప్రత్యక్షంగా కలవడం ద్వారా సంబంధాలను బలోపేతం చేయడంపై దృష్టి పెట్టింది.

ఈ మెగా ఈవెంట్ ద్వారా పీబీ పార్ట్‌నర్స్ సంస్థ తమ విస్తరణ దిశలో పెద్ద అడుగు వేసింది. హైపర్-లోకల్ ఎంగేజ్‌మెంట్, స్కేలబుల్ మోడల్, మరియు సులభమైన ఆన్‌బోర్డింగ్ ప్రక్రియల ద్వారా భారతదేశంలో అతిపెద్ద ఏజెంట్ నెట్‌వర్క్‌ను నిర్మించేందుకు సంస్థ మేమాటిలే ముందుకు సాగుతోంది.

## డిజిటల్ బీమా రంగంలో ఏంజెల్ లివ్‌వెల్ భాగస్వామ్యం

AngelOne

జీవిత బీమా అందుబాటును విస్తరించేందుకు, ఏంజెల్ వన్ మరియు లివ్‌వెల్ సంస్థలు కలిసి డిజిటల్-ఫస్ట్ జీవిత బీమా సంస్థ ఏర్పాటుకు జాయింట్ వెంచర్ ప్రకటించాయి. రూ. 400 కోట్ల పెట్టుబడితో ఏర్పడనున్న ఈ సంస్థలో ఏంజెల్ వన్‌కు 26 శాతం, లివ్‌వెల్‌కు 74 శాతం వాటా ఉంటుంది. నియంత్రణ సంస్థల అనుమతులకు లోబడి ఈ సంస్థ ఆరంభమవుతుంది. టెక్ ఆధారిత పద్ధతులతో సరళమైన, పారదర్శకమైన, నమ్మకమైన జీవిత బీమా పథకాలను అందించడమే ప్రధాన లక్ష్యం.

భారతదేశంలో బీమా భద్రతకు సంబంధించి 83 శాతం అంతరం ఉండడం, ప్రత్యేకించి 26%-%35 ఏళ్ల వయస్సు మధ్య వారిలో తక్కువ జీవిత బీమా కలిగి ఉండడం వంటి సమస్యలను ఈ సంస్థ పరిష్కరించాలనే ఉద్దేశంతో పని చేస్తోంది. పాలసీదారులకు క్లారిటీ, సమర్థత, వ్యక్తిగతీకరించిన అనుభవాన్ని అందించేలా టెక్నాలజీ ఆధారిత విధానంతో సేవలు అందించనుంది. ఇది వినియోగదారుల మారుతున్న అంచనాలకు అనుగుణంగా ఉంటుంది. లివ్‌వెల్ బలమైన అనుభవంతో కూడిన నాయకత్వ బృందాన్ని కలిగి ఉంది. ఒలింపస్ క్యాపిటల్ మద్దతుతో పనిచేస్తున్న ఈ సంస్థ వియత్నాంలో విజయవంతంగా సేవలు అందిస్తోంది. అదే మోడల్‌ను భారత్‌లో అమలు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రొటెక్షన్-ఫస్ట్ దృక్పథంతో పనిచేస్తూ, భారత ప్రభుత్వం 2047 నాటికి అందరికీ బీమా అందించాలన్న లక్ష్యానికి తోడ్పడుతూ, పెద్ద ఎత్తున సేవలు అందించేందుకు ఈ జేవీ సిద్ధంగా ఉంది. ఫుల్-స్టాక్ ఆర్థిక సేవల దిగ్గజంగా తన స్థానాన్ని మరింత పటిష్టం చేసుకునే దిశగా ఏంజెల్ వన్ సాగిస్తున్న నిలుస్తుంది.

## రష్మిక-స్నాప్‌చాట్ ఫ్రెండ్‌షిప్ డే ప్రత్యేక బహుమతి



ఫ్రెండ్‌షిప్ డే సందర్భంగా, ప్రముఖ నటి రష్మిక మందన్న స్నాప్‌చాట్‌తో కలిసి భారతీయ వినియోగదారులకు ప్రత్యేకమైన "స్ట్రీక్ రిస్టోర్" గిఫ్ట్‌ను అందించారు. జూలై 30 నుండి ఆగస్టు 3 వరకు, భారతీయులు ఐదు స్ట్రీక్స్‌ను ఉచితంగా పునరుద్ధరించుకోవచ్చు. ఇది స్నేహితులతో బంధాన్ని తిరిగి నెలకొల్పేందుకు, ఆనందాన్ని పంచుకునేందుకు అందించిన అరుదైన అవకాశం.

ఇంకా, స్నాప్‌చాట్ "బెస్టీస్ బిట్‌మోజీ లెన్స్" అనే కొత్త ఏఆర్ అనుభవాన్ని కూడా ప్రారంభించింది. దీని ద్వారా వినియోగదారులు తమ అత్యంత సన్నిహిత స్నేహితులకు ట్రోఫీలను వర్చువల్‌గా అందించవచ్చు. ముంబైలో జరిగిన "స్టార్స్ తో స్నాప్ చేయండి" ఈవెంట్‌లో రష్మిక ఆమె కొత్త పెర్ఫ్యూమ్ బ్రాండ్ "ప్రియమైన డైరీ"ను కూడా విడుదల చేశారు, ఇది జ్ఞాపకాలను పదిలంగా నిలిపే భావనను ప్రతిబింబిస్తుంది. ఈ భాగస్వామ్యం ద్వారా, స్నాప్‌చాట్ యువతతో వారి అనుబంధాన్ని బలోపేతం చేయడమే కాకుండా, స్నేహానికి ప్రాధాన్యతనిచ్చే సందేశాన్ని పంచుకుంది. స్నేహం, అనుబంధం, సృజనాత్మకతకు అర్థాన్ని ఇచ్చే ఈ వినూత్న కార్యక్రమం జెన్ %% లో ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. ఈ ప్రచారం ద్వారా స్నాప్‌చాట్ నూతన వినియోగదారులలో ఆసక్తిని కలిగించడమే కాక, ఇప్పటికే ఉన్న యూజర్లలో నెమ్మదిగా తగ్గుతున్న ఆకర్షణను తిరిగి పెంచే ప్రయత్నం చేసింది. రష్మిక మందన్న వంటి జాతీయ అభిమాన నటి ద్వారా ఈ ప్రచారాన్ని కొనసాగించడం వల్ల, యువతలో ఈ ఫీచర్‌కు మంచి స్పందన లభించింది.,

## ఎస్‌బీఐ లైఫ్ లాభం, ప్రీమియంలో బలమైన వృద్ధి



ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ 2025 జూన్ 30తో ముగిసిన త్రైమాసికానికి రూ.7,268 కోట్ల నూతన వ్యాపార ప్రీమియంతో 3% వృద్ధిని నమోదు చేసింది. రెగ్యులర్ ప్రీమియంలో 12% వృద్ధి, వ్యక్తిగత నూతన వ్యాపార ప్రీమియంగా రూ.4,939 కోట్లు (4% వృద్ధి) మరియు ప్రొటెక్షన్ ప్రీమియంగా రూ.980 కోట్లు నమోదు చేసింది. సంస్థ లాభం 14% పెరిగి రూ.594 కోట్లకు చేరింది. నిల్వ నిష్పత్తి 1.96గా ఉండగా, ఆస్తుల పరిరక్షణ విలువ (ఓయుఎం) రూ.4.76 లక్షల కోట్లకు చేరింది (15% వృద్ధి). 323,000కు పైగా ఏజెంట్లతో మరియు 1,146 శాఖలతో దేశవ్యాప్తంగా విస్తృత నెట్‌వర్క్ కలిగిన సంస్థ, తన మార్కెట్ షేర్‌ను వ్యక్తిగత నూతన వ్యాపార ప్రీమియాలో 25%గా నిలిపింది. వోఎన్ బి రూ.1,088 కోట్లు, ఐఈవీ రూ.74,257 కోట్లుగా ఉంది.

## భారత-బ్రిటన్ ఎఫ్‌టీఏపై మహీంద్రా గ్రూప్ స్పందన



భారతదేశం మరియు యునైటెడ్ కింగ్‌డమ్ మధ్య చారిత్రాత్మక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం నేపథ్యంలో, మహీంద్రా గ్రూప్ సీఎండీ మరియు గ్రూప్ సీఈఓ డాక్టర్ అనీష్ షా స్పందిస్తూ, ఈ ఒప్పందాన్ని ఆవిష్కారాన్ని, స్థిరత్వాన్ని, సమగ్ర వృద్ధిని ప్రోత్సహించే విలువల ఆధారిత గ్లోబల్ భాగస్వామ్యానికి మార్గదర్శకంగా అభివర్ణించారు. ఈ ఒప్పందం ద్వారా గ్రీన్ మొబిలిటీ, డిజిటల్ సాంకేతికత, పరిశ్రమల ఆధునీకరణ వంటి భవిష్యత్ రంగాల్లో మద్దతు లభిస్తుందని తెలిపారు. 2035 నాటికి యుకె-భారతదేశం విజన్ మహీంద్రా వ్యూహాత్మక ప్రాధాన్యాలతో సరిసమానంగా ఉందని, భారత పరిశ్రమ అంతర్జాతీయ స్థాయిలో శక్తివంతమవుతుందని ఆయన తెలిపారు. రెండు దేశాల నాయకత్వాన్ని ఆయన ప్రశంసించారు.

## డీజే స్నేక్ సున్‌బర్న్ అరెనా ద్వారా ఇండియాలో ఆరేళ్ల సిద్ధం




ప్రపంచవ్యాప్తంగా ఇడిఎం అభిమానులను మంత్రముగ్ధం చేసిన ఫ్రెంచ్ సంగీత దర్శకుడు డీజే స్నేక్, సున్‌బర్న్ అరెనా ద్వారా మూడోసారి భారతీయ మ్యూజిక్ లవర్స్‌ను అలరించేందుకు సిద్ధమయ్యారు. సెప్టెంబర్ 26న కోల్‌కతా నుంచి మొదలయ్యే ఆరు నగరాల టూర్‌లో హైదరాబాద్ (సెప్టెంబర్ 27), బెంగళూరు (సెప్టెంబర్ 28), పుణె (అక్టోబర్ 3), ముంబై (అక్టోబర్ 4), ఢిల్లీ (అక్టోబర్ 5) నగరాలు ఉన్నాయి. టికెట్లు జూలై 26 మధ్యాహ్నం 12 గంటల నుంచి బుక్‌మైషోలో లభ్యమవుతాయి.

డీజే స్నేక్ మాట్లాడుతూ, "ఇండియాలోని అభిమానుల ప్రేమ మరొక స్థాయిలో ఉంటుంది. వాళ్ల ఎనర్జీని మళ్లీ అనుభవించడానికి నేను ఎదురు చూస్తున్నాను," అన్నారు. సున్‌బర్న్ సీఈఓ కరణ్ సింగ్ మాట్లాడుతూ, "ఈ టూర్ ఇండియా-డీజే స్నేక్ మధ్య ఉన్న ప్రత్యేక బంధానికి నిదర్శనం" అని పేర్కొన్నారు. 'నోమాడ్' ఆల్బమ్‌ను సెప్టెంబర్లో విడుదల చేయనున్న డీజే స్నేక్, ప్రపంచ ఇడిఎం స్టేజీలపై అగ్రశ్రేణి కళాకారుడిగా నిలిచారు. ఈ సారి ఇండియాలోని టూర్ మరింత గ్రాండుగా ఉండబోతోంది, కొత్త పాటలతో పాటు స్పెషల్ సర్‌ప్రైజ్‌లు కూడా అభిమానులకు ఎదురవుతాయి.

## 4-6 ఏళ్ల పిల్లలకు బూస్టర్ డోసుల ప్రాధాన్యతపై నిపుణుల హెచ్చరిక



పిల్లల ఆరోగ్య రక్షణలో టీకాలు కీలమైన పాత్ర పోషిస్తున్నాయని, ముఖ్యంగా 4-6 సంవత్సరాల వయస్సులో ఇచ్చే బూస్టర్ డోసులు అవసరమని శిశువైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. మల్కాజ్‌గిరిలోని ఎస్ వి చైల్డ్ కేర్ క్లినిక్‌కు చెందిన డా. సిహెచ్.ఎస్.ఆర్. వర ప్రసాద్ ప్రకారం, పాఠశాల ప్రవేశ వయస్సులో డిపిటి (డిఫ్తీరియా, ధనుర్వాతం, కోరింత దగ్గు) మరియు పోలియో బూస్టర్లు, పిల్లల రోగనిరోధక శక్తిని పునరుద్ధరించడంలో కీలకం.

ఇండియన్ నేషనల్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రామ్ ప్రకారం, మొదటిసారి టీకాలు ఇచ్చిన తర్వాత ఈ వయస్సులో బూస్టర్లు ఇవ్వడం అవసరం. ఇటీవలి సూచనల ప్రకారం, 4%-%6 ఏళ్లలో ఈ డోసులు ఇవ్వడం వల్ల పాఠశాలలో వృద్ధి చెందే మైక్రోబియల్ హెజార్డుల నుంచి పిల్లలు రక్షణ పొందుతారు. అనేక పాఠశాలలు ఇప్పటికే టీకా రికార్డులు తీసుకుంటున్నాయని, తల్లిదండ్రులు తమ పిల్లలు పూర్తిగా రక్షణ పొందారని నిర్ధారించుకోవాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు.

## ఎడబ్ల్యూఎల్ అగ్రి బిజినెస్ లిమిటెడ్ కు ఈఎస్‌జి రేటింగ్

AWL
Agri business

ఎడబ్ల్యూఎల్ అగ్రి బిజినెస్ లిమిటెడ్‌కు ఎన్ఎస్ఈ సస్టైనబిలిటీ రేటింగ్స్ %ు% అనలిటిక్స్ లిమిటెడ్ ద్వారా 61 ఎన్విరాన్‌మెంటల్, సోషల్ మరియు గవర్నెన్స్ రేటింగ్ కేటాయించబడింది, ఇది కీలకమైన ఈఎస్‌జి పారామితులలో కంపెనీ పనితీరును ప్రతిబింబిస్తుంది. 2023%-%24 ఆర్థిక సంవత్సరానికి బహిరంగంగా అందుబాటులో ఉన్న డేటా ఆధారంగా ఎన్ఎస్ ఈ సస్టైనబిలిటీ ఈ రేటింగ్‌ను స్వతంత్రంగా తయారు చేసింది. ఎడబ్ల్యూఎల్ అగ్రి బిజినెస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ %ు% జిఈఓఅంగ్షు మల్లిక్ మాట్లాడుతూ, "ఎడబ్ల్యూఎల్ అగ్రి బిజినెస్ లిమిటెడ్‌లో, స్థిరత్వం మేము ఎలా పనిచేస్తాము మరియు ఎలా అభివృద్ధి చెందుతాము అనే దానిలో అంతర్లీనంగా ఉంటుం పర్యావరణ అవసరాలు, మా వాటాదారుల అంచనాలు మరియు మేము సేవ చేసే సంఘాల ఆకాంక్షలతో మా వ్యాపార పద్ధతులను సమలేఖనం చేయడం ద్వారా దీర్ఘకాలిక విలువను సృష్టించడంలో మేము దృష్టి సారించాము." అన్నారు.

## ఎస్బీఐ జనరల్ బీమా 2.4 రెట్లు వేగంగా పెరిగింది



ఎస్బీఐ జనరల్ ఇన్స్యూరెన్స్ కంపెనీ Q1 FY26 లో 21.5% వృద్ధితో ఇండస్ట్రీ (6.2%) కన్నా 2.4 రెట్లు వేగంగా పెరిగింది. మొత్తం గ్రాస్ రిటైన్ ప్రీమియం రూ. 3,250 కోట్లుగా నమోదయ్యింది. ప్రైవేట్ మార్కెట్ షేర్ 6.19%కి పెరిగింది. లాస్ రేషియో 86.2% నుండి 81.7%కి తగ్గి, అధిక నాణ్యత మరియు బాగా నిర్వహించిన పోర్ట్‌ఫోలియోను సూచిస్తోంది. కంపెనీ 188 కోట్ల లాభం సాధించింది. ఆరోగ్య, మోటార్, పర్సనల్ అక్సిడెంట్ విభాగాల్లో మార్కెట్ వాటా పెరిగింది. వినియోగదారులకు ప్రాధాన్యతనిస్తూ, ఆవిష్కరణలు మరియు ఆపరేషన్ నైపుణ్యంతో ఎస్బీఐ జనరల్ బీమా స్థిరమైన మరియు బాధ్యతాయుత వృద్ధికి సిద్ధంగా ఉంది.

## ఎగ్జిక్యూటివ్ సెంటర్ రూ. 2,600 కోట్లు ఐపీవో సమర్పణ




ఎగ్జిక్యూటివ్ సెంటర్ ఇండియా లిమిటెడ్ తన తొలి ఐపీవో కోసం సెబీకి ముసాయిదా ప్రాస్పెక్టస్ (డీఆర్‌హెచ్‌పీ) సమర్పించి, రూ. 2,600 కోట్ల షేర్ల జారీ ద్వారా నిధులు సేకరించేందుకు యోచిస్తోంది. ఈ నిధులను టెక్నాలజీ అబుధాబీ ఇన్వెస్టుమెంట్లు, ఇతర ఆంతర్గత రీస్ట్రక్చరింగ్ వ్యయాలకు ఉపయోగించి, మిగతా భాగాన్ని కార్పొరేట్ అవసరాలకు కేటాయిస్తుంది. 2008 నుండి ఫ్లెక్సిబుల్ వర్క్‌స్పేస్ సేవలలో విస్తృత అనుభవం కలిగిన ఈ సంస్థ 7 దేశాలలో 89 సెంటర్లతో విస్తరించింది. 2025 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ ఆదాయం రూ. 1,346 కోట్లు, ఎబిటా రూ. 713 కోట్లు వరకు పెరిగింది. కొటక్ మహీంద్రా, ఐసీఐసీఐ, నొమురా సంస్థలు ఈ ఐపీవోకు బుక్ రన్నింగ్ లీడ్స్‌గా వ్యవహరిస్తున్నాయి.



# అప్రూవల్ రేటింగ్స్‌లో మోడీయే టాప్

● నరేంద్రమోడీ దరిదాపుల్లో లేని ప్రపంచ నాయకులు..

● 8వ ర్యాంకుకు పరిమితమైన డొనాల్డ్ ట్రంప్

న్యూఢిల్లీ : ప్రపంచ నాయకులు 'డెమోక్రటిక్ లీడర్ అప్రూవల్ రేటింగ్స్' జాబితాలో ప్రధాని నరేంద్రమోడీ అగ్రస్థానంలో ఉన్నారు. ప్రపంచ నాయకుల్లో ఎవరికీ లేని ఆదరణ మోడీకి ఉన్నట్లు తేలింది. అమెరికా బిజినెస్ ఇంటెలిజెన్స్ కంపెనీ అయిన "మార్నింగ్ కన్సల్ట్" శుక్రవారం విడుదల చేసిన డేటాలో మోడీ అగ్రస్థానంలో ఉన్నట్లు చూపించింది. ప్రధాని మోడీకి ఏంకగా 75 శాతం అప్రూవల్ రేటింగ్ ఉందని తెలిపింది.మోడీ తర్వాత దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే మ్యుంగ్ 59 శాతంతో రెండో స్థానంలో ఉండగా, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 45 శాతంత ఆమోదంతో 8వ స్థానంలో నిలిచారు.మార్నింగ్ కన్సల్ట్ సర్వే ఫలితాలు దేశంలో, విదేశాల్లో ప్రజల్లో మోడీ ఆదరణకు ప్రతిబింబంగా నిలుస్తున్నాయి. తాజా అప్రూవల్ రేటింగ్స్ జూలై 4-10, 2025 నుంచి సేకరించిన డేటా ఆధారంగా వెల్లడించారు.

**ప్రపంచ నాయకుల ర్యాంకింగ్స్, 'అప్రూవల్ రేటింగ్స్':**

1) నరేంద్రమోడీ (భారత్)- 75 శాతం,2) లీ జే మ్యుంగ్ (దక్షిణ కొరియా)- 59 శాతం,3) జేవియర్ మిలేయ్ (అర్జెంటీనా)- 57 శాతం,4) మార్క్ కార్నీ (కెనడా)- 56 శాతం,5) ఆంథోనీ అల్బనీస్ (ఆస్ట్రేలియా)- 54 శాతం,6) క్లాడియా షైన్బామ్ (మెక్సికో) - 53 శాతం,7) కారిన్ కెల్లర్-సట్టర్ (స్విట్జర్లాండ్) - 48,8) డొనాల్డ్ ట్రంప్ (యూఎస్ఏ)- 44 శాతం,9) డొనాల్డ్ టస్క్ (పోలాండ్) -41 శాతం,10) జార్జియా మెలోనీ (ఇటలీ)- 40 శాతం,11) సిరిల్ రామాఫోసా (దక్షిణాఫ్రికా) -37 శాతం 12) బార్ట్ డి వేవర్ (బెల్జియం)-36 శాతం,13) ఫ్రెడ్రిచ్ మెర్జ్ (జర్మనీ)-34 శాతం,14) క్రిస్టోయన్ స్టోకర్ (ఆస్ట్రియా)- 34 శాతం,15) జోనాస్ గహ్ స్టోర్ (నార్వే)- 33 శాతం,16) 2) తయ్యిప్ ఎర్డోగన్ (టర్కీ)- 33 శాతం,17) ఉల్ఫ్ క్రిస్టర్షన్ (స్వీడన్)-33 శాతం.

# నేడు మాల్దీవుల 60వ జాతీయ దినోత్సవం

● ముఖ్య అతిథిగా పాల్గొననున్న ప్రధాని మోడీ ● మాల్దీవులలో ప్రధాని రెండు రోజుల పర్యటన

● అధికారికంగా స్వాగతం దేశ సైనికుల గౌరవ వందనం ● స్వయంగా మోడీని ఆహ్వానించిన అధ్యక్షుడు మహ్మద్ ముయిజ్జు



న్యూఢిల్లీ: బ్రిటన్ పర్యటనలో భాగంగా ఆ దేశంతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదుర్చుకున్న తర్వాత, ప్రధాని మోడీ, లండన్ నుంచి మాల్దీవులకు చేరుకున్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా శుక్రవారం ఆ దేశంలో ల్యాండ్ అయిన ప్రధాని మోడీకి ఆ దేశ అధ్యక్షుడు మహ్మద్ ముయిజ్జు, విదేశాంగ, రక్షణ, ఆర్థిక, హోంశాఖ మంత్రులు ఎయిర్పోర్టులో ఘన స్వాగతం పలికారు. పర్యటనలో భాగంగా మాల్దీవుల 60వ స్వాతంత్ర్యవేడుకలకు ప్రధాని మోడీ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు. ఈ టూర్లో ప్రధాని మోడీ రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక అంశాలపై చర్చలు జరపనున్నారు.

ఈ నేపథ్యంలో మాల్దీవుల రక్షణ కార్యాలయంపై మోడీ ఫొటో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆ దేశ రాజధాని మాలెలోని రిపబ్లిక్ స్క్వేర్ వద్ద మాల్దీవుల అధ్యక్షుడు ముయిజ్జు.. భారత ప్రధానికి అధికారికంగా స్వాగతం పలికారు. ఆ దేశ సైనికుల గౌరవ వందనాన్ని మోడీ స్వీకరించారు. మాల్దీవుల పర్యటనకు సంబంధించిన ఫొటోలు, వీడియోలను ప్రధాని సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఈ పర్యటనతో ఇరుదేశాలు, ప్రజల మధ్య సంబంధాలు మరింత బలపడతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రధాని మోడీ, ముయిజ్జు సమావేశమై దౌత్య, వాణిజ్య చర్చలు జరపనున్నారు. గతేడాది మోడీపై, లక్షద్వీప్పై మాల్దీవుల మంత్రులు చేసిన వివాదాస్పద వ్యాఖ్యలతో రెండు దేశాల మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలు నెలకొన్న విషయం తెలిసిందే. విభేదాల అనంతరం ప్రధాని ఆ దేశానికి వెళ్లడం ఇదే మొదటిసారి కావడంతో ఈ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది.మాల్దీవులకు భారత హైకమిషనర్ జి బాలసుబ్రమణియన్, రెండు దేశాల మధ్య లోతైన పాతుకుపోయిన సంబంధాలను నొక్కిచెప్పారు, మాల్దీవులను భారతదేశం యొక్క పొరుగువారికి మొదటి విధానంలో మరియు ప్రాంతీయ భద్రత మరియు వృద్ధికి దాని మహాసాగర్ దార్శనికతలో కీలక భాగస్వామిగా అభివర్ణించారు.

ఈ పర్యటన సందర్భంగా, ప్రధాని మోడీ అధ్యక్షుడు ముయిజుతో సమావేశమై, భారతదేశం సహాయంతో చేపట్టిన అనేక అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభిస్తారు. ఈ పర్యటన సందర్భంగా బహుళ అవగాహన ఒప్పందాలు కూడా కుదుర్చుకునే అవకాశం ఉంది. చైనా అనుకూల మొగ్గుకు పేరుగాంచిన ముయిజు 2023 నవంబర్లో పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత దెబ్బతిన్న సంబంధాలను పునరుద్ధరించడంలో ఇది ముఖ్యమైనదిగా పరిగణించబడుతుంది. గత సంవత్సరం



ఖరారు చేయబడిన 'సమగ్ర ఆర్థిక మరియు సముద్ర భద్రతా భాగస్వామ్యం' కోసం భారతదేశం-మాల్దీవులు ఉమ్మడి దార్శనికత ద్వైపాక్షిక సంబంధాలకు మార్గదర్శక చట్రంగా మారింది.

**గతంలో భారత్తో వివాదం..**

ఇదిలా ఉండగా గతంలో భారత్-మాల్దీవుల బంధం బలహీనపడింది. చైనా ప్రలోభాలకు లొంగిన మాల్దీవులు- అప్పట్లో తన వైఖరి మార్చుకుంది. తమ దేశంలో ఉన్న భారత రక్షణబలగాలను ఖాళీ చేయాలని ఆదేశించింది. అంతేకాకుండా భారత్తో కలిసి నిర్వహిస్తున్న ప్రాజెక్టులను నిలిపివేయాలని నిర్ణయించింది. భారత్తో వాగ్వాదం పెట్టుకుంది. దీంతో ఆగ్రహించిన భారతీయులు మాల్దీవులకు వెళ్లేందుకు నిరాకరించారు. దీంతో మాల్దీవుల టూరిజం భారీగా తగ్గిపోయింది. ఈ క్రమంతో తన నిర్ణయాల ప్రభావం ఎలా ఉందనేది మయిజ్జుకు త్వరగానే అర్థమైంది. దాందో భారత్లో సంబంధాలను మెరుగు పర్చుకోవడానికి అతని ముందుకొచ్చారు. ఇందులో భాగంగానే గతేడాది భారత్ పర్యటనకు వచ్చిన మయిజ్జు.. మోదీని మాల్దీవుల పర్యటనకు ఆహ్వానించారు. కాగా తాజాగా ప్రధాని మోదీ మాల్దీవులకు వెళ్లడంతో ఈ పర్యటనకు ప్రాధాన్యత సంతరించుకుంది.

## ఉపరాష్ట్రపతి ఎన్నికలో ఇండియా కూటమి పోటీ

### ఉమ్మడి అభ్యర్థిని నిలబెట్టే యోచన చేస్తున్న విపక్షం



న్యూఢిల్లీ : త్వరలో జరగనున్న ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో, ఇండియా కూటమి తమ తరపున ఒక ఉమ్మడి అభ్యర్థిని నిలబెట్టాలని యోచన చేస్తున్నట్లు సమాచారం. పార్లమెంట్లో ఇండియా కూటమికి మెజారిటీ లేకపోయినప్పటికీ ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో పోటీ చేయాలని అనుకుంటూ ఉండడం గమనార్హం. ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ ధన?డ్ అకస్మాత్తుగా రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో త్వరలోనే ఉప రాష్ట్రపతి పదవికి ఎన్నిక నిర్వహించేందుకు ఎలక్షన్ కమిషన్ ఏర్పాట్లు చేస్తోంది. ప్రస్తుతం పార్లమెంటులో ఎన్డీయేకు స్పష్టమైన మెజారిటీ ఉంది. కనుక ఎన్డీఏ కూటమి అభ్యర్థికే ఉపరాష్ట్రపతి పదవి దక్కే అవకాశం ఉంది. కానీ మెజారిటీ లేకపోయినప్పటికీ ఈ ఎన్నికలో పోటీ చేసే యోచనలో విపక్షాల కూటమి (ఇండియా బ్లాక్) ఉన్నట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించి ఇండియా కూటమి ఓ ఉమ్మడి అభ్యర్థిని నిలబెట్టడంపై సమష్టి నిర్ణయం తీసుకోనున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఫలితంతో సంబంధం లేకుండా బలమైన సందేశాన్ని పంపే ఉద్దేశంతోనే ప్రతిపక్ష పార్టీల కూటమి పోటీ చేయాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది.

**పార్లమెంట్లో పార్టీల బలాబలాలు**

పార్లమెంట్ ఉభయ సభల్లో ఉన్న వివిధ ఖాళీలతో కలిపి, ప్రస్తుతం సభ్యుల సంఖ్య 786గా ఉంది. ఇందులో ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో మెజారిటీ రావడానికి 394 మంది సభ్యుల మద్దతు అవసరం. ప్రస్తుతం లోక్సభలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏకు 293 మంది సభ్యుల బలముంది. రాజ్యసభలో అయితే 129 మంది సభ్యుల మద్దతుంది. మరోవైపు విపక్షానికి (ఇండియా కూటమి)కి లోక్సభలో 234 మంది సభ్యులు, రాజ్యసభలో 79 మంది సభ్యుల బలముంది. మొత్తంగా చూసుకుంటే ఉభయ సభల్లో ఎన్డీఏకు 422 మంది, విపక్షానికి 313 మంది అనుకూలంగా ఉన్నారు. అంటే స్పష్టంగా ఎన్డీఏ అభ్యర్థే గెలిచే అవకాశం ఉంది. కానీ ఉభయ సభల్లో మెజారిటీ లేనప్పటికీ ఉప రాష్ట్రపతి ఎన్నికలో పోటీ చేసేందుకు విపక్ష పార్టీలు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.



# మరోసారి సత్తా చాటిన భారత్..

● డ్రోన్ నుంచి క్షిపణి ప్రయోగం.. ● కర్నూలులో ప్రిసెషన్-గైడెడ్ మిస్సైల్ విజయవంతం

కర్నూలు: భారత్ సరికొత్త ఆయుధాలతో సత్తా చాటుతోంది. తాజాగా డ్రోన్ ద్వారా మిస్సైల్ ప్రయోగించే పరీక్షను విజయవంతంగా నిర్వహించింది. ఆంధ్రప్రదేశ్లోని ఒక టెస్ట్ సెంటర్లో డ్రోన్ నుంచి ప్రిసెషన్-గైడెడ్ క్షిపణిని విజయవంతంగా ప్రయోగించింది. డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ కర్నూలులో యుఏవి లాంచ్డ్ ప్రెసిషన్ గైడెడ్ క్షిపణి - వి3 పరీక్షలను నిర్వహించింది. ఈ ప్రయోగం విజయవంతం కావడంపై రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ హర్షం వ్యక్తం చేశారు. డీఆర్డీఓని అభినందించారు. ఈ పరీక్ష భారత దేశ క్షిపణి సామర్థ్యాన్ని మరింత పెంచిందని అన్నారు. లాంచ్డ్ ప్రెసిషన్ గైడెడ్ క్షిపణి -వి2ని డిఆర్డిఓ యొక్క టెర్మినల్ బాలిస్టిక్స్ రీసెర్చ్ లాబొరేటరీ అభివృద్ధి చేసింది. ప్రయోగం విజయంతం కావడంపై ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు కూడా హర్షం వ్యక్తం చేశారు. హై డెఫినిషన్ డ్యూయల్ చానల్ సీకర్, ఇది రోజూ, రాత్రీ టార్గెట్ను గుర్తించి ఆపరేట్ చేయగలదు. రెండు దిశల డేటా లింక్ సదుపాయం ద్వారా టార్గెట్ను ప్రయోగం తర్వాత కూడా అప్డేట్ చేయవచ్చు.

**మూడు రకాల వార్హెడ్ మాడ్యూల్స్:**

1. యాంటీ ఆర్మర్ - ఆధునిక ట్యాంకులపై దాడికి
2. పెనెట్రేషన్ కమ్ బ్లాస్ట్ - బంకర్లు చీల్చేందుకు
3. ప్రీ-ఫ్రాగ్మెంటేషన్ వార్హెడ్ - విస్తృత ప్రభావంతో లక్ష్యాలను తుడిచివేయగల సామర్థ్యం

ఈ ప్రాజెక్టును డీఆర్డీవోకి చెందిన పలు ల్యాబ్లు కలసి అభివృద్ధి చేశాయి. ఇమారత్ రీసెర్చ్ సెంటర్, డీఆర్డీఎల్, టెర్మినల్ బెలిస్టిక్స్ ల్యాబ్, హై ఎనర్జీ మెటీరియల్స్ ల్యాబ్, ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్, డిఫెన్స్ ఎలక్ట్రానిక్స్ ల్యాబ్ ఈ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాయి. ఈ ప్రయోగంలో యాంటీ ఆర్మర్ వార్హెడ్ మోడల్ను పరీక్షించారు. ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన విషయం ఏమిటంటే, ఈ మిసైల్ను ప్రయోగించిన యేఏవి కూడా బెంగళూరుకు చెందిన భారతీయ స్టార్టప్ - న్యూస్పేస్ రీసెర్చ్ టెక్నాలజీస్ అభివృద్ధి చేసింది. దీని ద్వారా దేశీయ పరిశ్రమ సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పింది. ఈ ప్రాజెక్టుకు అదాని డిఫెన్స్, భారత డైనమిక్స్ లిమిటెడ్ (హైదరాబాద్), 30 ఎంఎస్ ఎంఈలు, స్టార్టప్లు సహకరించాయి. డీఆర్డీవో ఛైర్మన్ డా. సమీర్ వి. కామత్ మాట్లాడుతూ, ఇలాంటి శక్తివంతమైన ఆయుధాల అభివృద్ధి ఈ సమయానికి అత్యంత అవసరమని స్పష్టం చేశారు.

# అశ్లీల యాప్స్‌పై కేంద్రం కొరడా

● ఉల్లుసహా 25 ఓటీటీలపై నిషేధం ● యాప్స్‌ను కనిపించడకుండా చేయాలని ఇంటర్నెట్ ప్రొవైడర్లకు ఆదేశాలు

● హెచ్చరించినా యాప్స్ తీరు మారకపోవడంతో చర్యలు




న్యూఢిల్లీ: పోర్న్ వీడియోస్తో ఎన్నో జీవితాలు నాశనమయ్యాయి. పోర్న్ వీడియోలకు బానిసై ఇతరుల జీవితాలను చిదిమేసిన ఘటనలు ఎన్నో ఉన్నాయి. అందుకే అశ్లీల కంటెంట్పై కేంద్రం ఉక్కుపాదం మోపుతోంది. ఇప్పటికే ఎన్నో సైట్లను బ్యాన్ చేసింది. అయినా వాటికి అడ్డుకట్ట పడడం లేదు. అశ్లీల కంటెంట్ను క్రియేట్ చేస్తున్న పలు యాప్స్ను కేంద్రం నిషేధించింది. తాజాగా మరికొన్ని యాప్స్పై చర్యలకు దిగింది. ఉల్లు, దేశీఫ్లిక్స్, బిగ్ షాట్స్ సహా 25 ఓటీటీ యాప్స్ను కేంద్రం నిషేధించింది. ఆ యాప్స్ను తొలగించాలని ఇంటర్నెట్ ప్రొవైడర్లను ఆదేశించింది. సదరు యాప్స్ అశ్లీల కంటెంట్ను ప్రచారం చేస్తున్నాయని.. గతంలోనే పలు మార్లు హెచ్చరించినా తీరు మార్చుకోలేవని కేంద్రం తెలిపింది. అందుకే వాటిపై నిషేధం విధిస్తున్నట్లు స్పష్టం చేసింది. ఇంటర్నెట్ ప్రొవైడర్లు సైత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించింది. ఏడాది ఏప్రిల్లో ఉల్లు, ఏఎల్టీటీ సహా పలు యాప్స్లో ప్రసారమవుతున్న అసభ్య కంటెంట్పై సుప్రీం కోర్టులో విచారణ జరిగింది. ఈ అంశంపై తగిన చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని అత్యున్నత న్యాయస్థానరం ఆదేశించింది. ఈ నేపథ్యంలో 25 ఓటీటీలను కేంద్రం నిషేధించింది. అశ్లీల కంటెంట్ను సహించేది లేదని.. ఎవరైన ప్రసారం చేస్తే తగిన చర్యలు తీసకుంటామని కేంద్రం హెచ్చరించింది.

**నిషేధించిన యాప్స్ ఇవే..**

ఉల్లు, ఏఎల్టీటీ, బిగ్ షాట్స్, బూమెక్స్, నవరస లైట్, గులాబ్, కంగన్ , బుల్, జల్వా, వావ్ ఎంటర్టైన్మెంట్, లుక్ ఎంటర్టైన్మెంట్, హిట్ప్రైమ్, ఫీనియో, షోఎక్స్, సోల్ టాకీస్, అడ్డా టీవీ, హాట్ఎక్స్ వీఐపీ, హల్చల్ యాప్, మూడ్ఎక్స్, నియాన్ఎక్స్ విఐపి, ఫుగి, మోజ్ఫ్లిక్స్, ట్రిఫ్లిక్స్ ఉన్నాయి.

# లోక్‌సభలో నిరసనలకు బ్రేక్..

● అఖిలపక్ష భేటీలో విపక్షాల అంగీకారం ●'ఆపరేషన్ సిందూర్ 'పై చర్చ జరిపేందుకు కేంద్రం ఓకే

డిల్లీ: పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన నాటినుంచి విపక్షాల నిరసనలతో ఉభయ సభలు స్తంభిస్తూనే ఉన్నాయి. బిహార్ ఓటర్ల జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ (ఎస్ఐఆర్)పై ప్రతిపక్షాలు ప్రతిరోజూ ఆందోళన చేస్తుండటంతో సభలు వరుసగా వాయిదా పడుతున్నాయి. శుక్రవారం కూడా ఉభయసభల కార్యకలాపాలకు అంతరాయం కలిగింది. ఈనేపథ్యంలో లోక్సభ స్పీకర్ ఓం బిర్లా శుక్రవారం తన ఛాంబర్లో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు.

కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు, లోక్సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే సహా పలు రాజకీయ పార్టీలకు చెందిన సీనియర్ నేతలు ఈ సమావేశానికి హాజరయ్యారు. సభా కార్యకలాపాలు సజావుగా సాగేలా సభ్యులంతా సహకరించాలని స్పీకర్ కోరారు.సోమవారం నుంచి 'ఆపరేషన్ సిందూర్ 'పై చర్చ జరిపేందుకు కేంద్రం అంగీకరించింది. దీనిపై ప్రతిపక్షాలు లేవనెత్తిన కొన్ని డిమాండ్లపై కూడా ప్రభుత్వం సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది. కేంద్రం, ప్రతిపక్ష నేతల మధ్య ఏకాభిప్రాయం కుదరడంతో సోమవారం నుంచి లోక్సభ కార్యకలాపాలు సజావుగా జరగనున్నట్లు తెలుస్తోంది.పాక్ ఉగ్రవాద స్థావరాల మీద మన సైన్యం ఇటీవల విజయవంతంగా చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'పై పార్లమెంటులో చర్చకు రంగం సిద్ధమైన సంగతి



తెలిసిందే. విపక్షాల డిమాండ్ మేరకు ఆపరేషన్ సిందూర్పై చర్చకు ఒక్కో సభలో మొత్తంగా 16 గంటల సమయం కేటాయించారు. విదేశీ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ తిరిగొచ్చిన తర్వాత.. 28న దిగువ సభలో, మరుసటిరోజు ఎగువసభలో చర్చ ప్రారంభం కానుంది. చర్చకు మోదీ సమాధానం ఇస్తారా, లేదా అనేది ఇంకా తేలకపోయినా.. ఉగ్రవాదంపై భారత్ వైఖరిని విదేశాలకూ మరోసారి స్పష్టం చేసేలా ఆయన మాట్లాడే అవకాశం ఉందని భాజపా సీనియర్ నేత ఒకరు వెల్లడించారు.



# ఉపరాష్ట్రపతి ఎన్నిక ప్రారంభం

● రిటర్నింగ్ అధికారిగా రాజ్యసభ సెక్రటరీ జనరల్ నియామకం ● నెల రోజుల్లో ఉప రాష్ట్రపతి ఎన్నిక ప్రక్రియ పూర్తి ఈసీ ప్రకటన

న్యూఢిల్లీ : నూతన ఉప రాష్ట్రపతి ఎన్నికల ప్రక్రియను ప్రారంభించినట్లు ఎన్నికల సంఘం, తాజాగా రిటర్నింగ్ అధికారిగా రాజ్యసభ సెక్రటరీ జనరల్ పీసీ మోదీని నియమించింది. ఆరోగ్య సమస్యలను పేర్కొంటూ సోమవారం సాయంత్రం పదవికి జగదీప్ ధన?డ్ ఆకస్మికంగా రాజీనామా చేయడంతో ఉపరాష్ట్రపతి ఎన్నిక అనివార్యమైంది.అయితే న్యాయ మంత్రిత్వ శాఖతో సంప్రదించి, రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ సమ్మతితో 2025 ఉపరాష్ట్రపతి ఎన్నికలకు మోదీని రిటర్నింగ్ అధికారిగా నియమించినట్లు ఎన్నికల కమిషన్ తెలిపింది. రాజ్యసభ సెక్రటేరియట్ జాయింట్ సెక్రటరీ గరిమా జైన్, సెక్రటేరియట్ డైరెక్టర్ విజయ్ కుమార్లను సహాయ రిటర్నింగ్ అధికారులుగా నియమించినట్లు వెల్లడించింది.

కాగా, ఉప రాష్ట్రపతి ఎన్నికల సన్నద్ధత ఏర్పాట్లు పూర్తి కాగానే అతి త్వరలో షెడ్యూలు విడుదల చేస్తామని ఎన్నికల కమిషన్ బుధవారం తెలిపింది. నెల రోజుల్లో ఉప రాష్ట్రపతి ఎన్నిక ప్రక్రియ పూర్తి కావొచ్చని తెలుస్తోంది. వాస్తవానికి ధన?డ్కు 2027 ఆగస్టు 10 వరకూ పదవీ కాలం ఉంది. కొత్త ఉప రాష్ట్రపతి మిగిలిన కాలానికి కాకుండా ఐదేళ్లపాటు పదవిలో ఉంటారు.అయితే దేశంలో ఇప్పటిదాకా 16 సార్లు ఉప రాష్ట్రపతి ఎన్నిక జరగ్గా నాలుగు సార్లే ఏకగ్రీవమైంది. మిగిలిన 12 సార్లు పోటీ జరిగింది. ఇందులో రెండు ఎన్నికల్లో ఇద్దరి కంటే ఎక్కువ మంది పోటీ చేశారు. 2022లో కాంగ్రెస్ అభ్యర్థి మార్గరెట్ ఆల్వాను ఓడించి జగదీప్ ధన?డ్ ఉప రాష్ట్రపతి అయ్యారు. ఈసారి బీజేపీ సీనియర్ నేతనే ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎన్డీయే కూటమి ఖరారు చేస్తుందని తెలుస్తోంది. తొలుత బిహార్ సీఎం నీతీశ్ కుమార్తోపాటు మరో ఐదుగురు పేర్లు వినిపించినప్పటికీ, ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన లేదు.మరోవైపు, ఇండియా కూటమి తమ తరపున ఒక ఉమ్మడి అభ్యర్థిని నిలబెట్టాలని యోచన చేస్తున్నట్లు సమాచారం. పార్లమెంట్లో ఇండియా కూటమికి మెజారిటీ లేకపోయినప్పటికీ ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో పోటీ చేయాలని అనుకుంటూ ఉండడం గమనార్హం. ఫలితంతో సంబంధం లేకుండా బలమైన సందేశాన్ని పంపే ఉద్దేశంతోనే ప్రతిపక్ష పార్టీల కూటమి పోటీ చేయాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది.

## ముదిరిన థాయ్ కంబోడియా సరిహద్దు వివాదం..

● వివాదానికి కేంద్రంగా "ప్రీహ్ విహార్"అనే శివాలయం

● ఘర్షణల్లో 16 మంది మృతి..



కంబోడియా : థాయిలాండ్, కంబోడియాల మధ్య ఘర్షణ తీవ్రమవుతోంది. ఈ రెండు దేశాల మధ్య సరిహద్దు వివాదం ముదిరింది. ఇరు దేశాలు కూడా రాకెట్లు, యుద్ధ విమానాలో దాడులు చేసుకుంటున్నాయి. రెండు దేశాల మధ్య "ప్రీహ్ విహార్"అనే 1000 ఏళ్ల నాటి హిందూ ధర్మానికి చెందిన శివాలయం ఘర్షణలకు కేంద్రంగా ఉంది. దీని కోసం రెండు దేశాలు గత కొన్నేళ్లుగా ఘర్షణకు దిగుతున్నాయి. తాజాగా జరుగుతున్న ఘర్షణల్లో థాయ్ సైనికుడితో పాటు 16 మంది మరణించారు. రెండు దేశాలు పరస్పరం రాయబారుల్ని బహిష్కరించుకున్నాయి. ప్రధాన దేశాలు ఈ రెండు దేశాలు కాల్పుల విరమణను పాటించి, చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని సూచిస్తున్నాయి. శుక్రవారం, ఐక్యరాజ్యసమితి ఈ సంక్షోభంపై అత్యవసర సమావేశాన్ని నిర్వహించనుంది.రెండు దేశాల మధ్య ఘర్షణ పూర్తిస్థాయి యుద్ధంగా మారే అవకాశం ఉందని ప్రపంచ దేశాలు ఆందోళన చెందుతున్నాయి. ఇది యుద్ధంగా మారవచ్చని థాయిలాండ్ తాత్కాలిక ప్రధాని ఫుమ్తామ్ వెచాయాచాయ్ హెచ్చరించారు. కంబోడియా దాడులు చేస్తోంది, థాయిలాండ్ తన భూభాగాన్ని కాపాడుకొంటోందని ఆయన అన్నారు. పాఠశాలు, ఆస్పత్రుల వంటి ప్రాంతాలను టార్గెట్ చేస్తూ, కంబోడియా రష్యన్ మేడ్ 21 రాకెట్ వ్యవస్థలను ఉపయోగించిందని థాయిలాండ్ ఆరోపించింది. కంబోడియా దాడులకు ప్రతీకారంగా థాయిలాండ్ దాడుల్ని ప్రారంభించింది. సరిహద్దుల్లో ఒక కంబోడియన్ పౌరుడు మరణించగా, మరో ఐదుగురు గాయపడినట్లు ఆ దేశం ప్రకటించింది.

## రిటైర్మెంట్ తర్వాత ప్రభుత్వ పదవులు తీసుకోను

### భారత ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్



ముంబై: పదవీ విరమణ చేసిన తర్వాత ఎలాంటి ప్రభుత్వ పదవులను అంగీకరించేది లేదని భారత ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్ చెప్పారు. మహారాష్ట్రలోని అమ్రావతి జిల్లాలో తన స్వగ్రామమైన దారాపూర్లో శుక్రవారం జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, పదవీ విరమణ తర్వాత ప్రభుత్వ పదవులకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్టు చెప్పారు. రిటైర్మెంట్ తర్వాత చేతినిండా సమయం దొరుకుతుందని, ఎక్కువ సమయం దారాపూర్, అమ్రావతి, నాగపూర్లలో గడుపుతానని చెప్పారు.

**నవంబర్లో రిటైర్మెంట్**

భారతదేశ 52వ సీజేఐగా ఉన్న గవాయ్ ఈ ఏడాది నవంబర్ 23న పదవీ విరమణ చేయనున్నారు. మహారాష్ట్రలోని అమ్రావతి జిల్లాలో 1960 నవంబర్ 24న ఆయన జన్మించారు. బౌద్ధ మతం నుంచి సీజేఐ అయిన తొలి వ్యక్తి కూడా ఆయనే కావడం విశేషం. మాజీ సీజేఐ సంజీవ్ ఖన్నా రిటైర్మెంట్ తర్వాత గవాయ్ సీజేఐ బాధ్యతలు చేపట్టారు. 2005లో ముంబై హైకోర్టు పెర్మనెంట్ జడ్జి అయిన గవాయ్.. 2019 మేలో సుప్రీంకోర్టు జడ్జిగా పదోన్నతి పొందారు. జమ్మూకశ్మీర్కు స్వయం ప్రతిపత్తిని రద్దు చేస్తూ 2023 డిసెంబర్లో కీలక తీర్పునిచ్చిన ఐదుగురు సభ్యుల ధర్మాసనంలో గవాయ్ కూడా ఒకరు.



# దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్

● ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ చేపడతాం ● ఎన్నికల సంఘం సంచలన నిర్ణయం

న్యూఢిల్లీ : కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించడానికి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) నిర్వహించడం చాలా ముఖ్యమని పేర్కొంది. ఓటర్ల జాబితాల సమగ్రతను కాపాడటానికి దేశవ్యాప్తంగా ఎస్ఐర్ను ప్రారంభించాలని నిర్ణయించింది. దేశంలోని అన్ని ప్రాంతాల్లో కూడా ఎస్ఐఆర్ ప్రక్రియ కోసం షెడ్యూల్ ను నిర్ణీత సమయంలో జారీ చేస్తామని వెల్లడించింది. ఈ మేరకు విడుదల చేసిన ఉత్తర్వుల్లో పేర్కొంది.

**ఈసీ ఉత్తర్వుల్లో ఏముందంటే?**

భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 324, ప్రజాప్రాతినిధ్య చట్టం 1950 ప్రకారం పార్లమెంటు, రాష్ట్ర శాసనసభలకు ఓటర్ల జాబితా తయారీ, ఎన్నికల నిర్వహణ, పర్యవేక్షణ, నియంత్రణ, దిశానిర్దేశం చేసే అధికారం ఈసీకి ఉంది. స్వేచ్ఛగా, న్యాయంగా ఎన్నికలు నిర్వహించడానికి ఎస్ఐఆర్ నిర్వహించడం చాలా ముఖ్యం.ఎన్నికల యంత్రాంగం, ఓటర్ల జాబితాల తయారీకి సంబంధించిన విధానం అనేవి ప్రజాప్రాతినిధ్య చట్టం 1950, ప్రజాప్రాతినిధ్య చట్టం 1960 ప్రకారం జరుగుతాయి.గతంలో 1952-56, 1957, 1961, 1965, 1966, 1983-84, 1987-89, 1992, 1993, 1995, 2002, 2003 2004లో ఈసీ ఎస్ఐఆర్ ను చేపట్టింది. దేశంలోని కొన్ని ప్రాంతాల్లో ఓటర్ల జాబితాలను కొత్తగా తయారు చేయడం కోసం ఎస్ఐర్ ను చేపట్టింది.

బిహార్ లో చివరిగా ఎస్ఐఆర్ను 2003లో ఈసీ నిర్వహించింది.అర్హులెవరర్ని ఓటరు జాబితా నుంచి తొలగించం. అర్హులైన పౌరులందరిని ఓటర్ల జాబితాలో చేర్చాం.రాజ్యాంగంలోని ఆర్టికల్ 326 ప్రకారం భారత పౌరుడిగా ఉండి, అర్హత తేదీ నాటికి 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు లేని ప్రతి వ్యక్తి ఓటరు జాబితాలో నమోదు చేసుకోవడానికి అర్హులు గత 20ఏళ్లలో ఓటర్ల జాబితాలో పెద్ద చేర్పులు, తొలగింపులు జరిగాయి.

దీని కారణంగా ఓటర్ల జాబితాలో గణనీయమైన మార్పు జరిగింది. వేగవంతమైన పట్టణీకరణ, జనాభా తరచుగా ఒక ప్రదేశం నుంచి మరొక చోటుక వలస వెళ్లడం వల్ల ఈ మార్పులు జరిగాయి. కొంతమంది ఓటర్లు ఒక చోట ఓటు హక్కును నమోదు చేసుకుని, మరొక చోటుకు వెళ్లిపోతారు. కానీ అసలు నివాస స్థలంల ఉన్న దగ్గరే వారి ఓట్లు ఉంటాయి. అందుకే ప్రతి వ్యక్తిని ఓటరుగా నమోదు చేసుకునే ముందు ధ్రువీకరించడానికి ఎస్ఐఆర్ అవసరం.రాజ్యాంగంలోని ఆర్టికల్ 326 ప్రకారం ఒక వ్యక్తి తన పేరును ఓటర్ల జాబితాలో నమోదు చేసుకోవాలంటే అతడు/ఆమె భారతీయ పౌరుడిగా ఉండాలి.

ప్రజాప్రాతినిధ్య చట్టం 1950లోని సెక్షన్ 21 సహా ఇతర నిబంధనల ప్రకారం ఎస్ఐఆర్ను నిర్దేశించే అధికారం ఈసీకి ఉంది.ఓటర్ల జాబితా సమగ్రతను కాపాడటానికి దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ ను ప్రారంభించాలని ఈసీ నిర్ణయించింది. అయితే ఈ ఏడాది చివర్లో బిహార్ శాసనసభ ఎన్నికలు జరగనున్నందున అక్కడి తొలుత ఎస్ఐఆర్ చేపట్టాలని ఈసీ నిర్ణయం తీసుకుంది.

దేశంలోని మిగిలిన ప్రాంతాలలో ఎస్ఐఆర్ కోసం షెడ్యూల్ ను సకాలంలో జారీ చేస్తాం.బిహార్లో చివరి ఎస్ఐఆర్ 2003లో చేపట్టాం. 01-01-2003 అర్హత తేదీని అప్పట్లో నిర్ణయించాం.2003 ఓటర్ల జాబితాలో పేరు నమోదు కాని ఏ వ్యక్తి అయినా అర్హత గల పత్రాలను సమర్పించాలి. అప్పుడు వారు ఓటర్ లిస్ట్ లో చేరుతారు.

ఎస్ఐఆర్పై బిహార్లో రచ్చ కాగా, బీజేపీ, దాని మిత్రపక్షాలకు లబ్ధి చేకూరే విధంగా బిహార్లో ఎస్ఐఆర్ను చేపడుతున్నారని ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. ఈ క్రమంలో విపక్షాల ఆరోపణలను ఎన్నికల సంఘం ఇటీవల ఖండించింది. సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్పై కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేసింది. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను సమర్థించుకుది. ఈసీ తన రాజ్యాంగ బాధ్యతలను స్పష్టం చేసింది.

నకిలీ ఓటర్లను జాబితా నుంచి తొలగించడమే ఎస్ఆఆర్ను చేపట్టామని, దీని వల్ల ఓటర్లకు ఎలాంటి నష్టం ఉండబోదని తెలిపింది. ప్రస్తుతం బిహార్ను ఎస్ఐఆర్ కుదిపేస్తోంది.

GEETHANJALI COLLEGE OF PHARMACY
Cheeryal (V), Keesara (M), Medchal Dist. - 501 301
Approved by PCI and Affiliated by JNTUH
ACCREDITED BY NBA & NAAC with A+
Estt : 2007
Phone : 9959390412

ADMISSION NOTIFICATION FOR B.PHARM & PHARM-D UNDER 'B' CATEGORY SEATS FOR THE A.Y.2025-26

| Branch | B. Pharmact | Pharm.D |
|---|---|---|
| B. Category 'B' Seats | 30 | 09 |

Application forms and other details can be downloaded from college web site. The candidates can be submitted their applications through online/ offline with Registration fee Rs.1000/- along with all certificates (Xerox). Last date for submitting the applications on or before 07-08-2025. Admissions will be made strictly as per guidelines of TSCHE.

- Secretary



# నేడు బిజెపి అలయ్ బలయ్

● పద్మశ్రీ మందకృష్ణ మాదిగకు ఘన సత్కారం ● బీసీ ఎస్సీ ఎస్టీల సమ్మేళనం ● విజయవంతం చేయాలి ● బిజెపి నాయకులు మాధవరం కాంతారావు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: వర్గీకరణకు కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు, బడుగు బలహీన వర్గాల పక్షాన నిలబడిన నాయకుడు, మనందరి ప్రియతమ నాయకుడు మందకృష్ణ మాదిగ చేసిన, చేస్తున్న సేవలు గుర్తించి భారత ప్రభుత్వం ఆయనకి పద్మశ్రీ అవార్డు అందించిన శుభ సందర్భంగా అలయ్ బలయ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బిజెపి నాయకులు మాధవరం కాంతారావు తెలిపారు. శనివారం, ఉదయం 10 గంటలకు, ఓల్డ్ బోయినపల్లి మల్లారెడ్డి గార్డెన్స్ నందు మాధవరం కాంతారావు మిత్ర మండలి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సన్మానం (అలయ్-బలయ్) కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు, ఈ సందర్భంగా సభాస్థలాన్ని ఆయన పరిశీలించారు, అనంతరం కమిటీ సభ్యులతో పలు కీలక అంశాలపై చర్చించారు, ఇక ఈ అలయ్ భలయ్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి, ప్రత్యేక అతిథిగా మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ హాజరవుతున్నారని అదేవిధంగా రాష్ట్రంలోని వివిధ కుల సంఘాల ప్రతినిధులు సైతం హాజరవుతున్నారని తెలిపారు, ఆహ్లాదకరమైన వాతావరణంలో తెలంగాణ సాంస్కృతి ఉట్టిపడే కార్యక్రమాలు అలయ్ బలయ్ లో ఉంటాయనీ.. కులం, మతం, రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా మాధవరం కాంతారావు మిత్ర మండలి విజ్ఞప్తి చేసింది.

# సీఎం రేవంత్ ఒక అపరిచితుడు

● సినిమాలో రాము, రెమోలా ప్రవర్తన ● ఈ శతాబ్దపు అతిపెద్ద మోసం తెలంగాణ కాంగ్రెస్ మేనిఫెస్టో

● ప్రభుత్వాన్ని నడిపే వారికే.. ఆదాయం తెచ్చే దమ్ము ఉంటుంది ● రేవంత్ అరాచకాల నుంచి తెలంగాణను రక్షించేది కేసీఆర్ ఒక్కరే

● మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు



తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 3 ప్రకారమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఎంతో ముందు చూపుతో అంబేద్కర్ గారు పెట్టిన ఆ ఆర్టికల్ కారణంగానే తెలంగాణ కల సాకారమైందని తెలిపారు. బోధించు, సమీకరించు, పోరాడు, అన్న బాబాసాహెబ్ బాటలోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం కేసీఆర్ ఉద్యమించారని పేర్కొన్నారు. కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని లింగంపేటలో నిర్వహించిన ఆత్మగౌరవ గర్జన సభలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. లక్షలాది మందిని సమీకరించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అవసరాన్ని వాళ్లకు బోధించి, ఎత్తిన జెండా దించకుండా 14 ఏళ్ల పాటు కేసీఆర్ కొట్లాడితే బాబాసాహెబ్ రాసిన రాజ్యాంగం ఆధారంగా తెలంగాణ వచ్చిందని కేటీఆర్ తెలిపారు. ఆ మహనీయున్ని గౌరవించుకోవడానికి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా 125 అడుగుల విగ్రహాన్ని హైదరాబాద్ నడిబొడ్డున ప్రతిష్టించుకున్నామని. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సమున్నతంగా గౌరవించుకున్నామని తెలిపారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేరును సెక్రటేరియట్ కు పెట్టిన ఒకే ఒక ముఖ్యమంత్రి భారతదేశంలో కేసీఆర్ ఒక్కరే అని కొనియాడారు. అంబేద్కర్ను అంత గొప్పగా గౌరవించుకున్న ముఖ్యమంత్రి దేశంలో ఇంకెవరూ లేరని అన్నారు. దళితుల జీవితాల్లో అద్భుతమైన మార్పు తీసుకురావాలన్న లక్ష్యంతో లక్షలాది దళితులకు మేలు చేయాలన్న సంకల్పంతో దళిత బంధు పథకాన్ని కేసీఆర్ తీసుకొచ్చారని కేటీఆర్ తెలిపారు. దళిత బంధు పేరుమీద కేసీఆర్ రూ.10 లక్షల మాత్రమే ఇస్తున్నారని.. తాము అధికారంలోకి వస్తే రూ.12 లక్షలు ఇస్తామని చేవెళ్లలో ఏఐసీసీ ప్రెసిడెంట్ మల్లికార్జున ఖర్గే సమక్షంలో ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ను రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్కలు ప్రకటించారని గుర్తుచేశారు. అన్ని ప్రభుత్వ పనుల్లో 26% శాతం ఎస్సీ, ఎస్టీలకు ఇస్తామన్నారని.. దళిత, గిరిజనులు ఇండ్లు నిర్మించుకుంటే ఆరు లక్షలు ఇస్తామని ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ లో చెప్పారు. కానీ అధికారంలోకి వచ్చాక ఆరు పైసలు కూడా ఇవ్వని సిగ్గులేని ప్రభుత్వం రేవంత్ రెడ్డిది అని విమర్శించారు. ఈ శతాబ్దపు అతిపెద్ద మోసం తెలంగాణ కాంగ్రెస్ మేనిఫెస్టో అని కేటీఆర్ విమర్శించారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేతిలో అన్ని వర్గాల ప్రజలు దారుణంగా మోసపోయారని అన్నారు. రెండుసార్లు రైతుబంధును ఎగ్గొట్టిన రేవంత్ రెడ్డి, స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నాయన్న కారణంగా మొన్న రైతుబంధు వేశాడని అన్నారు. అరకొరగా రైతుబంధు వేసి సంబరాలు చేసుకోమంటున్న దిక్కుమాలిన ప్రభుత్వం ఇది అని విమర్శించారు. కేసీఆర్ రైతులకు రూ.10,000 ఇస్తే తాము రూ.15000 ఇస్తామన్నారని.. ముసలి వాళ్లకు ఇస్తున్న 2 వేల పెన్షన్ ను రూ.4000 చేస్తామన్నారని గుర్తుచేశారు. కేసీఆర్ ఇంట్లో ఒకరికి మాత్రమే పెన్షన్ ఇస్తున్నాడు తాము అధికారంలోకి వస్తే ఇద్దరికీ ఇస్తామన్నారన్నారు. అత్తకు 4,000, కోడలు 20,000 ఇస్తామన్నారు. కాని అధికారంలో వచ్చాక ఈ హామీల్లో ఒక్కదాన్ని కూడా అమలుచేయడం లేదని విమర్శించారు. రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్నారు.. 50 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేయాల్సి ఉంటే దాన్ని చివరకు రూ.12 వేల కోట్లకు కుదించి అది కూడా సగమే చేశారని అన్నారు. ఆడబిడ్డలకు తులం బంగారం, నెలకు 2,500 రూపాయలు ఇవ్వడం లేదు. వడ్లకు బోనస్ ఇస్తామని అన్ని బోగస్ మాటలు చెప్పారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి అపరిచితుడు సినిమాలో రాము, రెమో లాగా ప్రవర్తిస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. రేవంత్ ప్రభుత్వ అరాచకాలు, దారుణాల నుంచి తెలంగాణ ప్రజలను రక్షించేది ఒక్క కేసీఆర్ నాయకత్వమే అని తెలిపారు. కేసీఆర్, కేటీఆర్ ఇద్దరి ఉద్యోగాలు ఊడగొడితే మొదటి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు. కానీ ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని విమర్శించారు.. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో పూర్తన నియామకాలకు సిగ్గు లేకుండా ఆఫర్ లెటర్లు ఇస్తూ తామే ఇచ్చామని రేవంత్ రెడ్డి చెప్పుకుంటున్నాడు. మంది పిల్లల్ని నా పిల్లలని చెప్పుకుంటున్నారని మండిపడ్డారు.

కేసీఆర్ అప్పులపాలు చేశారని కాంగ్రెస్ వాళ్లు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని కేటీఆర్ అన్నారు. కరోనా లాంటి కష్టకాలంలో కూడా కేసీఆర్ గారు ఆపకుండా రైతుబంధు, కేసీఆర్ కిట్లు, పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, గురుకులాల్లో సన్న బియ్యం పెట్టారని గుర్తుచేశారు. ప్రభుత్వాన్ని నడిపే దమ్ము ఉన్నవారికే ఆదాయాన్ని తెచ్చే సత్తా ఉంటుంది. సంపద పెంచి పేదలకు పంచే తెలివి ఉంటుందని అన్నారు. రాహుల్ గాంధీ ఖాతాలో మాత్రమే టకీ టకీమని డబ్బులు పడుతున్నాయని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ఓటే తూటా. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటి బీఆర్ఎస్ ను గెలిపించుకుంటేనే అహంకారంతో విర్రవీగుతున్న రేవంత్ రెడ్డి, ఆయన తొత్తులుగా వ్యవహరిస్తున్న అధికారులకు బుద్ధి వస్తుందని అన్నారు.

**తెలంగాణను బాగుచేసుకోవాలంటే కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవ్వాల్సిందే**

గురుకులాల్లో పిల్లలకు విషం పెడుతున్నారని.. రేవంత్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఇప్పటికే వంద మంది పిల్లలు బలి అయ్యారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. వేములవాడకు వచ్చిన రేవంత్ రెడ్డి తిన్న భోజనం ఖరీదు ఒక ప్లేటుకు లక్ష 35 వేల రూపాయలు. అందాల పోటీల్లో ఒక్క ప్లేట్ భోజనానికి లక్ష రూపాయలు ఖర్చు చేసిన ప్రభుత్వానికి కనీసం వంద రూపాయలతో గురుకులాల పిల్లలకు మంచి భోజనం పెట్టాలన్న సోయి లేదని మండిపడ్డారు. కేసీఆర్ నాయకత్వంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో తెలంగాణ గురుకులాలు ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అద్భుతంగా పనిచేశాయని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో తెర్లు అయిన తెలంగాణలో మళ్లీ బాగు చేసుకోవాలంటే కేసీఆర్ మళ్ళీ ముఖ్యమంత్రి కావాల్సిందే అని వ్యాఖ్యానించారు

## కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన పేరుతో

# బిసిలను తగ్గించే ప్రయత్నం చేస్తుంది

## కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కులగలను పేరుతో బీసీలను తగ్గించే ప్రయత్నం చేస్తుందని కేంద్రమంత్రి జి కిషన్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం ఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామన్న కాంగ్రెస్ హామీతో బీసీలను మోసం చేయాలని చూస్తోంది. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ముస్లింలకు బీసీ-ఈ పేరుతో 4 శాతం రిజర్వేషన్లు కల్పించారు. రిజర్వేషన్లు రాజ్యాంగవిరుద్ధమని, ఇలాంటి రిజర్వేషన్లు చెల్లవని హైకోర్టు రెండుసార్లు తీర్పునిచ్చింది. అయినా సుప్రీం కోర్టుకు వెళ్లి మరీ స్టే తెచ్చుకుని అమలు చేస్తున్నారు. ఇప్పుడు ముస్లింలకు 4 నుంచి 10 శాతానికి పెంచి.. బీసీలకు అన్యాయం జరిగేలా కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తోంది. కులగణన పేరుతో బీసీ జనాభాను భారీగా తగ్గించే ప్రయత్నం చేసింది. 56 శాతం బీసీలని చెబుతూ వారిలో ముస్లింలను 10 శాతం చూపించింది. నిజమైన బీసీలు 46 శాతం మాత్రమే ఉన్నారని చెబుతూ.. బీసీలను మోసం చేసే ప్రయత్నం చేస్తోంది. స్థానిక సంస్థల్లో ఇస్తామన్న 42 శాతం రిజర్వేషన్లు ఎవరికి లబ్ధి చేకూర్చేలా నిర్ణయాలు తీసుకుంటోందో కాంగ్రెస్ పార్టీ సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. గతంలో చేతి వృత్తులపై ఆధారపడి పనిచేసే కులాలకు మాత్రమే రిజర్వేషన్లు అందించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారు తీసుకొచ్చిన 10 శాతం ఈబీసీ రిజర్వేషన్లలో కూడా ముస్లిం వర్గాలు కూడా లబ్ధి పొందే అవకాశం ఉంది. మళ్లీ బీసీ రిజర్వేషన్లతో కలిపి ముస్లింలకు రాజ్యాంగ విరుద్ధంగా 10 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీలు ప్రయత్నాలు చేస్తున్నారు. గతంలో జీహెచ్ఎంసీ ఎన్నికల్లో 34 శాతం బీసీ రిజర్వేషన్ల పేరిట కుట్ర పన్నిన విషయం తెలిసిందే. 150 మున్సిపల్ డివిజన్లు ఉంటే 50 సీట్లు బీసీలకు రిజర్వ్ చేశారు. ఆ 50 బీసీ సీట్లలో బీసీయేతరులైన మజ్లిస్ పార్టీకి చెందిన వారే గెలిచారు. ఇప్పుడు 42 శాతం బీసీ రిజర్వేషన్ల పేరిట మళ్లీ ముస్లింలకే లబ్ధి చేకూర్చేలా ప్రయత్నాలు జరుగుతున్నాయి. బీసీలను ఏదో ఉద్ధరించామన్నట్టు ఢిల్లీలో రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ భుజాలు చరుచుకుంటున్నారు. 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఇస్తామని చెబుతున్నప్పటికీ.. అందులో 10 శాతం ముస్లింలకు పోగా గతంలో బీసీలకు ఉన్న 34 శాతం రిజర్వేషన్లను 32 శాతానికి తగ్గిస్తున్నారు. అసదుద్దీన్ ఒవైసీ పార్టీకి లబ్ధి చేకూర్చడమే తప్ప బీసీలకు ఒనగూరే ప్రయోజనమే లేదు. వేల కోట్లకు పడగలెత్తిన ఒవైసీ లాంటి వ్యక్తులతో మధ్యతరగతి బీసీ పేద కులాల నాయకులు ఎన్నికల్లో పోటీపడి గెలిచే అవకాశం ఉందా? ఎన్నో ఏళ్లు పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ ఏనాడూ బీసీ జనగణనకు సంబంధించి అంగీకరించలేదు. పార్లమెంటులో చర్చ చేయాలని అడిగినా బీసీల గోడు వినిపించుకున్న పాపాన పోలేదు. మీలా బీసీలకు అన్యాయం చేసేలా తూతూమంత్రపు సర్వేలు చేయబోం. మేం చేసే కుల గణన రాజ్యాంగ బద్ధం చేసి, భవిష్యత్తులో బీసీలకు న్యాయం చేస్తాం. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఒక్క బీసీ వ్యక్తిని కూడా సీఎంను చేయలేదు. ఒక్క బీసీ వ్యక్తి కూడా కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ప్రధానిని చేసిన పాపాన పోలేదు. కేంద్ర మంత్రి వర్గంలో అనేక మంది బీసీలను బీజేపీ నియమించింది. బీసీ కమిషన్ కు రాజ్యాంగ హోదా ఇచ్చింది బీజేపీనే. అత్యధిక మంది ఎంపీలు బీసీ, ఎస్సీ, ఎస్టీల నుంచే గెలిపించుకున్నాం. కన్వర్టెడ్ బీసీ అంటూ ప్రధాని నరేంద్ర మోదీ గారిని రేవంత్ రెడ్డి హేళన చేస్తున్నారు. మిడిమిడి జ్ఞానంతో ముఖ్య మంత్రి స్థానంలో ఉండి ఇష్టమొచ్చినట్టుగా మాట్లాడుతున్నారు. 1972లో లంబాడీలను ఎస్టీ జాబితాలో చేర్చారు. అంటే వారు కూడా కన్వర్టెడ్ ఎస్టీలా అని ప్రశ్నించారు.




# బనకచెర్లను వెంటనే నిలిపివేయాలి

● పోలవరం నుంచి ఉభయగోదావరి జిల్లాలకు నీటిని తరలింపుకి ఏపీ కుట్ర

● బనకచర్ల వల్ల తెలంగాణకు ఏం నష్టము ఇక్కడ ప్రజల అవగాహన పెంచుకోవాలి ● ఫోటోలు ఎన్ని ముందు రైట్స్ పోతాయి దౌర్జన్యం ● మన గేట్లు ఓపెన్ చేసి నీళ్లు ఎపికి తరలించుకుపోతారు ● బనకచర్ల ఎజెండాను మీటింగ్లో పెట్టడమే ఒక మోసం కళ్ళు కప్పి కుట్ర ఉంది ● సామాజిక విశ్లేషకులు వి. ప్రకాష్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణను ఎడారి చేసే బనకచర్ల ప్రాజెక్టును ఎట్టిపరిస్థితుల్లో అడ్డుకోవాలని రౌండ్ టేబుల్ సమావేశం తీర్మాణం చేసింది. సిగ్నల్ మీడియా ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో బనకచర్ల ప్రాజెక్ట్ - రాజకీయాలు- కుట్ర అనే అంశంపై చర్చించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేంద్రానికి రాసిన లేఖనే ప్రభుత్వ అధికారిక విధానం కావాలని.. బనకచర్లపై జరిగే సమావేశాలకు తెలంగాణ ప్రభుత్వం బహిష్కరించాలని తీర్మానం చేశారు. కేంద్ర ప్రభుత్వం వివక్షను చూపకుండా రెండు రాష్ట్రాలకు సమదృష్టిలో చూడాలని తీర్మానం చేశారు. బనకచర్ల విషయంలో ఏపి సీఎం చంద్రబాబు కుట్రలను తిప్పికొట్టాలని , తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ అస్తిత్వంతో వ్యవహరించాలి. యేడాది పొడువున నాగార్జున సాగర్, శ్రీశైలంలో నిండా నీళ్ళు ఉండే విధంగా బనకచర్లకు ప్రత్యామ్నాయంగా ఇంజనీర్లు చూపిన ప్రాజెక్టును పరిశీలించాలి. తెలంగాణ రిటైర్డ్ ఇంజనీర్లను కలువుకొని ఆల్ పార్టీ మీటింగ్ నిర్వహించాలని రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానించింది. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ కల్పించాలని తీర్మాణం చేశారు. సామాజిక రాజకీయ విశ్లేషకులు వి. ప్రకాష్ మాట్లాడుతూ బనక చర్ల నిర్మాణ మూలంగా పోలవరం మరో పోతిరెడ్డిపాడుల తయారవుతుందనీ,పోలవరం నుంచి ఉభయగోదావరి జిల్లాలకు నీటిని తరలింపు కి ఏపీ కుట్ర జరుగుతుందన్నారు. బనకచర్ల వల్ల తెలంగాణకు ఏం నష్టము ఇక్కడ ప్రజల అవగాహన పెంచుకోవాలన్నారు.

ఫోటోలు ఎన్ని ముందు రైట్స్ పోతాయి దౌర్జన్యంగా మన గేట్లు ఓపెన్ చేసి నీళ్లు ఎపికి తరలించకపోతారు. బంగజర్ల ఎజెండాను మీటింగ్ లో పెట్టడమే ఒక మోసం కళ్ళు కప్పి కుట్ర ఇందులో రేవంత్ రెడ్డి మోసం కూడా ఉందన్నారు. రిటర్న్ ఇంజనీర్ల ఫోరం నాయకుడు దొంతుల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కాంటాక్ట్ లో కోసమే బంగిచర్ల ప్రాజెక్టు ఏపీ ప్రభుత్వం నిర్మిస్తున్నది పనగచర్ల ప్రాజెక్టును తెలంగాణ ప్రభుత్వం ఎట్టి పరిస్థితిలో ఒప్పుకోవద్దు అవసరమైతే సుప్రీంకోర్టుకు వెళ్ళిన ఆపాల్సిందేనన్నారు. రిటైర్డ్ ఇంజనీర్ శ్రీధర్ దేశ్పాండే మాట్లాడుతూ ఈ రాష్ట్రం హక్కు నీళ్ళు వాడుకుంటే గోదావరిలో మిగులు జలాలు ఎక్కడి నుంచి వస్తాయనీ, బనకచెర్ల సమావేశాలను ప్రభుత్వం బహిష్కరించాలన్నారు. రిటైర్డ్ ఇంజనీర్ సత్తిరెడ్డి తెలంగాణలోని అన్ని ప్రాజెక్టులకు వాటర్ అలికేషన్ జరిగిన తర్వాత బంగారు కట్టుకుంటే ఎవరికి అభ్యంతరం లేదన్నారు.కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు ఏపీకి సమన్యాయం చేయాలన్నారు. జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ రాజ్యాంగం మీద ప్రమాణం చేసి పదవుల్లో ఉన్న కేంద్ర ప్రభుత్వ పెద్దలు పక్షపాత వైఖరితో ఉండకూడదన్నారు. ఇండియాలో చంద్రబాబు నాయుడు భాగస్వామ్ కాబట్టి ఏపీకి లబ్ధి చేకూర్చే విధంగా వ్యవహరించవద్దన్నారు. సాగునీటి రంగ నిపుణులు నైనాల గోవర్ధన్ మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు రిపేర్ చేసి వృథా, ఏపీ మేధావులే వ్యతిరేకిస్తున్న బంగారు ప్రభుత్వం కచ్చితంగా వ్యతిరేకించాల్సిందేనన్నారు. కేంద్రం ఏపీతో రాజు పడి తెలంగాణకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. ప్రముఖ జర్నలిస్ట్, విశ్లేషకులు పృథ్విరాజ్ యాదవ్ మాట్లాడుతూ ఏపీ ముఖ్యమంత్రి అంత నీటి దొంగలే.. రెండుగళ్ల సిద్ధాంతాన్ని ఎవరు నమోవాల్సిన అవసరం లేదు తెలంగాణ ప్రజలు రాజకీయ నాయకులతో జాగ్రత్తగా ఉండాలన్నారు. బంగజర్ల ప్రాజెక్టు కడితే తెలంగాణలో మరో ఉద్యమం తప్పదన్నారు. ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మాట్లాడుతూ బనకచర్ల ప్రాజెక్టును తెలంగాణ ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకోదన్నారు.అనవసరంగా ప్రభుత్వంపై బురద వేయొద్దు అని అన్నారు. ఆల్ పార్టీ మీటింగ్ పెట్టేందుకు ప్రభుత్వం సిద్ధం అని ప్రకటించారు. తెలంగాణ ప్రజలు వ్యతిరేకిస్తున్న బంగారు చెల్లెలు తెలంగాణ ప్రభుత్వం ఎందుకు అంగీకరిస్తుందన్నారు. బనగచర్ల పేరుతో పార్టీలు రాజకీయం చేయడం కరెక్ట్ కాదని స్పష్టం చేశారు కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు రాజకీయ విశ్లేషకులు తెలంగాణ విఠల్, బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఐవిఎఫ్ దినోత్సవం సందర్భంగా ఫర్టీ9లో ఏఐ ఆధారిత మేల్ ఫెర్టిలిటీ టెస్టింగ్ ప్రారంభం

## నటి లయ, ఫెర్టీ9 సేవ పొందిన దంపతులతో కలిసి తొలి సాంకేతిక మైలురాయిని ఆవిష్కరించారు




తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ప్రపంచ ఐవిఎఫ్ దినోత్సవం రోజున ఫర్టీ 9 ఫెర్టిలిటీ కొత్త అడుగు వేసింది. మగవారి వీర్యకణాలను ఏఐ టెక్నాలజీ ద్వారా పరీక్షించేందుకు లెన్స్హుక్ 12 ప్రో సాంకేతికతను అందుబాటులోకి తీసుకొచ్చినట్టు సికింద్రాబాద్ లో జరిగిన కార్యక్రమంలో వెల్లడించింది. ప్రస్తుతం సంస్థ ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల్లో అత్యుత్తమ ఐవిఎఫ్ సెంటర్ గా కొనసాగుతోంది. ఈ క్రమంలో ఆరోగ్య సేవలో ఏఐ టెక్నాలజీని తీసుకురావడం ద్వారా సంస్థ మరింత సమర్థవంతంగా సేవలను అందించాలని నిర్ణయించింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ సినీనటి లయ అతిథిగా వచ్చారు. అలాగే ఫర్టీ 9 సేవల ద్వారా సంతాన సాఫల్యం పొందిన తల్లిదండ్రులు కూడా ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. తల్లిదండ్రులుగా మారిన తమ కల గురించి, సక్సెస్ స్టోరీలను పంచుకున్నారు.

సికింద్రాబాద్ కార్యక్రమంలో టు గెదర్ఇన్ ఐవిఎఫ్ క్యాంపెయిన్ పేరుతో కేక్ కటింగ్ నిర్వహించారు. ప్రస్తుతం భారతదేశంలో ఫర్టిలిటీ రేట్ 1.9 కిందికి పడిపోయింది. వాస్తవానికి ఇది రీప్లేస్మెంట్ లెవెల్ 2.1 కంటే తక్కువ కావడం ఆందోళనలో పెంచుతుంది. ఫర్టిలిటీ ఏపీలో 1.7 తెలంగాణలో 1.8 కిందికి రావడం ఆందోళన కలిగిస్తోంది. ఈ క్రమంలో మగవారిలో ఇంఫెర్టిలిటీ సమస్యల పరిష్కారం కీలకంగా మారింది. డిఎన్ఏ ఫ్రాగ్మెంటేషన్ సమస్యలు ఎక్కువగా ఉండడం మిస్ క్యారేజ్ రేట్లు పెంచుతోందని ఫర్టీ 9 ఫెర్టిలిటీ సంస్థ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ జ్యోతి సి బుడి చెప్పారు. అయితే ప్రస్తుతం సంస్థ తీసుకొచ్చిన ఏఐ టెక్నాలజీ ద్వారా నిమిషాల వ్యవధిలో వేల సంఖ్యలో వీర్యకణాలను పరిశీలించి డీఎన్ఏ లోపాలను గుర్తించవచ్చని తెలుస్తోంది. ఇది సమస్యకు సరైన చికిత్స అందించేందుకు తోడ్పడుతుందని, అలాగే మగవారిలో వీర్యకణాల నాణ్యతను పెంచేందుకు తద్వారా సంతాన సమస్యలను పరిష్కరించవచ్చని డాక్టర్ జ్యోతి చెప్పారు. మగవారిలో సంతానానికి వీర్యకణాల నాణ్యత తక్కువగా ఉండటమే ప్రధాన కారణాల్లో ఒకటి. ప్రస్తుతం ఉన్న వైద్య పరీక్షల ద్వారా వీర్యకణాల డిఎన్ఏ లో లోపాలను గుర్తించడం కొంత కష్టతరంగా మారింది. టెస్టింగ్ సమయంలో మైక్రోస్కోప్ కింద ఆరోగ్యవంతంగా కనిపించే వీర్యకణాల్లో కూడా లోపాలు ఉండే అవకాశం ఉంది. ఈ సమస్యలు సంతాన సాఫల్యానికి అడ్డంకులుగా నిలుస్తున్నాయి. ప్రస్తుతం ఉన్న టెస్టింగ్ విధానాలు కొన్నిసార్లు టెస్టింగ్ సిబ్బంది చేసే తప్పుల వల్ల ఫలితాలను తారుమారు చేస్తున్నాయి.

ప్రస్తుతం ఉన్న టెస్టింగ్ విధానాల్లో జరుగుతున్న పొరపాట్లను సమర్థవంతంగా అరికట్టేందుకు ఫర్టీ 9 ఏఐ టెక్నాలజీని అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇది కేవలం 6 నిమిషాల్లోనే ఒక్కో శాంపిల్ నుంచి 3 వేల వీర్యకణాలను పరీక్షించే సామర్థ్యం కలిగి ఉంది. వీర్యకణాల సంఖ్య మోటాలిటీ డిఎన్ఏ సమస్యలు వంటి వాటిని ఏకకాలంలో ఏఐ గుర్తిస్తుంది. దీని ద్వారా వైద్యులు ఆరోగ్యకరమైన వీర్యకణాలను ఐవిఎఫ్ చికిత్స కోసం ఉపయోగించడం సులభంగా మారుతుంది. ప్రస్తుతం సంతాన సాఫల్య సమస్యలతో వస్తున్న వారిలో దాదాపు 50 శాతం కేసుల్లో మగవారిలోనే సమస్యలను గుర్తిస్తున్నారు వైద్యులు. అయితే 95% కేసుల్లో మహిళలే కన్సల్టేషన్ కోసం వస్తున్నారని ఫర్టీ 9 ఫెర్టిలిటీ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సీఈవో వినేష్ గదియా చెప్పారు. అందుకే తాము ఏఐ ఆధారిత సెమన్ అనలైజర్ తీసుకొచ్చి ఖచ్చితమైన డేటాను ఉపయోగించి చికిత్స అందిస్తున్నట్టు చెప్పారు. ఇలాంటి నూతన సాంకేతికత అనవసరమైన అడ్డంకులను తొలగిస్తూ దంపతుల్లో వైద్య విధానాలపై నమ్మకాన్ని పెంచుతుందని అన్నారు. టుగెదర్ఇన్ఐవిఎఫ్ క్యాంపైన్ కింద సంస్థ దంపతులకు అసెస్మెంట్ ప్యాకేజ్ కేవలం 599 రూపాయలకే అందిస్తోంది. సంతాన సాఫల్యం స్పెషలిస్ట్ తో కన్సల్టేషన్, అల్ట్రా సౌండ్, ఏ ఎమ్ హెచ్ టెస్ట్, సెమెన్ అనాలసిస్ ఇందులో అందించబడతాయని ఫర్టీ 9 ప్రకటించింది. వెంటనే చికిత్స ప్రారంభించాలను కుంటున్న దంపతులకు ఐయూఐ చికిత్స కోసం 50 శాతం తగ్గింపు, ఐవిఎఫ్ చికిత్సపై 25% తగ్గింపు జూలై 31 వరకు అందుబాటులో ఉంటుందని సంస్థ వెల్లడించింది. దీంతో ఫెర్టిలిటీ రంగంలో సరికొత్త అధ్యాయానికి ఫర్టీ 9 నాంది పలికింది. ఏఐ టెక్నాలజీ తో కచ్చితత్వం ద్వారా చికిత్సలను అందుబాటులోకి తీసుకొచ్చింది.



# చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించండి

● మరమగ్గాల (పవర్ లూమ్) కార్మికుల త్రిఫ్ట్ ఫండ్, ఆరోగ్య భీమా ● వర్కు- టూ - ఓనర్ ' వంటి పథకాలు పారదర్శకంగా అందించాలి ● సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాసిన అఖిల భారత పద్మశాలి సంఘం రాజకీయ విభాగం అధ్యక్షులు బొల్ల శివశంకర్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రాష్ట్రంలో చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించి ప్రభుత్వం అందించే పథకాలను పారదర్శకంగా అందించాలని అఖిలభారత పద్మశాలి సంఘం రాజకీయ విభాగం అధ్యక్షులు బొల్లా శివశంకర్ సీఎం రేవంత్ రెడ్డిని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన ముఖ్యమంత్రికి లేఖ రాశారు. మరమగ్గాల (పవర్ లూమ్) కార్మికుల త్రిఫ్ట్ ఫండ్, ఆరోగ్య బీమా, 'వర్కర్-టు-ఓనర్' వంటి సంక్షేమ పథకాల అమలును పారదర్శకంగా, సమర్థవంతంగా సమస్యల పరిష్కారం కోసం విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలో మరమగ్గాల కార్మికులు అనేక ఆర్థిక, సామాజిక సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యలు వారి జీవనోపాధిని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. ఈ సందర్భంగా, కార్మికులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను మీ దృష్టికి తీసుకొస్తూ వాటి పరిష్కారం కోసం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. చేనేత కార్మికులు ఎఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు తక్కువ కూలీ రేట్లు మరియు ఉపాధి కొరత,.చాలా ప్రాంతాల్లో మరమగ్గాల యజమానులు కూలీ రేట్లను పెంచడానికి రోజువారీ జీవన ఖర్చులను నిరాకరిస్తున్నారు. దీనివల్ల కార్మికులు తమ భరించలేకపోతున్నారు. కార్మికుల ఆర్థిక ఇబ్బందులను తగ్గించడానికి వడ్డీ రహిత రుణాలు ఆర్థిక సహాయం అందించాలి. నేతన్నకు భరోసా 'నేతన్నకు బీమా వంటి పదకాలు మంచి ఉద్దేశంతో ప్రారంభమైనప్పటికీ, అవి కార్మికుల సమస్యలను పూర్తిగా పరిష్కరించలేకపోతున్నాయి. మరమగ్గాల కార్మికులు తెలంగాణ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో ముఖ్యమైన భాగం, మరియు వారి సంక్షేమం రాష్ట్ర అభివృద్ధికి కీలకం. మీరు ఈ సమస్యలను పరిగణనలోకి తీసుకొని, తక్షణ చర్యలు తీసుకుంటారని ఆశిస్తూ మరమగ్గాల కార్మికుల తరఫున విజ్ఞప్తి చేస్తున్నట్లు పేర్కొన్నారు. సిరిసిల్లలో 100 కోట్లకు పైగా విలువైన పాలిస్టర్ వస్త్రాలు నిల్వలో ఉండడం వల్ల కార్మికులకు పని లేకుండా పోతోంది.ఉపాధి లేకపోవడం, ఆర్థిక ఇబ్బందుల వల్ల చాలా మంది కార్మికులు ఇతర రాష్ట్రాలకు వలస వెళ్తున్నారు లేదా నిర్మాణ కార్మికులుగా మారుతున్నారు.తీవ్రమైన ఆర్థిక సమస్యల కారణంగా కొందరు కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడుతున్న దురదృష్టకర సంఘటనలు కూడా జరుగుతున్నాయి.విజ్ఞప్తి: మరమగ్గాల కార్మికుల సమస్యలను పరిష్కరించడానికి ఈ కింది చర్యలను తీసుకోవాలని కూలీ రేట్లను సమీక్షించి, వాటిని పెంచడానికి చర్యలు తీసుకోవాలి మరియు ప్రభుత్వ ఆర్డర్లను సకాలంలో అందించడం ద్వారా ఉపాధి అవకాశాలను పెంపొందించాలి. త్రిఫ్ట్ ఫండ్, ఆరోగ్య బీమా, 'వర్కర్-టు-ఓనర్' వంటి సంక్షేమ పథకాల అమలును పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలి. మర మగ్గ ఉత్పత్తుల మార్కెటింగ్ కోసం సహకార సంఘాలను బలోపేతం చేయడం, అమ్ముడుపోని సరుకును కొనుగోలు చేయడానికి ప్రభుత్వం ముందుకు రావాలి.బడ్జెట్లో మరమగ్గాల పరిశ్రమకు తగిన నిధులు కేటాయించి, కొత్త టెక్స్టైల్ పార్కులను ఏర్పాటు చేయడం ద్వారా ఉపాధి అవకాశాలను సృష్టించాలి. ప్రభుత్వ ఆర్డర్లు లేకపోవడం లేదా అలస్యం కావడం వల్ల సిరిసిల్ల వంటి ప్రాంతాల్లో టైల్ పార్కులు మూతపడి వేలాది మంది కార్మికులు ఉపాధి కోల్పోతున్నారు.బతుకమ్మ చీరల ఆర్డర్లకు సంబందించిన బిల్లులు సకాలంలో చెల్లించకపోవడం వల్ల కార్మికులకు వేతనాలు ఆలస్యమవుతున్నాయి.త్రిఫ్ట్ ఫండ్ పథకం కింద 100 చెల్లిస్తే లబ్ధి పొంది అవకాశం అందరికీ అందుబాటులో లేదు. ఈ పథకం అమలులో స్పష్టత లేకపోవడం ఆలస్యం జరగడం వంటి సమస్యలు ఉన్నాయి. ఆరోగ్య బీమా పథకాలు అమలులో లోపాలు ఉండడం వల్ల కార్మికులు వృత్తి సంబంధిత అనారోగ్యాల (కీళ్ల నొప్పులు, దృష్టి లోపాలు, పోషకాహార లోపం) నుండి రక్షణ పొందలేకపోతున్నారు.గతంలో చేనేత, మరమగ్గాల కోసం 1300 కోట్లు కేటా యించగా, ప్రస్తుత బడ్జెట్ లో కటాయింపులు 371 కోట్లకు తగ్గడం పరిశ్రమ అభివృద్ధికి ఆటంకం కలిగిస్తోంది.'వర్కర్-టు-ఓనర్' పథకం సరిగ్గా అమలు కాకపోవడం దానికి తగిన నిధులు కేటాయించకపోవడం కార్మికులలో అసంతృప్తిని కలిగిస్తోందని లేఖలో పేర్కొన్నారు.

# చిత్రపురి అక్రమాలు నిగ్గు తేల్చాలి

● కమిటీలో ఉన్న వారిని తొలగించాలి ● బాధితులకు న్యాయం చేయాలి : చిత్రపురి సాధన సమితి అధ్యక్షులు డాక్టర్ కస్తూరి శ్రీనివాస్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: చిత్రపురి అక్రమాలను నిగ్గు తేల్చి కమిటీలో ఉన్న వారిని చట్టపరంగా శిక్షించాలని చిత్రపురి సాధన సమితి అధ్యక్షులు డాక్టర్ కస్తూరి శ్రీనివాస్ అన్నారు. చిత్రపురి కాలనీలో సినీ రంగంలో పనిచేసిన కవులు కళాకారులు ఇతర రంగాల్లో కొనసాగుతున్న వారికి వచ్చిన ఇళ్ళను అన్యాయంగా రిజిస్ట్రేషన్లు చేయకపోవడంపై శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో శని రంగాన్ని చెందిన ప్రొడ్యూసర్ ప్రధాని రామకృష్ణ గౌడ్, అశోక్ కుమార్ కె ఎస్ రామారావు మద్దినేని రమేష్ బాబు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు డాక్టర్ కస్తూరి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణా ఉన్నత న్యాయస్థానం ఆదేశాలు ఇచ్చారు. అయినా కూడా అధికారులు ఉత్తర్వులను ధిక్కరించి ఈ అక్రమ కమిటి ని కొనసాగుతూ వచ్చారు. ఫలితం మరిన్ని కోట్ల రూపాయల కుంభకోణానికి అవకాశం ఇచ్చారనీ తెలిపారు. ఎవరికి ఇల్లు అల్లాట్ మెంట్ చేస్తే, వారికే ఇల్లు రిజిస్ట్రేషన్ చేయమని ఆర్డర్స్ ఇస్తే, దానిని కూడా ధిక్కరించి 336 అక్రమ రిజిస్ట్రేషన్ ల ద్వారా ధ్రువీకరించారు కూడా, కో-ఆపరేటివ్ యాక్ట్ సెక్షన్ 34 పరిధిలోకి వచ్చారని కూడా హెచ్చరించింది (అంటే కమిటి ని సూపర్ సీడ్ చేసేయవచ్చును ఈ చట్టం ద్వారా). అప్పటికే అల్లాట్ మెంట్ ఉన్న సభ్యులకు తెలియకుండా, చట్టాలకు విరుద్ధంగా వీళ్లే అల్లాట్ మెంట్ చేయటం, వీళ్లే రిజిస్ట్రేషన్ లు చేయటం లాంటి దారుణమైన విధానాలు అవలంభించారు. 336 యూనిట్లు చూపించి సుమారు 672 మంది సభ్యులు దగ్గర ఒక్కొక్క యూనిట్ కి ఇద్దరి దగ్గర అడ్వాన్సులు వసూలు చేసి, ఇందులో కొందరికి మాత్సం రిజిస్ట్రేషన్ చేసి మరికొందరికి ఫిజికల్-పొజిషన్ ఇచ్చారు, మెంబర్ల మధ్యన లేని డిస్ప్యూటీ ని క్రియేట్ చేసి, వారిని కోర్టులు చుట్టూ అర్బిటరేషన్ /కో-ఆపరేటివ్ ట్రిబ్యునల్ చుట్టూ తిప్పుతూ, ప్రస్తుత సొసైటీ గవర్నింగ్ బాడీ ఇప్పటికి అధికారుల అండదండలతో పవర్ లో కొనసాగుతుంది. మంత్రివ తుమ్మల నాగేశ్వరరావు ని కలిసినప్పుడు ప్రస్తుత కమిటీ ని రద్దు చేసి ఒక స్పెషల్ ఆఫీసర్ నియమిస్తే సరిపోతుంది కదా, ఒకే, చేస్తాను అని హామీ ఇచ్చి కూడా విస్మరించారు. ఇక్కడ ప్రిన్సిపల్ సెక్రట రఘునందన్ రావు కీలక పాత్ర పోషించి అడ్డుపడ్డారు అని తెలిసింది. చిత్రపురి కమిటీ నిర్వహించే జనరల్ బాడీ మీటింగ్స్ కి విలువ ఉందా!!?? ఆయా జనరల్ బాడీ మీటింగ్ లలో అక్రమంగా పదవులలో కొనసాగుతున్న కమిటీ తీసుకొనే అక్రమ నిర్ణయాలకు విలువ ఉందా అని ప్రశ్నించారు.

పైగా ఫిల్మ్ ఛాంబర్/ ప్రొడ్యూసర్ కౌన్సిల్ లో చిత్రపురి ఫ్రైడ్ ఇష్యూస్ మీద ప్రెస్-మీట్ పెడతామంటే పర్మిషన్ ఇవ్వని ఛాంబర్ సెక్రటరీ కె. దామోదర్ ప్రసాద్, అక్రమ, అవినీతి కమిటీ కి మాత్సం పర్మిషన్ ఇవ్వటం... చిత్రపురి అక్రమార్కులతో ప్రస్తుత ఫిల్మ్ ఛాంబర్ కమిటీ కి ఉన్న అవినాభవ సంభందాలు ఏంటో కూడా నిగ్గు దెల్చాల్సిన సమయం ఆసన్నమైందని తెలిపారు. ప్రస్తుత కమిటీ వారికి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ కమిటీ వారు ఏ మాత్రం ఖాతర్ చేయరు. అధికారులు కూడా చర్యలు తీసుకోలేదన్నారు. ఉన్నత న్యాయస్థానం మరొక సారి ఆర్డర్స్ జారీ చేస్తూ ప్రస్తుత కమిటీ కూడా మొత్తం చట్టాలను దిక్కరించిందని, కో-ఆప్ యాక్ట్ సెక్షన్ 34 ప్రకారం నాలుగు వారాలలో చర్యలు తీసుకోమని అధికారులకు ఆర్డర్స్ ఇచ్చినా పట్టించుకొనే దిక్కు లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టో లోని

హామీ ఇచ్చి, అదే కమిటీ ని కోర్ట్ ఆదేశాలకు విరుద్ధంగా కొనసాగిస్తూ ఈ ప్రభుత్వం కూడా ఆక్కమార్కులకు మద్దతుగా నిలబడటం హాస్యాస్పదం, ప్రభుత్వం మారిందే తప్ప విధానాలు ఒకటి అనేది మాకు స్పష్టం అయ్యిందన్నారు.

# 'టైగర్ హిల్స్'పై

# వీర సింహాల గర్జన

## త్యాగానికి ధైర్యానికి ప్రతీక కార్గిల్ విజయ్ దివస్



**మన దేశాన్ని శత్రు కబంధ హస్తాల నుంచి కాపాడుకున్న శౌర్య చరిత్ర. అందుకే దేశ చరిత్రలో జూలై 26 ఎంతో ప్రాముఖ్యత కలిగిన రోజు. మన సైన్యం సాధించిన విజయానికి గుర్తుగా అమరులైన వీర సైనికులు చేసిన వీరోచిత త్యాగాలను స్మరించుకుంటూ భారత సైనికుల ధైర్యసాహసాలకు నివాళిగా ప్రతీ ఏడాది జూలై 26న కార్గిల్ విజయ్ దివస్ను యావత్ దేశ ప్రజలూ జరుపుకుంటారు.**

హిమశిఖరాలపై మ్రోగిన భారత సింహగర్జన అది! ద్రోహంతో దూసుకొచ్చిన పాక్ శత్రువుల ఆటకట్టించి భారత సైన్యం ధర్మ యుద్ధం చేసి సాధించిన అద్భుత విజయానికి ఇది ప్రతీక. ఎముకలు కొరికే చలిని లెక్కచేయకుండా శత్రువు గుండెల్లో సింహస్వప్నమై నిలిచి పాకిస్థాన్ సైన్యం ఆక్రమించిన పర్వత శిఖరాలను తిరిగి స్వాధీనం చేసుకున్న రోజు. కేవలం మన భూభాగాన్ని తిరిగి గెలుచుకోవడమే కాకుండా దేశ ఆత్మగౌరవాన్ని, సార్వభౌమత్వాన్ని ఎండ, వాన, మంచు గాలులను లెక్కచేయకుండా తమ కుటుంబాలను సైతం పక్కన పెట్టి, కేవలం దేశ రక్షణనే తమ భుజస్కంధాలపై మోస్తున్న వీరులే మన భారత సైనికులు. వీరు భరతమాత ముద్దు బిడ్డలు. అలాంటి ఎంతో మంది వీరులు 1999లో జరిగిన కార్గిల్ యుద్ధంలో తమ పోరాట పటిమను ప్రదర్శిస్తూ ప్రాణాలను పణంగా పెట్టి, నీచాతి నీచమైన పాకిస్థాన్ను వెంటాడి తరిమి కొట్టి, మన దేశ పతాకాన్ని రెపరెపలాడించిన చారిత్రక దినం జూలై 26.

**ఆపరేషన్ విజయ్ మిలిటరీ విజయం:**
1999 అక్టోబర్, మే మాసాల్లో లడక్ ప్రాంత కార్గిల్ జిల్లా సరిహద్దుల్లో పాకిస్థానీ సైనికులు వాస్తవాదీన రేఖను 130 – 200 చ కి మీ మేర దాటి భారత భూభాగంలోకి ప్రవేశించి, పర్వత శిఖరాలను, వ్యూహాత్మక మిలిటరీ స్థావరాలను ఆక్రమించారు. ఈ ఆక్రమణలతో కశ్మీర్, లడక్ల మధ్య సంబంధాలను అడ్డుకోవాలనే కుట్రలను పన్నింది పాపాల పాకిస్థాన్. 03 మే 1999 రోజున గొర్ల కాపరుల ద్వారా అసలు పాకిస్థాన్ దురాలో చనలను పసిగట్టిన భారత సైనికులు, పరిస్థితుల తీవ్రతలను గమనిం చి ఉన్నతాధికారులకు చేరవేయడం జరిగింది. పరిస్థితులను లోతుగా అన్వేషించిన భారత రక్షణ శాఖ, కేంద్ర ప్రభుత్వం "ఆపరేషన్ విజయ్" పేరుతో రెండు లక్షల సైనిక బలగాలతో కార్గిల్ పరిరక్షణ దిశగా యుద్ధం ప్రకటించింది. యుద్ధానికి అనువైన ఎత్తైన భూభాగాలను ఆక్రమించిన పాక్ సైన్యం, చొరబాటుదారులదే పై చేయిగా ప్రారంభంపైన భీకర యుద్ధం రెండు నెలలు, 3 వారాలు, 2 రోజులు కొనసాగింది. ఈ పోరులో పాకిస్థాన్ ఆక్రమించిన భారత భూభాగాలను తిరిగి చేజిక్కించుకొని, 26 జూలై 1999 రోజున భారత్ విజయాన్ని ప్రకటిస్తూ, "టైగర్ హిల్స్"పై జాతీయ పతాకాన్ని ఎగురవేసి అధికారికంగా యుద్ధం ముగిసినట్లు, పాక్ సైన్యం తలవంచి తోక ముడిచినట్లు ప్రకటించింది.



**"యే దిల్ మాంగే మోర్"**
**కెప్టెన్ విక్రమ్ బాత్రా**
కార్గిల్ యుద్ధంలో భారతదేశం తన ధైర్య సైనికుల్లో ఒకరైన కెప్టెన్ విక్రమ్ బాత్రాను కోల్పోయింది. ఈయన మరణానంతరం దేశ అత్యున్నత శౌర్య పురస్కారమైన పరమ వీరచక్రను బహూకరించారు. యుద్ధసమయంలో తన ధైర్యసాహసాలు, సాహసోపేతమైన చర్యలకు జాతీయ హీరో అయ్యాడు. అతను ఉపయోగించిన ప్రసిద్ధ పదాలు "యే దిల్ మాంగే మోర్" ఐకానిక్గా మారాయి.

**కార్గిల్ యుద్ధంలో భారీ ప్రాణనష్టాలు:**
ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో పర్వత శిఖరాల పై భాగాన దొంగచాటుగా చేరిన పాక్ సైనికులతో పర్వతాలు ఎక్కుతూ, పాక్ కాల్పులను తప్పించుకుంటూ, భారత సైన్యం చూపిన యుద్ధ నీతి రేపటి మిలటరీ చరిత్రకు పాఠ్యాంశం అవుతుందనడంలో అతిశయోక్తి లేదు. ఈ యుద్ధంలో రెండు వైపుల సైనికులు ప్రాణాలను కోల్పోవలసి వచ్చింది. "ఆపరేషన్ సఫేద్ సాగర్" పేరుతో ముందుకు సాగిన కార్గిల్ పోరులో భారత పక్షాన 527 మంది ప్రాణత్యాగం చేయడంతో పాటు 1,363 మంది సైనికులు గాయపడ్డారు. పాకిస్థాన్ పక్షాన 1,200 సైనికులు–చొరబాటుదారులు మరణించగా, 1,000కి పైగా గాయపడ్డారు. నిత్యం చొరబాట్లనా ప్రోత్సహిం చడం, ఉగ్రవాదులకు శిక్షణలు ఇవ్వడంతో పాటు ఆధునిక ఆయుధాలను అందించడం చేస్తున్న పాకిస్థాన్కు గతంతోనే 1947, 1965, 1971 ఇండోపాక్ యుద్ధాల్లోను ఓటమి పరాభవాలు చవి చూపింది. కార్గిల్ యుద్ధంలో భారత వీర అమర జవాన్ 'కెప్టెన్ విక్రమ్ బాత్రా'ను "కార్గిల్ హీరో"గా, హెలికాప్టర్ పైలెట్ 'ఫ్లైట్ లెఫ్టినెంట్ గుంజన్ సక్సేనా'ను "కార్గిల్ గర్ల్"గా వారి వీరత్వాన్ని ప్రస్తుతిస్తున్నది.

**కార్గిల్ విజయ్ దివస్ ప్రాముఖ్యత:**
ప్రాణాలను త్యాగం చేసిన సైనికుల శౌర్యానికి, త్యాగానికి గౌరవించే రోజిది. ఈ రోజున వీర మరణం పొందిన సైనికులకు దేశ ప్రజలు నివాళులర్పిస్తారు. యుద్ధవీరులను సత్కరించి, దేశానికి వారు చేసిన సేవలను గుర్తుచేసుకుంటారు. సైనికులకు కృతజ్ఞతలు తెలియజేస్తారు. న్యూఢిల్లీలో ఇండియా గేట్ వద్ద ఉన్న అమర్ జవాన్ జ్యోతి వద్ద అమరవీరులకు దేశ ప్రధాని నివాళులర్పిస్తారు.

**త్రివిధ దళాల పాత్ర:**
ఇండియన్ ఆర్మీ భారీ ఫిరంగిదళాలు, వైమానిక శక్తితో పాటు ప్రధాన పదాతిదళ కార్యకలాపాలను నిర్వహించింది. భారతీయ సైన్యానికి చెందిన శతఘ్ని దళం ప్రాణాంతకమైన, ఖచ్చితమైన మందుగుండు సామాగ్రితో శత్రు దళాలపై భారీ ప్రభావం చూపడమే యుద్ధ కార్యకలాపాలను సత్వరంగా ముగించడానికి కీలక కారణమైంది. వారి చేసిన అత్యున్నత త్యాగానికి కార్గిల్ సెక్టార్లోని ద్రాస్ వద్ద పాయింట్ 5140కు గన్ హిల్ అని నామకరణం చేయడం జరిగింది. భారత వైమానిక దళం "ఆపరేషన్ సఫెద్ సాగర్" పేరుతో యుద్ధంలో చిరస్థాయి శౌర్య పరాక్రమాలతో వీరోచితంగా పోరాడింది. 16,000 అడుగుల ఎత్తులో పోరాటాన్ని కొనసాగించింది. దాదాపు 5000 స్ట్రైక్ మిషన్స్, 350 గూఢ చారి మిషన్స్, సుమారు 800 ఎస్కార్ట్ ఫ్లైట్లు చేపట్టింది. ఆర్మీకు మద్దతుగా వైమానిక దాడులను, శత్రు స్థావరాలను లక్ష్యంగా చేసుకొని నేలమట్టం చేయడంలో ఎయిర్ ఫోర్స్ కీలక పాత్ర పోషించి తమ వైమానిక శక్తిని ఉపయోగించి విజయం సాధించింది. భారత నౌకాదళం ఆపరేషన్ తల్వార్ పేరుతో రంగంలోకి దిగింది. ముఖ్యంగా తూర్పు నౌకాదళం వ్యూహాత్మక పాత్ర పోషించింది. అరేబి యా సముద్ర మార్గాలను సమర్థవంతంగా నిరోధించడానికి పశ్చిమ నౌకాదళంతో కలిసి పనిచేసింది.

**కార్గిల్ యుద్ధం ప్రత్యేకతలు**
కొన్ని యుద్ధభూములు 18,000 అడుగుల ఎత్తున ఉన్నాయి. శత్రు స్థానాలను కాల్చడానికి భారతదేశం బోఫోర్స్ హొవిట్జర్లను ఉపయోగించింది. ఘర్షణ సమయంలో ఇజ్రాయెల్ అందించిన మానవరహిత వైమానిక వాహనాలను ఉపయోగించారు. టీవీ ఛానెల్లలో ప్రత్యక్ష ప్రసారం చేయబడిన మొట్టమొదటి యుద్ధం ఇది.

**వీరుల త్యాగమే మనకు స్ఫూర్తి:**
కార్గిల్ యుద్ధంలో ఎందరో వీర జవాన్లు తమ పరమ పవిత్ర ప్రాణాలను మాతృభూమి కోసం అర్పించారు. కెప్టెన్ విక్రమ్ బాత్రా శత్రువును చీల్చి చెండాడారు. లెఫ్టినెంట్ మనోజ్ కుమార్ పాండే "నేను చనిపోయేలోపు మరణాన్ని కూడా చంపేస్తాను" అని శపథం చేశారు. రైఫిల్మ్యాన్ సంజయ్ కుమార్, గ్రెనేడియర్ యోగేంద్ర సింగ్ యాదవ్ వంటి అసంఖ్యాక వీరులు తమ రుధిరాన్ని తర్పణం చేసి దేశం కోసం ఒంటి నిండా తూటాలు మోసి కనుమూశారు. ద్రోహులను మట్టి కరిపించి మువ్వన్నెల పతాకాన్ని కార్గిల్ శిఖరాలపై రెపరెపలాడించిన ఆ వీరుల త్యాగం చిరస్మరణీయం! వారి త్యాగాలు కేవలం అమరుల కథలు కావు. అవి మన జాతి ఆత్మకు నిత్య దీపికలు. మన యువతకు కర్తవ్య మార్గదర్శకాలు! వారి ఒక్కో రక్తపు బొట్టులో భారతదేశ ఔన్నత్యం, ప్రతీ త్యాగంలో భారతమాత ఆశీర్వాదం నిక్షిప్తమై ఉన్నాయి. వారి త్యాగాన్ని స్మరిస్తూ, ఈ దేశ పౌరులుగా మన కర్తవ్యాన్ని గుర్తుచేసుకుందాం. దేశభక్తితో మనసు నింపుకుందాం. త్యాగ నిరతిని అలవర్చుకుందాం! ప్రతి భారతీయుడి గుండెలోనూ కార్గిల్ వీరుల త్యాగం ఒక నిత్య స్ఫూర్తిగా నిలవాలి. కార్గిల్ యుద్ధంలో ప్రాణాలు అర్పించిన వీర జవాన్ల కుటుంబాలకు బాసటగా నిలుద్దాం. కార్గిల్ విజయంలో భాగస్వాములైన జవాన్లను హృదయపూర్వకంగా అక్కున చేర్చుకొని సన్మానించుకుందాం. కార్గిల్ యుద్ధ చరిత్రను నేటి యువతకు వివరిస్తూ, వారిలో భారత్ పట్ల ప్రేమను రగిలిద్దాం. జై జవాన్, జై కిసాన్, జై విద్వాన్, జై అనుసంధాన్, భారత్ మాతా కీ జై అంటూ దిక్కులు పిక్కటిల్లేలా నినాదాలు వినిపిద్దాం.



జనక మోహన రావు దుంగ / కెప్టెన్ డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

## కార్గిల్ పర్వత మంచు శిఖరాల్లో ..:



కార్గిల్ యుద్ధ విజయంలో భారత ఆర్మీతో పాటు ఇండియన్ ఏయిర్ ఫోర్స్ కూడా చేయి అందించడంతో పాకిస్థాన్ సైన్యం తలవంచక తప్పలేదు. భారత సైన్యం చూపిన ధైర్యసాహసాలు, అంకితభావం, ప్రాణాలను సహితం లెక్కించక ముందడుగు వేసిన జవాన్ల త్యాగాలను గుర్తు చేసుకుంటూ, అమర జవాన్లకు నివాళులు అర్పిస్తూ ప్రతి ఏట 26 జూలై రోజున దేశ భక్తి ఉప్పొంగే "కార్గిల్ విజయ్ దివస్"ను ప్రతి భారత పౌరుడు అత్యంత అభిమానం, దేశం పట్ల ప్రేమతో ఘనంగా నిర్వహించుకోవడం సర్వసాధారణం అయ్యింది. కార్గిల్ విజయ్ దివస్ రోజున ఢిల్లీలోకి ఇండియా గేట్ వద్ద అమర జవాన్ జ్యోతి వద్ద పుష్పగుచ్ఛాలు సమర్పించడంతో పాటు దేశవ్యాప్తంగా పలు కార్యక్రమాలను నిర్వహించడం పరిపాటి అయ్యింది. శ్రీనగర్కు 205 కిమీ దూరంలో ఉన్న కార్గిల్లో రక్తం గడ్డకట్టకు పోయే అతిశీతల -45 డిగ్రీ సెల్సియస్ ఉష్ణోగ్రతల నడుమ భారత సైన్యం చేసిన యుద్ధం అనన్యసామాన్యం, అనితరసాధ్యం అని చరిత్ర రుజువు చేస్తున్నది.

## ఆపరేషన్ విజయ్ - యుద్ధం వెనుక కథ



1971 ఇండో–పాకిస్థాన్ యుద్ధం తర్వాత మొదటిసారిగా రెండు దేశాలు నేరుగా సైనిక ఘర్షణకు దిగిన యుద్ధంగా ఇది నిలిచింది. 1998లో ఇరుదేశాలు అణు పరీక్షలు నిర్వహించాయి. భారత్ – పాకిస్థాన్ మధ్య కుదిరిన లాహోర్ ఒప్పందాన్ని ఉల్లంఘించి కాశ్మీర్ను ఆక్రమించుకోవాలనే కుట్రతో పాకిస్థాన్ సైన్యం ' ఆపరేషన్ బదర్ ' పేరుతో ఉగ్రవాదులను భారత సరిహద్దుల్లోకి పంపించింది.
హిమాలయాలలోని ఎత్తైన కార్గిల్ శిఖరాలపై పాక్ చొరబాటుదారులు రహస్యంగా పాగా వేశారు. ఆ ద్రోహపు కుట్ర మన దేశానికి పెను ముప్పుగా మారింది. 1999 మే 3న జమ్మూ, కాశ్మీర్లోని లడఖ్ ప్రాంతంలోని బాల్టిస్తాన్ జిల్లా కార్గిల్లో పాకిస్థాన్ చొరబాటుదారుల ఉనికిని స్థానిక గొర్రెల కాపరులు తొలుత గుర్తించారు. మన సైన్యం మే5న ఆ ప్రాంతం వెంబడి పెట్రోలింగ్ యూనిట్లను ఏర్పాటు చేసింది. కెప్టెన్ సౌరభ్ కాలియాతో సహా ఐదుగురు భారత పెట్రోలింగ్ సైనికులను పాక్ బలగాలు సజీవంగా బంధించి క్రూరంగా హింసించి చంపాయి. మే 9న పాకిస్థాన్ సైన్యం చేసిన శతఘ్ని దాడిలో కార్గిల్ ఆయుధాగారం ధ్వంసమైంది. మరుసటి రోజు ద్రాస్, ముష్కో, కక్సర్ సెక్టార్లలో చొరబాట్లు జరిగాయి. ఈ విపత్కర పరిస్థితుల్లో ఊహకందని మంచు కొండల్లో, నెత్తురు గడ్డకట్టే మైనస్ డిగ్రీల చలిలో మన వీర సైనికులు భారతమాత రుణం తీర్చుకోవడానికి ముందుకు కదిలారు. పెద్ద ఎత్తున దాడి మొదలుపెట్టారు. ఇరువైపుల నుంచి తీవ్ర స్థాయిలో పోరు కొనసాగింది. మే 26న చొరబాటుదారులపై భారత వాయుసేన దాడులు చేసింది.
జూన్ 5న పట్టుబడిన పాకిస్థాన్ సైనికుల నుండి స్వాధీనం చేసుకున్న పత్రాలను భారత సైన్యం బయటపెట్టి పాకిస్థాన్ జోక్యాన్ని బయటపెట్టింది. బటాలిక్ సెక్టారులో రెండు కీలక స్థావరాలను, ద్రాస్ సెక్టారులోని టోలోలింగ్ను మన సైన్యం స్వాధీనపరచుకుంది. జులై 4న పదకొండు గంటల పాటు సాగిన యుద్ధం తర్వాత భారత సైన్యం టైగర్ హిల్ను, మరుసటి రోజు భారత్ ద్రాస్ను కూడా స్వాధీనం చేసుకుంది. ఆ ప్రచండ పోరాటంలో ప్రతి అంగుళం భూమి కోసం మన సైనికులు రక్తం చిందించారు. వారి ఉక్కు సంకల్పం, అచంచల ధైర్యం ముందు శత్రు సైన్యం నిలవలేకపోయాయి. జూలై 11న పాకిస్థాన్ తోకముడిచి పారిపోయింది. జూలై 14న ఆపరేషన్ విజయ్ విజయవంతమైందని అప్పటి భారత ప్రధాని వాజపాయి ప్రకటించారు. జూలై 26 నాటికి కార్గిల్ యుద్ధం అధికారికంగా ముగిసింది. పాకిస్థాన్ చొరబాటుదారులను పూర్తిగా వెళ్ళగొట్టామని భారత సైన్యం ప్రకటించింది. ఈ యుద్ధం 1999 మే 8న ప్రారంభమై జూలై 26న విజయవంతంగా పూర్తయింది. పాకిస్థాన్ సైన్యం ఆక్రమించిన పర్వత శిఖరాలను స్వాధీనం చేసుకోవడంలో భారత సైనికులు సాధించిన విజయానికి గుర్తుగా ఈ రోజు చరిత్రలో నిలిచిపోయింది. ఈ యుద్ధం 'ఆపరేషన్ విజయ్' పేరుతో జరిగింది.

# టీమిండియా ప్లేయర్ వేద కృష్ణమూర్తి రిటైర్మెంట్



భారత మహిళా క్రికెటర్ వేద కృష్ణమూర్తి 32 ఏళ్ల వయసులోనే అంతర్జాతీయ క్రికెట్లోని అన్ని ఫార్మాట్లకు రిటైర్మెంట్ ప్రకటించింది. రిటైర్మెంట్ నిర్ణయాన్ని వేద ఇవాళ (జులై 25) సోషల్మీడియా వేదికగా పంచుకుంది. రైట్ హ్యాండ్ బ్యాటర్, అకేషనల్ లెగ్ స్పిన్ బౌలర్ అయిన వేద 2011లో టీమిండియా అరంగేట్రం చేసింది. అప్పటి నుంచి తొమ్మిదేళ్ల పాటు భారత జట్టుకు ప్రాతినథ్యం వహించి 48 వన్డేలు, 76 టీ20లు ఆడింది. ఇందులో 10 హాఫ్ సెంచరీల సాయంతో 1704 పరుగులు చేసి 3 వికెట్లు తీసింది. వేద భారత మహిళా జట్టు రన్నరప్గా నిలిచిన 2017 వన్డే వరల్డ్కప్, 2020 టీ20 వరల్డ్కప్ జట్లలో సభ్యురాలిగా ఉంది. కర్ణాటకలోని కడూర్ అనే చిన్న పట్టణం నుంచి వచ్చిన వేద టీమిండియా సాధించిన అనేక విజయాల్లో కీలక సభ్యురాలిగా ఉంది. వేద తన రిటైర్మెంట్ సందేశంలో తనకు సహకరించిన కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, కోచ్లు, మెంటర్లు, సహచర క్రికెటర్లు, కెప్టెన్లకు పేరు పేరున కృతజ్ఞతలు తెలిపింది. అలాగే తనకు అవకాశమిచ్చిన బీసీసీఐ, కర్ణాటక క్రికెట్ బోర్డు, రైల్వేస్ క్రికెట్ బోర్డుకు కూడా ధన్యవాదాలు తెలిపింది. వేద దేశవాలీ క్రికెట్లో కర్ణాటక, రైల్వేస్ జట్లకు నాయకత్వం వహించింది. వేద చివరిగా 2020 టీ20 వరల్డ్కప్ ఫైనల్లో టీమిండియాకు ప్రాతినిథ్యం వహించింది. అంతకు రెండేళ్ల ముందు (ఏప్రిల్, 2018) భారత్ తరఫున తన చివరి వన్డే ఆడింది. వేదకు అత్యంత చురుకైన ఫీల్డర్గా పేరుంది. మహిళల టీ20ల్లో ఆమె సంయుక్తంగా అత్యధిక క్యాచ్లు పట్టుకున్న నాన్ వికెట్కీపర్గా కొనసాగుతుంది. గత కొంతకాలంగా జాతీయ జట్టు అవకాశాలు రాకపోవడంతో వేద వ్యాఖ్యాతగా వ్యవహరిస్తుంది. వేద మహిళల ఐపీఎల్ రెండో సీజన్లో (2024) గుజరాత్ జెయింట్స్ తరఫున ఆడింది. ఆ సీజన్లో చెప్పుకోదగ్గ ప్రదర్శనలు (4 ఇన్నింగ్స్లో కేవలం 22 పరుగులు) చేయకపోవడంతో ఆమెను తదుపరి సీజన్లో ఏ ఫ్రాంచైజీ తీసుకోలేదు. వేద మహిళల బిగ్బాష్ లీగ్లో కూడా ఆడింది. 2017-18 సీజన్లో ఆమె హోబర్ట్ హరికేన్స్కు ప్రాతినిథ్యం వహించింది.

# హెచ్సీఏ జనరల్ సెక్రెటరీ దేవరాజ్ అరెస్ట్..

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్సీఏ) అవకతవకల కేసులో మరో కీలక పరిణామం వెలుగులోకి వచ్చింది. హెచ్సీఏ జనరల్ సెక్రెటరీ దేవరాజ్ను జూలై25 సాయంత్రం సీఐడీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. హెచ్సీఏ స్కాం కేసులో ఏ2గా ఉన్న దేవరాజు.. ఉప్పల్ ఇన్ స్పెక్టర్ సమాచారంతో సీఐడీ నుంచి తప్పించుకున్నాడు. అతడ్ని పట్టుకోవడానికి 36 గంటల పాటు నిర్విరామంగా పని చేసి పూణెలో సీఐడీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. హైదరాబాద్, భద్రాచలం, కాకినాడ, వైజాగ్, తిరుపతి, నెల్లూరు, చెన్నై, కాంచీపూరం, బెంగళూరు, పూణె, యానాం నగరాల్లో తిరిగిన దేవరాజు.. ఇతర రాష్ట్రాల పోలీసుల సమన్వయంతో దేవరాజును సీఐడీ అధికారులు పట్టుకున్నారు. కాగా, హెచ్సీఏపై కేసు నమోదైన తర్వాత దేవరాజు 17 రోజుల్లో 7 రాష్ట్రాలు తిరిగినట్లు గుర్తించారు. ఇక,పలువురు మల్కాజ్గిరి కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. విచారించిన న్యాయస్థానం.. హెచ్సీఏ ట్రెజరర్ శ్రీనివాస్, శ్రీచక్ర క్రికెట్ క్లబ్ ప్రెసిడెంట్ కవిత, శ్రీచక్ర క్రికెట్ క్లబ్ సెక్రటరీ రాజేందర్లకు మాత్రమే బెయిల్ మంజూరు చేస్తున్నట్లు ఆదేశాలు జారీ చేసింది.

అతడ్ని పట్టుకోవడానికి 6 ప్రత్యేక బృందాలు గాలించాయి.అయితే, దేవరాజ్ అరెస్ట్తో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ కేసులో అరెస్టు అయిన వారి సంఖ్య ఇప్పటి వరకు 6కు చేరింది. ఇదిలా ఉంటే.. ఈ కేసులో ముగ్గురు నిందితులకు ఇవాళ బెయిల్ లభించింది. తమకు బెయిల్ మంజూరు చేయాలంటూ హెచ్సీఏ ప్రెసిడెంట్ జగన్ మోహన్ రావు సహా పలువురు మల్కాజ్గిరి కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. విచారించిన న్యాయస్థానం.. హెచ్సీఏ ట్రెజరర్ శ్రీనివాస్, శ్రీచక్ర క్రికెట్ క్లబ్ ప్రెసిడెంట్ కవిత, శ్రీచక్ర క్రికెట్ క్లబ్ సెక్రటరీ రాజేందర్లకు మాత్రమే బెయిల్ మంజూరు చేస్తున్నట్లు ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు జగన్ మోహన్ రావును కస్టడీకి ఇవ్వాలని సీఐడీ దాఖలు చేసిన పిటిషన్ను కోర్టు తిరస్కరించింది.



# దిగ్గజ బాక్సర్ హల్క్ హొగన్ కన్నుమూత



దిగ్గజ రెజ్లర్, డబ్ల్యూడబ్ల్యూఎఫ్ (ప్రస్తుతం డబ్ల్యూడబ్ల్యూఈ) సూపర్ స్టార్ హల్క్ హొగన్ (71) ఇవాళ (జులై 24) ఉదయం కన్నుమూసినట్లు తెలుస్తుంది. అమెరికాలోని ఫ్లోరిడాలో గల తన నివాసంలో హొగన్ తుది శ్వాస విడిచారని సమాచారం. కార్డియాక్ అరెస్ట్ కారణంగా హొగన్ మృతి చెందినట్లు తెలుస్తుంది.1953 ఆగస్ట్ 11న జన్మించిన హొగన్ అసలు పేరు టెర్రి జీనీ బోల్లియా. 80వ దశకంలో హొగన్ డబ్ల్యూడబ్ల్యూఎఫ్ ద్వారా విశేష ప్రజాదరణ పొందారు. హొగన్ డబ్ల్యూడబ్ల్యూఎఫ్ రెజిల్ మానియాలోని తొలి తొమ్మిది ఎడిషన్లలో ఎనిమిది టైటిళ్లు సాధించాడు.హొగన్కు డబ్ల్యూడబ్ల్యూఈ హాల్ ఆఫ్ ఫేమర్లలో కూడా చోటు దక్కింది. 1984లో హొగన్ తన తొలి డబ్ల్యూడబ్ల్యూఎఫ్ ఛాంపియన్షిప్ను కైవసం చేసుకున్నాడు.రజ్లింగ్ కాకుండా సినిమాలు, టీవీ రియాలిటీ షోల్లో కూడా నటించాడు. హొగన్ గడిచిన హొగన్ తన కెరీర్ ఉన్నతిలో ఆండ్రీ ద జెయింట్, మాఛో మ్యాన్ రాండీ సావేజ్, అల్టిమేట్ వారియర్ లాంటి దిగ్గజ రెజర్లతో కుస్తీ పడ్డాడు. హొగన్కు అతని మీసాలు చాలా ప్రత్యేకతనిచ్చాయి.హొగన్ తన కెరీర్ ఉన్నతిలో ఆండ్రీ ద జెయింట్, మాఛో మ్యాన్ రాండీ సావేజ్, అల్టిమేట్ వారియర్ హొగన్ రెజ్లింగ్ కాకుండా సినిమాలు, టీవీ రియాలిటీ షోల్లో కూడా నటించాడు. హొగన్ గడిచిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ తరఫున ప్రచారం చేశాడు. హొగన్కు భారత్లోనూ ఫ్యాన్స్ ఉన్నారు. 80వ దశకంలో పిల్లలకు హొగన్ సుపరిచితుడు.

# రికీ పాంటింగ్ను అధిగమించిన జో రూట్.

.భారత్తో జరుగుతున్న నాలుగో టెస్టులో ఇంగ్లాండ్ స్టార్ బ్యాటర్ జో రూట్ పలు రికార్డులను తన ఖాతాలో వేసుకున్నాడు. టెస్టుల్లో అత్యధిక పరుగుల జాబితాలో రికీ పాంటింగ్ను (13,378)ను అధిగమించాడు. రూట్ 157 మ్యాచ్లు, 286 ఇన్నింగ్స్లో 13,379 పరుగులతో ఉన్నాడు. రూట్ కంటే ముందు సచిన్ తెందుల్కర్ 15,921 పరుగులతో ఈ జాబితాలో మొదటి స్థానంలో ఉన్నాడు. అలాగే ప్రస్తుతం మ్యాచ్ జరుగుతున్న ఓల్డ్ ట్రాఫోర్డ్ మైదానంలో 1,000 పరుగులు పూర్తి చేసిన మొదటి తాజాగా సెంచరీ పూర్తి చేసి టెస్ట్ల్లో అత్యధిక సెంచరీలు చేసిన ఆటగాళ్ల జాబితాలో సంగక్కరతో కలిసి సంయుక్తంగా నాలుగో స్థానంలో. టెస్టుల్లో అత్యధిక పరుగులు చేసినబ్యాటర్లజాబితా ట్రాఫోర్డ్ మైదానంలో 1,000 పరుగులు పూర్తి చేసిన మొదటి బ్యాటర్గానూ రూట్ రికార్డ్ సృష్టించాడు.

**టెస్టుల్లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ల జాబితా**

1. సచిన్ తెందుల్కర్ - 15,291 పరుగులు.. 200 మ్యాచ్లు.. 51 శతకాలు
2. జో రూట్ - 13,379లి పరుగులు.. 157 మ్యాచ్లు.. 38 సెంచరీలు
3. రికీ పాంటింగ్ - 13,378 పరుగులు.. 168 మ్యాచ్లు.. 41 శతకాలు
4. జాక్వెస్ కలిస్ - 13,289 పరుగులు.. 166 మ్యాచ్లు.. 45 శతకాలు
5. రాహుల్ ద్రవిడ్ - 13,288 పరుగులు - 154 మ్యాచ్లు.. 36 శతకాలు

రూట్ అత్యధిక మ్యాచ్లో (64) ఇంగ్లాండ్కు కెప్టెన్గా వ్యవహరించాడు అలాగే ఇంగ్లాండ్కు అత్యధిక మ్యాచుల్లో (27) కెప్టెన్గా విజయాలు అందించాడు ఇంగ్లాండ్ తరఫున టెస్టుల్లో అత్యధిక పరుగులు 13,379లి సాధించాడు నాలుగో వికెట్కు రికార్డు స్థాయి భాగస్వామ్యంలో (454) భాగమయ్యాడు లార్డ్స్లో అత్యధిక పరుగులు (2,166) చేసిన బ్యాటర్గా కొనసాగుతున్నాడు లార్డ్స్లో అత్యధిక టెస్ట్ సెంచరీలు (8) చేసిన బ్యాటర్గానూ రికార్డు సృష్టించాడు టెస్ట్ క్రికెట్లో అత్యధిక క్యాచ్లు పట్టిన (211) రికార్డ్ కూడా జోరూట్ పేరు మీదే ఉంది



# 4వ టెస్ట్లో పట్టు బిగించిన ఇంగ్లాండ్



కికెట్ ప్రపంచంలో ఎప్పుడూ తన సూటి విశ్లేషణలు, కొన్నిసార్లు వివాదాస్పద వ్యాఖ్యలతో వార్తల్లో ఉండే ఇంగ్లాండ్ మాజీ దిగ్గజ క్రికెటర్ కెవిన్ పీటర్సన్, ప్రస్తుతం జరుగుతున్న భారత్-ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్పై తన అభిప్రాయాన్ని వెల్లడించాడు. ముఖ్యంగా మాంచెస్టర్లో జరగనున్న 4వ టెస్టు మ్యాచ్కు ముందు, పీటర్సన్ చేసిన అంచనాలు భారత అభిమానులను కొంత ఆందోళనకు గురిచేస్తున్నాయి. తాజా సమాచారం ప్రకారం, పీటర్సన్ ఈ సిరీస్ను ఇంగ్లాండ్ గెలుస్తుందని అంచనా వేస్తున్నాడు. అతను 3-2 లేదా 3-1 తేడాతో ఇంగ్లాండ్ సిరీస్ను కైవసం చేసుకుంటుందని భావిస్తున్నాడు. ఇంగ్లాండ్ జట్టులో జేమ్స్ ఆండర్సన్, స్టువర్ట్ బ్రాడ్ వంటి సీనియర్ బౌలర్లు లేకపోవడం భారత్కు ఒక అవకాశం అని పీటర్సన్ అంగీకరించాడు. కొత్త తరం భారత బ్యాట్స్మెన్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అతను సూచించాడు. "భారత బ్యాట్స్మెన్లు తోషంగా ఉండాలి" అని వ్యాఖ్యానించాడు. ఇంగ్లాండ్ కొత్త పేస్ అటాక్లో ఉన్న బలహీనతలను ఎత్తిచూపాడు.అయితే, పీటర్సన్ చివరికి ఇంగ్లాండ్ను సిరీస్ విజేతగా నిలబెట్టడానికి గల కారణాలను కూడా వివరించాడు. ఇంగ్లాండ్ జట్టులోని బలమైన బ్యాటింగ్ లైనప్, స్వదేశంలో ఆడుతున్న అనుభవం వారికి అనుకూలమని పేర్కొన్నాడు. "బాజ్బాల్" (దూకుడుగా ఆడే శైలి), భారత పేస్ బౌలింగ్ మధ్య ఇది ఒక "రెండు విభిన్న శైలుల" యుద్ధమని, మ్యాచ్లు చాలా దగ్గరగా ఉంటాయని అతను విశ్లేషించాడు.గతంలో కూడా పీటర్సన్ భారత్-ఇంగ్లాండ్ సిరీస్లపై ఆసక్తికరమైన అంచనాలను వెలువరించాడు. ఉదాహరణకు, గతంలో హైదరాబాద్లో జరిగిన టెస్టులో ఇంగ్లాండ్ విజయం సాధిస్తుందని అతను కచ్చితంగా అంచనా వేశాడు. అది నిజమైంది కూడా. అలాగే, శుభ్మన్ గిల్ ఫామ్ కోల్పోయినప్పుడు కూడా, అతనికి మద్దతుగా నిలిచి, భవిష్యత్తులో గొప్ప ఆటగాడు అవుతాడని చెప్పాడు, అది కూడా తర్వాత నిజమైంది.ప్రస్తుతం సిరీస్ ఎలా ఉందో స్పష్టమైన సమాచారం లేనప్పటికీ, పీటర్సన్ అంచనాలు, ఇంగ్లాండ్ గెలుస్తుందని సూచిస్తున్నాయి. మాంచెస్టర్లో జరిగే 4వ టెస్టు మ్యాచ్ సిరీస్ గమనాన్ని నిర్ణయించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. భారత జట్టు పీటర్సన్ అంచనాలను తారుమారు చేసి సిరీస్ను తమ వశం చేసుకుంటుందో లేదో చూడాలి. ఏదేమైనా, ఈ సిరీస్ చివరి వరకు ఉత్కంఠభరితంగా సాగడం ఖాయం

# సింధుకు ఉన్నతి షాక్



చాంగ్జౌ: చైనా ఓపెన్ ప్రపంచ టూర్ సూపర్ 1000 బ్యాడ్మింటన్ టోర్నీలో భారత యువ షట్లర్, ప్రపంచ 35వ ర్యాంకర్ ఉన్నతి హుడా సంచలనం సృష్టించింది. డబుల్ ఒలింపిక్ పతక విజేత, భారత స్టార్ క్రీడాకారిణి పి.వి.సింధుకు ఉన్నతి షాకిచ్చింది. గురువారం హొరాహొరీగా సాగిన మహిళల సింగిల్స్ ప్రిక్వార్టర్ఫైనల్లో ఉన్నతి 21-16, 19-21, 21-13తో 15వ ర్యాంకర్ సింధును ఓడించింది. 73 నిమిషాల పాటు పోరాడిన 17 ఏళ్ల ఉన్నతి తన కెరీర్లో తొలిసారిగా సూపర్ 1000 టోర్నీలో క్వార్టర్స్లో అడుగుపెట్టింది. అంతర్జాతీయ టోర్నీలో తోటి భారత క్రీడాకారిణి చేతిలో సింధు ఓడటం ఏడేళ్లలో ఇదే మొదటి సారి. 2018 కామన్వెల్త్ క్రీడల ఫైనల్లో సైనా నెహ్వాల్ చేతిలో సింధు పరాజయం చవిచూసింది. 2022లో ఒడిషా మాస్టర్స్, 2023లో అబుదాబి మాస్టర్స్ (సూపర్ 100 టైటిళ్లు) గెలిచిన ఉన్నతి.. క్వార్టర్స్లో రెండు సార్లు ప్రపంచ ఛాంపియన్, మూడో సీడ్ అకానె యమగూచి (జపాన్)తో తలపడనుంది. పురుషుల డబుల్స్లో సాత్విక్ సాయిరాజ్- చిరాగ్శెట్టి జోడీ క్వార్టర్స్లోకి దూసుకెళ్లింది. ప్రిక్వార్టర్స్లో సాత్విక్- చిరాగ్ జోడీ 21-19, 21-19తో లియో రోలీ- బాగాస్ మౌలానా (ఇండోనేసియా) జంటపై విజయం సాధించింది. క్వార్టర్స్లో ఆంగ్ యూ సిన్- తియో యీ (మలేసియా) జంటతో సాత్విక్- చిరాగ్ జోడీ పోటీపడనుంది. పురుషుల సింగిల్స్లో హెచ్.ఎస్.ప్రణయ్ పోరాటం ముగిసింది. ప్రిక్వార్టర్స్లో ప్రణయ్ 21-18, 15-21, 8-21తో చౌ తీన్ చెన్ (చైనీస్ తైపీ) చేతిలో పరాజయం చవిచూశాడు.

# ఫైనల్లో కోనేరు హంపి



బతూమి (జార్జియా): మహిళల ప్రపంచకప్ నాకౌట్ చెస్ టోర్నమెంట్ టైటిల్ తొలిసారి భారత్ ఖాతాలో చేరడం ఖరారైంది. బుధవారం భారత్కు చెందిన ప్రపంచ జూనియర్ చాంపియన్ దివ్య దేశ్ముఖ్ ఫైనల్కు చేరగా... గురువారం దివ్య సరసన భారత దిగ్గజం కోనేరు హంపి కూడా చేరింది. చైనా గ్రాండ్మాస్టర్ లె టింగ్జితో జరిగిన రెండో సెమీఫైనల్లోఆంధ్రప్రదేశ్కు చెందిన హంపి టైబ్రేక్లో 4-2 పాయింట్లతో... ఓవరాల్గా 5-3 పాయింట్లతో విజయాన్ని అందుకొని ఫైనల్కు చేరింది. ఈ గెలుపుతో హంపి వచ్చే ఏడాది జరిగే క్యాండిడేట్స్ టోర్నీకి కూడా అర్హత సాధించింది. బుధవారం నిర్ణీత రెండు క్లాసికల్ గేమ్ల తర్వాత హంపి, లె టింగ్జి 1-1తో సమంగా ఉన్నారు. దాంతో విజేతను తేల్చేందుకు గురువారం టైబ్రేక్ గేమ్లు నిర్వహించారు. ముందుగా ర్యాపిడ్ ఫార్మాట్లో రెండు గేమ్లు జరిగాయి. అయితే ఈ రెండూ 'డ్రా'గా ముగిశాయి. దాంతో ఇద్దరూ 2-2తో సమంగా నిలిచారు. అనంతరం ర్యాపిడ్ ఫార్మాట్ లోనే మరో రెండు గేమ్లు నిర్వహించారు. తొలి గేమ్లో లె టింగ్జి 65 ఎత్తుల్లో నెగ్గగా... రెండో గేమ్లో హంపి 39 ఎత్తుల్లో గెలిచింది. దాంతో స్కోరు 3½-½3తో సమమైంది. ఈసారి వీరిద్దరి మధ్య బ్లిట్జ్ ఫార్మాట్లో రెండు గేమ్లు నిర్వహించారు. ఈ రెండు గేముల్లోనూ హంపి నెగ్గి ఫైనల్ బెర్త్ను ఖరారు చేసుకుంది. తొలి గేమ్లో హంపి 70 ఎత్తుల్లో, రెండో గేమ్లో 33 ఎత్తుల్లో గెలుపొందింది. హంపి, దివ్య మధ్య ఈనెల 26, 27వ తేదీల్లో ఫైనల్ జరుగుతుంది. రెండు గేమ్లలో ఫలితం తేలకపోతే 28న టైబ్రేక్ గేమ్లు నిర్వహించి విజేతను నిర్ణయిస్తారు.

suryachitramagazine@gmail.com

# సూర్య సినిమా

# విశ్వంభర షూటింగ్ పూర్తి



మెగాస్టార్ చిరంజీవి సోషియో ఫాంటసీ విజువల్ వండర్ 'విశ్వంభర'తో అలరించబోతున్నారు. అద్భుతమైన టీజర్, చార్ట్‌బస్టర్ ఫస్ట్ సింగిల్, ప్రమోషనల్ కాంపైన్‌తో ఈ చిత్రం ఇప్పటికే దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ప్రతిష్టాత్మక కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో విశ్వంభర ప్రత్యేక పుస్తకం లాంచ్ చేశారు. వశిష్ట దర్శకత్వంలో యు.వి. క్రియేషన్స్‌పై విక్రమ్, వంశీ, ప్రమోద్‌లు విశ్వంభరను ఎపిక్ స్కేల్‌లో నిర్మిస్తున్నారు. మెగాస్టార్ చిరంజీవి, మౌనిరాయ్‌పై చిత్రీకరించిన అద్భుతమైన డ్యాన్స్ నంబర్‌తో విశ్వంభర షూటింగ్ గ్రాండ్‌గా పూర్తయ్యింది. ఈ చిత్రం మొత్తం స్కోర్‌ను ఆస్కార్ విజేత ఎమ్.ఎమ్. కీరవాణి కంపోజ్ చేస్తున్నారు. మాస్-అప్పీల్ ట్రాక్‌లతో అలరించే భీమ్స్ సిసిరోలియో ఈ హై-ఎనర్జీ డ్యాన్స్ నంబర్‌ను కంపోజ్ చేశారు. శ్యామ్ కాసర్ల రాసిన ఈ పాట అభిమానులకు ఒక ట్రీట్ గా ఉండబోతోంది. పుష్ప, పుష్ప 2 చిత్రాలలో బ్లాక్ బస్టర్ పాటలకు కొరియోగ్రఫీ చేసిన గణేష్ ఆచార్య ఈ పాటకు డ్యాన్స్ కొరియోగ్రఫీ సమకూర్చారు. 100 మంది డ్యాన్సర్స్‌తో ఈ సాంగ్‌ను గ్రాండ్‌గా తెరకెక్కించారు. చిరంజీవి డ్యాన్స్ ఫ్లోర్‌లో తన సిగ్నేచర్ గ్రేస్ తో అదరగొట్టారు. మంచి డ్యాన్సర్ అయిన మౌని రాయ్ తనదైన స్పార్క్‌ని యాడ్ చేశారు. గ్రాండ్ స్కేల్‌లో ఉన్న ఈ పాట విజువల్ వండర్‌గా ఉండబో తోంది. ఈ చిత్రంలో త్రిష కృష్ణన్ హీరోయిన్‌గా నటిస్తుం డగా, ఆషికా రంగనాథ్, కునాల్ కపూర్ ముఖ్యమైన పాత్రల్లో కనిపిస్తున్నారు.

# 'హరి హర వీరమల్లు'తో

## మా లక్ష్యం నెరవేరింది - పవన్ కళ్యాణ్




'హరి హర వీరమల్లు' చిత్రానికి ప్రేక్షకులు బ్రహ్మరథం - సంచలన వసూళ్లతో దూసుకుపోతున్న చిత్రం పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులతో పాటు, దేశవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులంతా ఎంతగానో ఎదురుచూసిన 'హరి హర వీరమల్లు' చిత్రం భారీ అంచనాల నడుమ థియేటర్లలో అడుగుపెట్టింది. జూలై 23 రాత్రి నుంచే ప్రీమియర్ షోలు మొదలయ్యాయి. ధర్మం కోసం పోరాడిన వీరమల్లు పాత్రలో పవన్ కళ్యాణ్ ఒదిగిపోయిన తీరుకి ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతున్నారు. నటీనటుల అద్భుత నటన, యుద్ధ సన్నివేశాల చిత్రీకరణ, సంగీతం ఇలా ప్రతి విభాగం యొక్క పనితీరుపై ప్రశంసలు కురుస్తున్నాయి. 'హరి హర వీరమల్లు' చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకుల మెప్పు పొందుతూ.. షో షోకి వసూళ్లను పెంచుకుంటోంది. ఈ నేపథ్యంలో విజయోత్సవ వేడుకను నిర్వహించిన చిత్ర బృందం.. తమ ఆనందాన్ని పంచుకోవడమే కాకుండా, 'హరి హర వీరమల్లు' సినిమాకి బ్రహ్మరథం పడుతున్న ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపింది. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ, "నా జీవితం వడ్డించిన విస్తరి కాదు. నా జీవితంలో ఏదీ అంత తేలికగా జరగదు. ఈ సినిమా విడుదల విషయంలోనూ కొన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నాను. నా 29 ఏళ్ళ సినీ ప్రయాణంలో నేను ఒక సినిమాని ఇలా ప్రమోట్ చేయడం ఇదే మొదటిసారి. ఈ సినిమా బాధ్యత తీసుకోవడం కూడా ఓ రకంగా ఆనందాన్ని ఇచ్చింది. ఏ సినిమాకైనా భావోద్వేగాలు ముఖ్యం. మనం ఒక సినిమాకి వెళ్ళినప్పుడు మనకి గుర్తుండేది.. మనం ఏ ఎమోషన్ ని ఇంటికి పట్టుకొస్తామని. ఈ చిత్ర కథ మొఘల్స్ కి సంబంధించినది. మనం చదువుకున్న పుస్తకాల్లో ఔరంగజేబు గొప్పతనాన్ని చెప్పారు తప్ప.. అతని దుర్మార్గాన్ని చెప్పలేదు. మొఘల్స్ 200 ఏళ్ళే పాలించారు. చాళుక్యులు, పల్లవులు, కాకతీయులు, విజయనగర సామ్రాజ్యం కొన్ని వందల ఏళ్ళు పాలించారు. కానీ, చరిత్రలో మొఘల్స్ గురించే ఎక్కువ ప్రస్తావన ఉంటుంది. మన చరిత్ర రాసిన వాళ్ళు మన రాజులపైన చిన్నచూపు చూశారు. ఔరంగజేబు పాలన సమయంలో హిందూదేశంలో హిందువుగా బ్రతకాలంటే పన్ను కట్టాల్సిన పరిస్థితి ఉండేది. ఆ విషయాన్ని ఈ సినిమాలో నిర్భయంగా ప్రస్తావించాము. నాకు తెలిసిన మార్షల్ ఆర్ట్స్, నాకున్న సాంకేతిక పరిజ్ఞానం, ప్రజా సమస్యలపై పోరాడేతత్వం.. ఇవన్నీ కలిసి నన్ను ప్రీ క్లైమాక్స్ లో 18 నిమిషాల ఫైట్ ను డిజైన్ చేయడానికి ప్రేరణ ఇచ్చాయి. సినిమా చూసిన ప్రతి ఒక్కరూ ఆ ఎపిసోడ్ బాగుందని ప్రశంసించడం నాకు సంతోషాన్ని కలిగించింది. ఈ సినిమా మతాలకు సంబంధించింది కాదు. ఇందులో మంచి, చెడుకి మధ్య జరిగిన యుద్ధాన్ని చూపించాము. ఈ చిత్రం విడుదల విషయంలో రత్నంకి అండగా నిలిచిన మైత్రి మూవీ మేకర్స్ కి, పీపుల్ మీడియా ఫ్యాక్టరీకి నా ప్రత్యేక ధన్యవాదాలు. నేను ఇంత బలంగా నిలబడ్డానంటే నాకు అభిమానులు ఇచ్చిన బలమే కారణం. ఈ సినిమా సాధిస్తున్న కలెక్షన్లు, రికార్డుల కంటే కూడా.. ఈ సినిమా ద్వారా చరిత్రలో దాగి ఉన్న నిజాన్ని చెప్పామనేది ఎక్కువ ఆనందాన్ని కలిగిస్తోంది. శంకరాభరణం సినిమా చూసిన తర్వాత నాకు శాస్త్రీయ సంగీతం పట్ల అపారమైన గౌరవం వచ్చింది. ఒక సినిమా ఏం చేయగలదు అనేదానికి ఇదొక ఉదాహరణ. సినిమా అనేది కథ ఎలా చెప్పాము, ప్రేక్షకుల్లో ఎంత ప్రేరణ కలిగించాము అనేది ముఖ్యం. ఆ పరంగా వీరమల్లు చిత్రం యొక్క లక్ష్యం నెరవేరింది. సాంకేతికంగా కొందరు కొన్ని సూచనలు చేశారు. ఆ విషయాలను రెండో భాగం విషయంలో పరిగణలోకి తీసుకుంటాము. కోహినూర్ కంటే విలువైన జ్ఞానం మన దేశం సొంతం అని ఈ సినిమాలో చూపించాము. హరి హర వీరమల్లులో చరిత్రలో దాగి ఉన్న ఎన్నో వాస్తవాలను చెప్పాము. నా దృష్టిలో అదే నిజమైన విజయం. ఇలాంటి గొప్ప సినిమా తీసిన రత్నం గారికి అండగా నిలబడటం నా బాధ్యతగా భావించాను." అన్నారు. చిత్ర సమర్పకులు, ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం మాట్లాడుతూ, "సినిమా బాగుందని అందరూ అభినందలు తెలపడం ఆనందాన్ని కలిగించింది. హరి హర వీరమల్లు సినిమా కాదు.. ఇదొక చరిత్ర. ఔరంగజేబు కేవలం తన మతం మాత్రమే ఉండాలని అనుకుంటాడు. అతన్ని ఎదిరించి ధర్మాన్ని రక్షించే వీరుడి కథే ఈ వీరమల్లు. ఈ సినిమాలో పవన్ కళ్యాణ్ ఒక సింహంలాంటి యోధుడి లాగా కనిపించారు. ఈ సినిమా కోసం ఆయన ఎంతో కష్టపడ్డారు. ముఖ్యంగా యుద్ధ సన్నివేశాల్లో వీరవిహారం చేశారు. 'ఇది సార్ మేము పవన్ కళ్యాణ్ నుంచి కోరుకునేది' అని అభిమానులు ఫోన్లు చేసి చెప్తున్నారు. కుటుంబ ప్రేక్షకులు కూడా ఈ సినిమాని చూసి ఎంజాయ్ చేస్తున్నారు. మా కష్టానికి తగ్గ భారీ విజయం లభిస్తుందని ఆశిస్తున్నాను" అన్నారు.

# 'వార్ 2' ట్రైలర్ విడుదల

ఇండియన్ సినీ ఇండస్ట్రీలో ఇద్దరూ ఐకానిక్ యాక్టర్స్ హృతిక్ రోషన్, ఎన్టీఆర్ 25 ఏళ్ల నట ప్రస్థానాన్ని ఘనంగా సెలబ్రేట్ చేస్తూ ప్రముఖ నిర్మాణ సంస్థ యశ్ రాజ్ ఫిల్మ్స్ తమ బ్యానర్‌లో రూపొందిన 'వార్ 2' ట్రైలర్‌ను విడుదల చేసింది. యశ్ రాజ్ ఫిల్మ్స్ యూనివర్స్‌లో భాగంగా రూపొందుతోన్న వార్ 2 చిత్రాన్ని అయాన్ ముఖర్జీ తెరకెక్కిస్తున్నారు.




ఇద్దరూ గొప్ప నటులు నువ్వా నేనా అని పోటీ పడి నటించిన యాక్షన్ ఎంటర్‌టైనర్ ఇది. ఆడియెన్స్‌కి ఎప్పటికీ గుర్తుండి పోతుంది. వార్ 2 సినిమా హిందీ, తెలుగు, తమిల, భాషల్లో ఆగస్ట్ 14న ప్రపంచ వ్యాప్తంగా బారీగా విడుదలవుతుంది. ఇందులో కియారా అద్వానీ కథానాయికగా నటిస్తోంది.

## క్లీన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్

# 'మేఘాలు చెప్పిన ప్రేమ కథ'

హీరో నరేష్ అగస్త్య, దర్శకుడు విపిన్ దర్శకత్వంలో, సునేత్ర ఎంటర్టైన్మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్ పై ఉమా దేవి కోట నిర్మించిన మ్యూజికల్ రొమాంటిక్ డ్రామా 'మేఘాలు చెప్పిన ప్రేమ కథ'లో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధంగా ఉన్నారు. చిత్రంలో రబియా ఖతూన్ కథానాయిక. ఇప్పటికే రిలీజ్ అయిన రెండు టీజర్లు, సాంగ్స్ సినిమాపై అంచనాలను పెంచాయి. ఈ చిత్రం ఆగస్ట్ 22న గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ నిర్వహించారు. ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో హీరో నరేష్ అగస్త్య మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ట్రైలర్ మీ అందరికీ నచ్చిడం ఆనందంగా వుంది. ఆగస్టు 22న సినిమా రిలీజ్ అవుతుంది. నిర్మాత ఉమా గారికి థాంక్యూ సో మచ్. నన్ను ఒక కొడుకులా చూసుకున్నారు. విపిన్ చెప్పిన కథ నాకు చాలా నచ్చింది. తనతో వర్క్ చేయడం నాకు ఎంతో నచ్చింది. జస్టిన్



మ్యూజిక్ లో పనిచేయడం నా డ్రీమ్. తనతో వర్క్ చేయడం చాలా ఆనందంగా ఉంది. మోహన్ గారు నా మెంటర్. చాలా అద్భుతంగా సినిమాని తీశారు. హీరో కంటే అందంగా ఉండే కామియో కావాలి. అందుకే వెతికి వెతికి రాజాని పట్టుకున్నారు(నవ్వుతూ). తను నాకు మంచి స్నేహితుడు. రబియా చాలా అద్భుతంగా నటించింది. వెరీ బ్యూటీఫుల్ క్లీన్ ఫిలిం ఇది. సినిమా ఆగస్టు 22న వస్తుంది. చాలా మంచి సినిమా. తప్పకుండా చూడండి'అన్నారు. ప్రొడ్యూసర్ ఉమాదేవి కోట మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. ఈ సినిమాలో పనిచేస్తున్న అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. వెరీ నైస్ అండ్ క్లీన్ ఫ్యామిలీ మూవీ ఇది. మంచి ఎమోషన్స్ ఉంటాయి. మీరందరూ ఆదరిస్తే మరిన్ని సినిమాలు చేయాలని ఉంది. మీ అందరూ సపోర్ట్ చేస్తారని కోరుకుంటున్నాను'అన్నారు. డైరెక్టర్ విపిన్ మాట్లాడుతూ... అందరికి నమస్కారం. ట్రైలర్ మీ అందరికీ నచ్చిందని భావిస్తున్నాము. చాలా ఎఫర్ట్ పెట్టాము. అన్ని కుదిరాయని కనిపిస్తుంది. సినిమా మీద చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నాము, ఆగస్ట్ 22న మీ ముందుకు వస్తున్నాము. తప్పకుండా ఈ సినిమాను చూసి ఆదరించాలని కోరుకుంటున్నాను అన్నారు.

# FISM 2025లో సుహానీ షా

ఇటలీలోని టురిన్‌లో జరిగిన FISM వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ మ్యాజిక్ 2025లో ఉత్తమ మ్యాజిక్ క్రియేటర్ అవార్డును సుహానీ షా గెలుచుకున్నారు. తద్వారా భారతదేశం నుంచి ఈ అవార్డుని అందుకుని చరిత్ర సృష్టించారు. ప్రపంచ మ్యాజిక్ కమ్యూనిటీకి ఎంతో గర్వకారణమైన ఈ అవార్డుని సుహానీ షా అందుకుని తన పేరును చరిత్రలో లిఖించుకు న్నారు. ఈ ప్రతిష్టాత్మక గుర్తింపు భారతీయ మెజీషియన్లకు మాత్రమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉన్న డిజిటల్ క్రియేటర్లకు కూడా ఒక మైలురాయి విజయానికి ప్రతీకగా నిలుస్తుంది. 'ఒలింపిక్స్ ఆఫ్ మ్యాజిక్' అని పిలువబడే FISM (ఫెడరేషన్ ఇంటర్నేషనల్ డెస్ సొసైటీస్ మ్యాజిక్స్) ప్రపంచవ్యాప్తంగా మెజీషియన్లకు అత్యంత ప్రతిష్టాత్మక వేదిక. ఇందులో షా విజయం సంచలనాత్మకం. ఈ విభా గంలో గెలిచిన మొదటి



భారతీయురాలు మాత్రమే కాకుండా ఈ స్థాయిలో గౌరవించబడిన కొద్దిమంది మహిళలలో ఆమె ఒకరిగా ఉన్నారు. 50 కంటే ఎక్కువ దేశాల నుండి 2,500 మందికి పైగా మెజీషియన్లు పాల్గొన్న ఈ పోటీలో జాక్ రోడ్స్, జాసన్ లడాన్యే, మొహమ్మద్ ఇమాని వంటి వారు పోటీలో ఉన్నారు. అయినప్పటికీ సుహానీ షా నేర్పు, నైపుణ్యం అక్కడి షో నిర్వాహకుల్ని, ఈవెంట్ న్యాయమూర్తులను ఆకర్షించింది. యూట్యూబ్, ఇన్ స్టాగ్రాం, టిక్ టాక్ వంటి ప్లాట్‌ఫారమ్‌లను ఉపయోగించుకుని వండర్లు క్రియేట్ చేస్తున్న ఇన్‌ఫ్లూయెన్సర్లను గౌరవించడానికి %ఖీ×ూవీ% 2025లో డిజిటల్ మ్యాజిక్ అనే కొత్త కేటగిరీని ప్రవేశపెట్టింది. యూట్యూబ్‌లో 4.5 మిలియన్లకు పైగా, ఇన్ స్టాగ్రాంలో 2.1 మిలియన్లకు పైగా ఫాలోవర్లతో సుహానీ దూసుకుపోతోన్నారు.ఆమె ప్రదర్శనలు భావోద్వేగపరంగా అందరినీ కదిలిస్తుంటాయి. మేధోపరంగా ఆకర్షణీయంగా ఉంటాయి. ప్రెజెంటర్ ఐఫోన్ పాస్‌కోడ్‌ను బహిర్గతం చేయడం, లైవ్ ఈవెంట్‌లో మరొకరి రహస్య ప్రేమను వెలికితీయడం వరకు షా తన మ్యాజిక్‌తో సరిహద్దులను దాటుతూనే ఉన్నారు.

# సెప్టెంబర్ లో లఘు చలనచిత్రోత్సవాలు

జాతీయ తెలుగు సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ లఘు చలనచిత్ర ఉత్సవాలు సెప్టెంబర్ మొదటి వారంలో నిర్వహించనున్నట్లు తెలుగు సరస్వత పరిషత్ జాతీయ అధ్యక్షుడు ముత్యాల శ్రీనివాస్, కార్యనిర్వాక అధ్యక్షులు డాక్టర్ రాంప్రసాద్ కేసిరెడ్డి లు తెలిపారు. కళలకు పుట్టిల్లుగా పేరొందిన పాలకొల్లులో సాంస్కృతిక సౌరంభానికి తెరలేపుతూ, ఎందరో సినిమా నటులు, పినిశెట్టి శ్రీరామ్ మూర్తి, దాసరి నారాయణరావు, అల్లు రామలింగయ్య, పినిశెట్టి రవిరాజు, రేలంగి నరసింహారావు, కోడి రామకృష్ణ, నటులు కోరాడ చలం, అల్లు అరవింద్ , అల్లు అర్జున్, బన్నీ వాసు, అడ్డాల చంటి, నిర్మాత చేగొండి హరి రామ జోగయ్య, అనంత శ్రీరామ్, చింతపల్లి రమణ ఎందరో దర్శకులు, కళా దర్శకులు, మాటల రచయితల పురిటి గడ్డ మీద ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాతీయ సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ లఘు చలనచిత్ర ఉత్సవాలు సెప్టెంబర్ మొదటి వారంలో నిర్వహించబడుతు న్నాయి. ఈ లఘు చలనచిత్రోత్సవానికి 15 నిమిషాలు మించకుండా ఉన్న చలనచిత్రాలను పంపాల్సి ఉంటుంది. ఎంపికైన ఉత్తమ లఘు చలనచిత్రానికి లక్ష రూపాయలు ప్రథమ బహు మతి, ద్వితీయ బహుమతి 75, 000/-, తృతీయ బహుమతి 50,000/- ఎంపికై, ప్రదర్శించబడిన ప్రతి చిత్రానికి రూ.5000/- రూపాయల పారితోషకం అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ లఘు చలనచిత్రం ఉత్సవానికి ప్రముఖ దర్శకులు రేలంగి నరసింహారావు, వి. ఎన్.ఆదిత్య, వీర శంకర్, బివిఎస్ రవి, నిర్మాత శ్రీ రామ సత్యనారాయణ, న్యాయ నిర్ణేతలుగా వ్యవహరిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రముఖ నటులు తనికెళ్ల భరణికి జీవిత సాఫల్య పురస్కారం ఇవ్వబడుతుంది. త్వరలోనే వేదికను తెలియజేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య సంచాలకులుగా ప్రముఖ దర్శకులు రాజా వన్నెంరెడ్డి వ్యవహరిస్తారు. సహ సంచాలకులుగా గుడాల హరిబాబు, ముత్యాల శ్రీ వాత్సవ్ వ్యవహరిస్తారు.పోటీలకు ఎటువంటి ఎంట్రీ ఫీజు లేదు. ఒకటి లేక రెండు ఎంట్రీ లను ప్రతివారు పంపవచ్చునని తెలిపారు. మిగిలిన వివరాలకు 9949249699, 9030464646 నెంబర్లకు సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో తెలుగు సారస్వత పరిషత్ తెలంగాణ శాఖ అధ్యక్షులు కలిదిండి విశ్వనాధ రాజు, ప్రధాన కార్యదర్శి ఈ చంద్రహాస్, ట్రెజరర్ సుధీర్, ఏ వి ఆర్ మూర్తి, సముద్రాల కిరణ్, పద్మ వర్మ అల్లూరి తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 27న వరల్డ్ వైడ్ 'సుందరకాండ'



హీరో నారా రోహిత్ తన మైల్ స్టోన్ 20వ మూవీ 'సుందరకాండ'తో అలరించబోతున్నారు. నూతన దర్శకుడు వెంకటేష్ నిమ్మలపూడి దర్శకత్వం వహిస్తున్నారు. సందీప్ పిక్చర్ ప్యాలెస్ బ్యానర్‌పై సంతోష్ చిన్నపొల్ల, గౌతమ్ రెడ్డి, రాకేష్ మహంకాళి నిర్మిస్తున్నారు. ఈ చిత్ర టీజర్ ప్రేక్షకులని అలరించింది. బ్యాచిలర్ గా రోహిత్ పాత్రని ప్రజెంట్ చేసిన విధానం అందరికీ నచ్చింది. సుందరకాండ హ్యూమర్, సోల్ ఫుల్ రిఫ్రెషింగ్ ఎక్స్ పీరియన్స్ ని అందించబోతోంది. నారా రోహిత్ పుట్టినరోజు సందర్భంగా మూవీ రిలీజ్ డేట్ ని మేకర్స్ అనౌన్స్ చేశారు. సుందరకాండ ఆగస్టు 27న గణేష్ చతుర్థి రోజున థియేటర్లలోకి వస్తుంది. బుధవారం విడుదలతో ఈ చిత్రం కు లాంగ్ వీకెండ్ కలిసొస్తుంది. రిలీజ్ డేట్ పోస్టర్ నారా రోహిత్ జీవితంలోని వివిధ దశలలోని రెండు ప్రేమకథలను ప్రజెంట్ చేస్తోంది. ఇందులో నారా రోహిత్ డిఫరెంట్ టైం లైన్స్ లో కనిపించారు. ఒకటి శ్రీదేవి విజయ్ కుమార్ తో కలిసి మొదటి ప్రేమలోని అమాయకత్వాన్ని చూపించగా, మరొకటి వృతి వాఘానితో కలిసి సెకండ్ లవ్ ఛాన్స్ ని సూచిస్తుంది. లియోన్ జేమ్స్ ఈ చిత్రానికి సంగీతం సమకూర్చారు. సిద్ శ్రీరామ్ పాడిన ఫస్ట్ సింగిల్ బహుసా బహుసా చార్ట్‌బస్టర్‌గా నిలిచింది. ఈ చిత్రానికి ప్రదీప్ ఎం వర్మ సినిమాటోగ్రఫీ అందించగా, రోహన్ చిల్లాలే ఎడిటర్, రాజేష్ పెంటకోట ఆర్ట్ డైరెక్టర్. సందీప్ ఈ చిత్రానికి ఎగ్జిక్యూటివ్ నిర్మాత. దాదాపు నెలలో సినిమా విడుదల కానున్నందున మేకర్స్ ప్రమోషన్స్ ముమ్మరం చేయనున్నారు.

## అభినయ కృష్ణ దర్శకత్వంలో

# 'కామాఖ్య'

సముద్రఖని, అభిరామి ప్రధాన పాత్రల్లో అభినయ కృష్ణ దర్శకత్వంలో ఓ థ్రిల్లింగ్ మూవీ తెరకెక్కుతోంది. ఈ చిత్రానికి కామాఖ్య అనే పవర్ ఫుల్ టైటిల్ ఖరారు చేశారు. డివైన్ వైబ్‌తో వున్న టైటిల్ పోస్టర్ అదిరిపోయింది. డైరెక్టర్ అభినయ కృష్ణ ఈ సినిమా కోసం మిస్టీరియస్ థ్రిల్లర్ ఎలిమెంట్స్ యూనిక్ కథని సిద్ధం చేశారు. ఈ చిత్రంలో ఆనంద్, శరణ్య ప్రదీప్, వైష్ణవ్, ధనరాజ్, రాఘవ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి గ్యాని సంగీతం అందిస్తున్నారు. రమేష్ కుశేందర్ రెడ్డి డీవోపీగా వర్క్ చేస్తున్నారు. భూపతి యాదగిరి ఆర్ట్ డైరెక్టర్. ఈ చిత్రానికి సంబధించిన మరిన్ని వివరాలు మేకర్స్ త్వరలో తెలియజేస్తారు.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044